epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.VAARTHA.COM
f: fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
రాజమహేంద్రవరం
23-1-2025 గురువారం సంపుటి: 30
సంచిక: 355 పేజీలు: 12 వెల: 6.50

## హైకోర్టు జడ్జిలుగా హరిహరనాథశర్మ, లక్ష్మణరావు



**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులుగా జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావులను కేంద్రన్యాయశాఖ నియమించింది. తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను >>2

# గూగుల్ క్లౌడ్ విస్తరణ!



బుధవారం దావోస్‌లో గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్‌తో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

### విశాఖలో డిజైన్ కేంద్రం ఏర్పాటుకు గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్‌తో సిఎం చంద్రబాబు భేటీ

### పెప్సికో ప్రతినిధులతోనూ సిఎం చర్చలు

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** సర్వర్‌ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖ పట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి కోరారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఎపిని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా వుంటుందని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన సిఎం చంద్రబాబు. మూడో రోజు పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకట్టుకునేందుకు ప్రముఖ >>2

# ఆరోగ్యం, విద్యకే పెద్దపీట


బుధవారం దావోస్‌లో బిల్‌గేట్స్‌తో సిఎం చంద్రబాబు సమావేశ దృశ్యం

### సహకరించాలని బిఎంజిఎఫ్‌కు సిఎం చంద్రబాబు వినతి

### బిల్‌గేట్స్‌తో ముఖ్యమంత్రి భేటీ

**విజయవాడ, జనవరి 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు మూడోరోజు బిల్ గేట్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అంశాలపై చర్చించారు. చంద్రబాబు దావోస్‌లో బుధవారం మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్‌తో కలిసి సమావేశ మయ్యారు. సాంకేతికతను వినియోగించుకోవడంలోనూ, ఆవిష్కరణలపై దృష్టిపెట్టడంలో గేట్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. ఆరోగ్యం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్నోవేషన్‌పై పరస్పరం సహకరించుకోవడానికి గల అవకాశాలను ఇరువురం చర్చించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పురోగతిలో బీఎంజీఎఫ్ భాగస్వామి కావాలని... ఇందుకోసం ఎదురుచూస్తున్నట్టు తెలిపారు. బిల్ గేట్స్‌తో తొలిసారిగా 1995లో కలిశానన్నారు. అప్పుడు తమ మధ్య ఐటీ గురించి చర్చ జరిగిందని వెల్లడించారు. ఇప్పుడు 2025లో మరోసారి గేట్స్‌తో సమావేశ మయ్యానని, అయితే ఈసారి తమ మధ్య ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అంశం చర్చకు వచ్చిందని చంద్రబాబు వివరించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత బిల్ గేట్స్‌ను మళ్లీ కలవడం సంతోషం కలిగించిందని తెలిపారు.

1995లో తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉన్నప్పుడు బిల్‌గేట్స్‌ను కలిసి మైక్రోసాఫ్ట్ పెట్టడంతో హైదారాబాద్ రూపురేఖలు మారిపోయాయన్నారు. ఇప్పుడు తాను బిల్‌గేట్స్‌ను కృతిమ మేథ(ఎఐ) గురించి కలిసి సంప్రదింపులు చేస్తున్నానన్నారు. దక్షిణ భారత్‌లో గేట్స్ పౌండేషన్ కార్యకలాపాలకు తాను ఇప్పుడు ఎపిని గేట్‌వేగా నిలపాలని లోకేష్ కోరారన్నారు. బిల్‌గేట్స్‌ను కలిసిన అంశంపై చంద్రబాబు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.ఇకవరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాను సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతివ్వాలని అభ్యర్థించారు.

### తిరుపతి తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ

#### ప్రభుత్వం ఆదేశం

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణకు ఎపి ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకోసం హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జ్యుడిషియల్ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తొక్కిసలాట ఘటనపై 6 నెలల్లో నివేదిక ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే జనవరి 8వ తేదీన తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు >>2

# రాష్ట్రంలో 'మాస్టర్ కార్డ్'

### డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై సంస్థ మార్కెటింగ్ చీఫ్ రాజ్‌మన్నార్‌తో మంత్రి లోకేష్ చర్చలు

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో దావోస్ పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రులు, అధికారులు బృందం బిజీబిజీగా ఉంటున్నాయి. మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి కింజరపు రామ్మోమననాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్‌లు బృందాలుగా ఆయా దేశాల చర్చలు జరుపుతున్నారు. కీలకంగ మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్ ఐటి, ఎఐ, ఇతర ప్రాధాన్యత రంగాలకు సంబంధించి పెట్టుదారులు, పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆయన గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలకు సాంకేతిక సాయం, అమరావతి, విశాఖ, తిరుపతిల్లో వరల్డ్ ట్రేడ్ సెంటర్ల నిర్మాణం, మెరుగైన ఆరోగ్య ప్రమాణాల కోసం శిక్షణ వంటి రంగాల్లో సహకారం అందించాలని వివిధ రంగాల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని పారిశ్రామిక వర్గాల నుంచి సానుకూల స్పందన వచ్చింది. హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో సమావేశమైన మంత్రి నారా లోకేశ్ సమర్థవంతమైన పవర్ ట్రాన్స్‌మిషన్ >>2

# 2027 కల్లా షింకన్‌సేన్ హైస్పీడ్ రైళ్లు

**న్యూఢిల్లీ జనవరి 22:** రైల్వేల్లోఆధునిక రైళ్లతోపాటు రైల్వే మార్గాలను ఆధునీకరిస్తున్న ప్రధానిమోడీ ఎన్డీయే సర్కారు 2029-30 కల్లా కొత్త అత్యంత వేగంగా పయనించే ఆధునిక షింకన్‌సేన్ ఆల్ఫా ఎక్స్ లేదా ఈ10 హైస్పీడు రైలును భారత్‌ట్రాక్‌పైకి తీసుకోస్తోంది. 1700 కోట్ల డాలర్ల విలువైన ముంబయి అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు భారత ప్రబుత్వం, గుజరాత్, మహారాష్ట్ర, నేషనల్ హైస్పీడ్ రైల్‌కార్పొరేఉషన్‌ల జాయింట్ వెంచర్‌గా వస్తోంది. 2026 నాటికి ఈ హైస్పీడ్‌రైలును జపాన్ భారత్‌కు అందచేయనున్నది. 280 కిలోమీటర్లు వేగంతోప్రయాణించే ఈ రైళ్లు ప్రస్తుతం గంటకు 249 కిలోమీటర్ల వేగంతో నడుపుతారు. ఇందుకోసం ఇండియన్ రైల్వే ఇంటిగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీ రూ.867 కోట్ల కాంట్రాక్టును బిఇఎంఎల్‌కు అందచేసింది. గత ఏడాది అక్టోబరులోనే ఈ కాంట్రాక్టు ఇచ్చింది. ఉత్పత్తిచేయడంతోపాటు ఈరైళ్లనుప్రారంభించే బాధ్యతకూడా ఆ కంపెనీదే. బుల్లెట్‌రైలు మౌలికవనరులను వృధాగా పోనీయకుండా 2026-27 నాటికి భారత్‌జపాన్‌లు ఇప్పటికే టెస్ట్ రన్‌ను నిర్వహించాలని నిర్ణయించాయి. దేశీయంగానే ఉత్పత్తి అవుతున్న సెమీ హైస్పీడ్ బుల్లెట్‌రైళ్లు అహ్మదాబాద్ ముంబయి కారిడార్‌లో 2027కల్లా పరుగులు తీయవచ్చని అంచనా. భారత్‌జపాన్‌లు ఇపుడు తాజాగా షింకన్‌సేన్ ఇ10 ఎక్స్‌ప్రెస్ రైళ్లను తీసుకురావాలని గట్టిపట్టుదలతో ఉన్నాయి. వచ్చే ఏడాది బుల్లెట్‌రైలు ప్రాజెక్టు పూర్తయితే అహ్మదాబాద్ ముంబయి కారిడార్‌లో ఈ రైళ్లునడుస్తాయని అంచనా.

### కల్తీ నెయ్యి ఘటనలో

# ఏం తేల్చారు?

### సిబిఐ సిట్ నివేదికలు గప్‌చుప్

**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** "కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా"తిరుమల శ్రీవారి లడ్డూప్రసాదాల తయారీకి కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణల్లో వాస్తవాలు వెల్లడికావడంలో జాప్యమెందుకనే విమర్శలు భక్తులు, టిటిడి వర్గాల నుండి వ్యక్తమవుతున్నాయి. దాదాపు నాలుగైదునెలలుగా కల్తీనెయ్యి ఘటనలో లోతుగా విచారణ చేపట్టిన సిబిఐ సిట్ అధికారులు కూడా నివేదికలు రూపొందించినా ఇంతవరకు ఎలాంటి వివరాలు బయటకు రాకుండా చూడటంలో ఆంతర్యమేమిటనే ప్రశ్నలు అంతటా గుప్పుమంటున్నాయి. అసలు గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి పాలకమండలి లడ్డూల తయారీకి పెద్దమొత్తంలో అవసరమైన నెయ్యి సరఫరాచేసుకోవడంలో లోపాలు ఉన్నాయనేది టిటిడి అధికారుల వాదన. ఆ దిశగా నెయ్యి కల్తీజరిగిందనే ఆధారాలు కూడా ఆరునెలల క్రిందట ప్రస్తుత టిటిడి అధికారులు గుర్తించి ల్యాబ్ రిపోర్టులు ఇచ్చారు. అయితే కల్తీనెయ్యి కేసులో ఏకంగా సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణకు ఆదేశించడం, సిబిఐ చీఫ్ ఆధ్వర్యంలో సిబిఐ అధికారులు, రాష్ట్రపోలీసువిభాగం అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారి దీనిపై సమగ్రంగా దర్యాప్తు చేశారు. అయితే వివరాలు మాత్రం ఇప్పటికీ బయటకు వెల్లడించకపోవడంలో ఆంతర్యమేమిటనేది భక్తుల్లో వినిపిస్తున్న అనుమానాలు. మరీ సిబిఐ సిట్ అధికారులు కూడా నెలరోజుల ముందే తిరుపతిని వీడినా ఇప్పటికీ నివేదిక ఏందనేది వెల్లడికావడంలేదు.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో సమానంగా భావించే పవిత్రమైన లడ్డూప్రసాదాల తయారీలో స్వచ్ఛమైన ఆవునెయ్యికి బదులు జంతువుల కొవ్వునూనెతో కలీనెయ్యి వినియోగించారనే బలమైన ఆరోపణలు ఆరునెలలక్రిందటే భక్తులను కలవరపెట్టింది. అదే సమయంలో రాష్ట్ర >>2

# భారీ సముద్ర రవాణా ఎపిలోనే

**విజయవాడ.జనవరి22.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా ఎపిలో రాబోతుందని, అందుకు అనుగుణంగా కార్యచరణ చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను తీసుకువచ్చేందుకు దావోస్ సదస్సులో ముఖ్య మంత్రి విరామం లేకుండా ప్రపంచవ్యాప్తంగా వచ్చిన వివిధరంగాలకు చెందిన కంపెనీల సిఇఒలతో, అధిపతులతో చర్చలు జరుపుతున్నారు. 130 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రపంచ రవాణా రంగంలో రారాజులా వున్న మార్స్క్ రాష్ట్రానికి వస్తే సముద్రరవాణాలో ఎపి దేశంలోనే అగ్రగామి రాష్ట్రం అవుతుందన్నారు. దావోస్‌లో జరుగు తున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) సదస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్స్క్ కంపెనీ సిఇఒ విన్సెంట్ క్లర్క్‌తో కీలక చర్చలు జరిపారు. వెయ్యి కిలోమీటర్ల పైనే తీరప్రాంతం కలిగి వుండటం, విస్తారంగా పోర్టులు ఉండటం ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటు లేదని, విన్సెంట్ క్లర్క్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సిఇఒ జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ సిఎం చంద్రబాబు చర్చలుజరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని కోరారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని సూచించారు. బార్లీ, మొక్కజొన్న, వరి వంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేందుకు రాష్ట్రంలోని రైతులతో భాగస్వామి కావాల్సిందిగా కోరారు.

**మార్స్క్ రాష్ట్రానికి వస్తే ఎన్నో లాభాలు**

ప్రపంచ వ్యాప్తంగా భారీ ఉత్పత్తులు, వాణిజ్య వస్తువులు సముద్ర మార్గం ద్వారా రవాణా చేయడంలో మార్స్క్‌కు తిరుగులేదు. మార్స్క్ ఎపికి వస్తే వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి. రాష్ట్రంలోని ఓడరేవులు, ప్రధానంగా విశాఖపట్నం పోర్టు మరింత అభివృద్ధి చెందుతాయి. ఆసియా పసిఫిక్ మార్కెట్లకు రవాణా హబ్‌గా ఎపి మారే అవకాశం ఉంటుంది. అటు ఎగుమతులు, దిగుమతుల రంగం బలపడుతుంది. ఏపీ ఒక గ్లోబల్ లాజిస్టిక్ హబ్‌గా ఎదగడమే కాకుండా, భారతదేశ ఆర్థిక వృద్ధిలో ప్రధాన పాత్ర పోషించేందుకు దోహదపడుతుంది.

**పెట్టుబడుల కోసం సిస్కోకు ఆహ్వానం పలికిన సీఎం**

ఈథర్‌నెట్, ఆప్టికల్, వైర్‌లెస్, మొబిలిటీ వంటి నెట్‌వర్కింగ్‌లో సాంకేతికతలను అందించడం,

### విశాఖలో రీజనల్ టెక్నాలజీ హబ్ ఏర్పాటు

### దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుల్లో సిఎం చంద్రబాబు బిజీబిజీ

డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీనేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో చైర్మన్, సిఇఒ చుక్ రాబిన్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. టెక్నాలజీ ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌గా వున్న సిస్కో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చుక్ రాబిన్స్ దగ్గర ముఖ్యమంత్రి తన ఆకాంక్ష వ్యక్తం చేశారు. విశాఖపట్నం లేదా తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (బిదిది) ఏర్పాటుకు యోచన చేయమని... రాష్ట్రంలో ప్రతిభకు లోటు లేదని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూలమైన వాతావరణం నెలకొని ఉంది. 1053 కిలోమీటర్ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ, విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం నౌకాశ్రయాలు ఉన్నాయి. మరో ఏడాదిన్నరలో భోగాపురం, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్‌టెక్ రంగాల్లో అధునాతన ఆవిష్కరణల కోసం ఏపీ విశ్వవిద్యాలయాలతో కలసిస్విస్‌పరిశోధన సంస్థలు కలసి పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

**ఎల్జీ కెమ్ లిమిటెడ్ సిఇఒ తో చంద్రబాబు భేటీ**

ఎల్జీ కెమ్ లిమిటెడ్ సిఇఒ షిన్ హక్ చియోల్‌కు రాష్ట్రంలో వివిధరంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఎల్జీ కెమ్ దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ, 1.5 బిలియన్ లిథియంఅయాన్ బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటు యోచనలో వున్న ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ భేటీలో కోరారు. పెట్రో కెమికల్ రంగంలో యూనిట్లు మూలపేట విశాఖలోనూ, సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకు వున్న అవకాశాలను పరిశీలించమని సూచించారు.

# పట్టాలపై ఘోరం

### పుష్పక్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు వ్యాపించనట్లు వదంతులు

### దూకేసిన ప్రయాణీకులపైనుంచి దూసుకెళ్లిన కర్ణాటక ఎక్స్‌ప్రెస్

### 12 మంది దుర్మరణం, పలువురికి తీవ్ర గాయాలు



**జల్‌గావ్,(మహారాష్ట్ర), జనవరి 22:** మహారాష్ట్రలోని జల్‌గాంవ్ జిల్లాలో ఘోరమైన రైలుప్రమాదం జరిగింది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణీకులపై నుంచి మరో రైలు దూసుకెళ్లడంతో ఇప్పటివరకూ 12 మందిచనిపోయినట్లు రైల్వే శాఖప్రకటించింది. మరో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా మృతుల సంఖ్య మరింతపెరిగే అవకాశం ఉంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని పలు ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సాయంత్రం ఐదు గంటల సమయంలో పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులోమంటలు వ్యాపించినట్లు వదంతులు వ్యాపించగా భయంతోప్రయాణీకులు ఆరైలు చైన్‌లాగి పట్టాలపై దిగారు. ఈ క్రమంలో పట్టాలు దాటుతుండగా పచోరా రైల్వేస్టేషన్ సమీపంలో కర్ణాటక ఎక్స్‌ప్రెస్ వచ్చి వారిని ఢీకొని వారిపైనుంచి దూసుకుపోయింది. అందిన వివరాలను బట్టిచూస్తే పుష్పక్ ఎక్స్‌ప్రెస్‌రైలులోని ఒక కోచ్‌లోహాట్‌యాక్సిల్ లేదా బ్రేక్ బైండింగ్ కారణంగా నిప్పురవ్వలు లేచాయని రైల్వేఅధికారులు తెలిపారు. ప్రయాణీకులు భయాందోళనలకు గురై చైన్ లాగారనితెలిపారు. కొందరుట్రాక్‌లపై దూకేసిన సమయంలో కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రావడంతో ఈదుర్ఘటన జరిగినట్లు తేలింది.

మరోవైపు ఈఘటనలో ఇప్పటివరకూ 10నుంచి 12 మందివరకూ మృతిచెంది ఉంటారని మహారాష్ట్ర మంత్రి గిరీశ్‌మహాజన్ అన్నారు. ప్రయాణీకులు చైన్ లాగితే లక్నో ముంబయి పుష్పక్ ఎక్స్‌ప్రెస్‌రైలు ఆగిందని, ఈరైలు ఆగాక ఒకబోగీనుంచి కొందరుప్రయాణీకులు దిగి మరోట్రాక్‌పైకి వెళుతున్న క్రమంలో అటుగా వస్తున్న బెంగళూరు ఢిల్లీ కర్ణాటకఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణీకుల్ని ఢీకొట్టిందని గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించేందుకుఅంబులెన్సులు పంపించామని ఘటనాస్థలికి విపత్తు సహాయక రైలు బయలుదేరిందని తెలిపారు.

రైలు ప్రమాదంపై మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ విచారం వ్యక్తంచేసారు. మృతులకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. నామంత్రివర్గ సహచరుడు గిరీశ్‌మహాజన్ జిల్లాఎస్పీ ఘటనా స్థలానికి వెళ్లారని, జిల్లాకలెక్టర్‌కూడా అక్కడకు వెళ్లారని జిల్లా యంత్రాంగం మొత్తం రైల్వే అదికారులతో సమన్వయం అవుతూ పనిచేస్తోందని సిఎం అన్నారు. ఎనిమిది అంబులెన్స్‌లను పంపించారని, క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు జనరల్ ఆసుపత్రులతోపాటు సమీపంలోని ఇతర ప్రైవేటు సుపత్రులను సిద్ధంచేసామన్నారు.

### వాహనం బోల్తా:

## ముగ్గురు వేద విద్యార్థులు, డ్రైవర్ దుర్మరణం

#### మంత్రాలయం విద్యార్థులు హంపికి వెళ్తోండగా సింధనూరు వద్ద ప్రమాదం

**మంత్రాలయం, జనవరి 22,ప్రభాతవార్త:** ప్రతి నిత్యం వేదాలతో గదిపే విద్యార్థులు,సంస్కృత విద్యలో పట్టాపొందాలనే ఉద్దేశంతో చిన్న వయసులోనే ఆ విద్యార్థులు వేదపాఠశాలలో చేరారు.ఆధ్యాత్మిక జీవితంలో ఎన్నో ఉన్నత శిఖారాలు చేరాలని ఆ విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్షతో మంత్రాలయంలోని సంస్కృత విద్యాపీఠంలో చేర్పించారు.అయితే మంగళ వారం జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ఆ విద్యార్థులు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు సంస్కృత పాఠశాల విద్యార్థులతో పాటు వాహనం డ్రైవర్ మొత్తం నలుగురు మృత్యువాత పడ్డారు.

దీంతో పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో తీవ్ర విషాధ ఛాయలు అలుముకున్నాయి. వివరాల మేరకు మంత్రాయంలోని శ్రీమఠం కర్ణాటకలోని హంపిలోఉన్న శ్రీనరహరి తీర్థుల బృందావనంలో మంత్రాలయం >>2

### అనంతపురం నుంచి గుంటూరు దాకా

# జాతీయ రహదారి విస్తరణ

### రూ.5,417 కోట్లతో పనులు

**విజయవాడ, జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురం నుంచి గుంటూరువరకు ఉన్న జాతీయ రహదారి (544డీ)లో రెండు కీలక ప్యాకేజీలను నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. బుగ్గగిద్దలూరు మధ్య 135 కి.మీ, వినుకొండ -గుంటూరు మధ్య 84.80 కి.మీ కలిపి మొత్తం 219.80 కి.మీ (దాదాపు 220 కి.మీ.) విస్తరణ పనుల్లో రెండు ఎలైన్‌మెంట్లకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వీటి నిర్మాణానికి మొత్తం రూ.5,417 కోట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) వెచ్చించనుంది. రెండు ప్యాకేజీల్లో 21 చోట్ల బైపాస్‌లు నిర్మించేందుకు అనుమతించింది. అనంతపురం నుంచి ముచ్చుకోట, బుగ్గ, కైప, గిద్దలూరు, వినుకొండ మీదగా గుంటూరు వరకు ఎన్‌హెచ్ 544డిఉంది. ఇందులో అనంతపురం నుంచి బుగ్గ వరకు నాలుగు వరుసలుగా విస్తరణ పనులు ఇప్పటికే జరుగుతున్నాయి. గిద్దలూరు-వినుకొండ మధ్య 135 కి.మీ రెండు వరుసలుగా విస్తరించి 2022లో అందుబాటులోకి తెచ్చి, దాని నిర్వహణ గుత్తేదారుకు అప్పగించారు. ఇక మిగిలిన బుగ్గగిద్దలూరు, వినుకొండ-బుగ్గ గిద్దలూరు మధ్య 135 కి.మీ విస్తరణలో 25 కి.మీ నల్లమల రక్షిత అటవీ ప్రాంతం మీదగా వెళ్తుంది. దీంతో అక్కడ రెండు వరుసలుగానే విస్తరించాలని భావించారు. రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తితో నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కమిటీ ఆమోదించింది. రక్షిత అటవీ ప్రాంతం కావడంతో నాలుగు వరుసలుగా విస్తరణకు అనుమతులు రాకపోతే ఆ 25 కి.మీ. రెండు వరుసలకే పరిమితం కావాలని కమిటీ సూచించింది.

అంకిరెడ్డిపల్లి, రాఘవరాజుపల్లి కనకాద్రిపల్లి, కొలిమిగుండ్ల, రామాపురం అవుకు, బనగానెపల్లె, కైప, అప్పలాపురం, టంగుటూరు, రాయపాడు తెల్లపురి, పసురపాడు, ఎస్.నాగుల వరం, దీబగుంట్ల, గాజులపల్లి, దిగువమెట్ట, గిద్ద లూరు మొత్తం 15బైపాస్‌లు, వినుకొండ-శ్యావల్య పురం, సంతమాగులూరుపాత మాగులూరు, పెట్లూరివారి పాలెం, జొన్నలగడ్డ, సాతులూరు, ఫిరంగిపురం బైపాస్‌లు వస్తాయి. బుగ్గగిద్దలూరు, వినుకొండ -గుంటూరు మధ్య నాలుగు వరుసల హైవే220 కి.మీ. మేర నిర్మాణం, 21 చోట్ల బైపాస్‌లు ఎలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఆమోదం తెలిపింది.



దావోస్‌లో బుధవారం కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్

# గూగుల్ క్లౌడ్ విస్తరణ!

>> సంస్థల అధిపతులతో చర్చలు జరిపారు. గూగుల్‌తో ఇప్పటికే పలు ఒప్పందాలు మన రాష్ట్రం చేసుకుంది. ఈ క్రమంలోక్లౌడ్ ప్రొవైడర్‌లో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్.. తన ప్లాట్‌ఫామ్ కింద ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబైలో రెండు క్లౌడ్ రీజియన్లు ఏర్పాటు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో తమ డేటా సిటీ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ ఎంవోయూ కుదుర్చుకుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని అభివృద్ధి చేయడానికి, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందుకు ఏపీతో ఒప్పందం చేసుకుంది. 2047 నాటికి భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా మొదటి, లేక రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయం. సంపదను సృష్టించటంలో, ప్రపంచ సమాజ సేవ చేయటంలో భారతీయులు ముందుంటారు. దావోస్ సదస్సుకు హాజరైన తెలుగువారందరినీ చూస్తుంటే భవిష్యత్తులో తన కలలు వాస్తవరూపం దాల్చుతాయన్న ఆత్మవిశ్వాసం పెరిగింది. రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్‌ను అభివృద్ధి చెందిన నగరంగా మార్చేందుకు కృషి చేశాను. 25ఏళ్ల కిందట బిల్‌గేట్స్ ఐటీ సేవలను తీసుకొచ్చారు. 1991లో భారత్‌లో తొలితరం ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణల ఆధారంగా, రెండో తరం ఆర్థిక సంస్కరణలను నేను ప్రవేశపెట్టాను. 1999లో తొలిసారిగా విద్యుత్తు సంస్కరణలు ప్రారంభమయ్యాయి. పాలనా వ్యవస్థలో ఉన్న వ్యక్తిగా ఈ సంస్కరణలు అమలుచేసినందుకుగాను అప్పటి ఎన్నికల్లో ఓడిపోయాను. ఇప్పుడు ఆ సంస్కరణలే ఏపీకి సానుకూల ఫలితాలను అందిస్తున్నాయి.

**ఇంటింటా సౌర విద్యుత్తే లక్ష్యం**

ఏపిలో విద్యుత్తు ఉత్పాదనకు మంచి అవకాశాలున్నాయి. విద్యుత్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. దానితోపాటు సౌర విద్యుత్తు వినియోగంపై దృష్టి సారించాం. ఇందులోభాగంగా పిఎం సూర్యఘర్ కింద ఇంటింటా సౌర ఉత్పత్తిని చేసే వినూత్న విధానం అమలు చేస్తున్నాం. ఇటీవల కొనుగోలు, సౌర ఫలకాల ఏర్పాటుకు ముందుకొస్తున్నవారికి రాయితీలు ఇస్తున్నాం. ఏపిలో ఐదు ఎంఎంటీపిఏ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతున్నాం. 21 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఎన్టీపీసీ జెన్కో సంయుక్తంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిచేయబోతున్నాయి. మా రాష్ట్రంలో విస్తారమైన తీరప్రాంతం, రవాణాకు అందుబాటులో పోర్టులు ఉన్నాయి. అత్యంత తక్కువ ఖర్చుతో విద్యుత్తును అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. అదే సమయంలో పర్యావరణాన్ని పరిరక్షించే చర్యలకు కూడా పెద్దపీట వేస్తున్నామన్నారు.

**పెట్రోనాస్ ప్రెసిడెంట్‌తో ముఖ్యమంత్రి చర్చలు..**

పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెట్రోనాస్ మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మాలిక్యుల్స్‌కు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. 2030 కల్లా ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ.13,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ పెట్టుబడులు పెట్టాల్సిందిగా మహమ్మద్ తౌఫిక్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

**పెప్సీకో అధిపతులతో సమావేశం**

పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజెస్ సిఇఒ యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాట్లింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సీకో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. కుర్‌కురే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతోపాటు పెప్సీకో తమ సస్టైనబిలిటీ ఎజెండాలో భాగంగా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఏపీసీఎన్ఎఫ్‌తో భాగస్వామ్యం కావాలని సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయంలో ప్రతినిధి హమద్ అల్ మహీర్ద్, ముంతాలకత్ సిఇఒ అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించిన ముఖ్యమంత్రి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం ఏపికి రావాలని వారిని ఆహ్వానించారు. ఈ రోజు సిఎం యూనిలీవర్, డిపి వరల్డ్ గ్రూప్, ఆస్ట్రా జెనెకా సంస్థల అధిపతులను కలుసుకోనున్నారు. దావోస్ సమావేశాల్లో గ్రీన్‌కోతో ఎంవోయూ కుదుర్చుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం, హ్యూమన్ మిషన్ కొలాబరేషన్, గ్రీన్ హైడ్రోజన్ - పునరుత్పాదక విద్యుత్ వంటి అంశాలపై ముఖ్యమంత్రి రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరుకానున్నారు. ఏపీలో పెట్టుబడులకు వున్న అవకాశాలను చంద్రబాబు వివరించనున్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు ఉన్నఅవకాశాలు, ఉన్నతమైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడి దారులకు ఉన్న స్నేహపూర్వకమైన పాలసీలు, వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలపై పెట్టుబడిదారులకు చంద్రబాబు వివరిస్తారు. దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌లు కలుసుకున్నారు.


బుధవారం దావోస్‌లో మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ మార్కెటింగ్ చీఫ్ రాజమన్నార్‌తో లోకేశ్ భేటీ దృశ్యం

# రాష్ట్రంలో 'మాస్టర్ కార్డ్'

>> కోసం రాష్ట్రంలో హెచ్‌పిడిసీ వంటి అధునాతన సాంకేతికత అమలుకు సహకరించాలని కోరారు. రాష్ట్రంలో 3 వేస్ట్‌టుఎనర్జీ ప్లాంట్లను కడప, అనంతపురం, తాడేపల్లిగూడెంలో ఏర్పాటుకు సంబంధించి గత ప్రణాళికలను పునఃపరిశీలించాలని కోరారు. కంపెనీ సహచరులతో చర్చించి ప్లాంట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని భరత్ కౌశల్ హామీ ఇచ్చారు. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ ద్వారా పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరిచే వ్యవస్థలను హిటాచీ అభివృద్ధి చేసిందని వివరించారు. మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ మార్కెటింగ్ చీఫ్ రాజమన్నార్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపిలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై చర్చించారు. దక్షిణాది రాష్ట్రాల్లో మాస్టర్ కార్డ్ కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉందని లోకేశ్ పేర్కొన్నారు. మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ మార్కెటింగ్ చీఫ్ రాజమన్నార్ స్పందిస్తూ... భారత్‌లో 'పాస్ కీ' చెల్లింపు సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. సురక్షిత ఆన్ లైన్ లావాదేవీల కోసం ఓటీపీ ఆధారిత సేవలు అందిస్తామని చెప్పారు.

**వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదికగా స్వనీతి రౌండ్ టేబుల్ సమావేశం**

దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) వేదికగా స్వనీతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. 'పర్యావరణ పరిరక్షణవాతావరణ ఉద్యమం భవిష్యత్తు' అనే అంశంపై ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. ఈ సమావేశానికి పోర్చుగల్ మాజీ ప్రధానితో పాటు జోర్డాన్ రాణి, యునెస్కాప్ చీఫ్ సైంటిస్ట్, తదితరులు హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నారాలోకేశ్ మాట్లాడుతూ... కర్బన ఉద్గారాల నియంత్రణకు క్లీన్ ఎనర్జీ ఏకైక పరిష్కారం అన్నారు. సుస్థిర శక్తి వనరుల రంగంలో ప్రపంచ అగ్రగామి అయ్యేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని చెప్పారు. సంప్రదాయేతర ఇంధన రంగంలో పెట్టుబడుల ఆకర్షణకు యత్నాలు చేస్తున్నామని వివరించారు. పునరుత్పాదక రంగంలో ఏపీ గణనీయ ప్రగతి సాధిస్తోందని నారా లోకేశ్ పేర్కొన్నారు. పునరుత్పాదక శక్తి రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సాధన లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని... తద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ కల్పన జరుగుతుందని వివరించారు.

**డబ్ల్యూటీసీ చైర్మన్‌తో లోకేష్ చర్చలు**

లోకేశ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ అసోసియేషన్ గ్లోబల్ ఛైర్మన్ జాన్ డ్రూతో భేటీ అయ్యారు. ఏపీలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆగ్నేయాసియా, మిడిల్ ఈస్ట్ ఆసియాతో భారత మార్కెట్‌ను అనుసంధానించడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్‌లో ట్రేడ్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం భారత్‌లో 13 ప్రపంచ వాణిజ్య కేంద్రాలు పనిచేస్తున్నాయని జాన్ డ్రూ తెలిపారు. ఇందులో 7 నిర్మాణంలో ఉన్నట్లు చెప్పారు. మరో 9 చోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. భారతీయ వ్యాపారాలు, అంతర్జాతీయ మార్కెట్ల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, ఇండియా బేస్డ్ ట్రేడ్ హబ్‌లను ప్రాంతీయ మార్కెట్లకు అనుసంధానించాలని తాము భావిస్తున్నట్లు వివరించారు. ఏపీలో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

**స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్**

రాష్ట్రంలో స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్ నెలకొల్పాలని ఫిలిప్ మోరిస్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియా గోంట్కోవికోవాను లోకేశ్ కోరారు. ప్రకాశం, గుంటూరు పరిసరాల్లో పెద్దఎత్తున పొగాకు సాగు చేస్తున్నందున ఆయా ప్రాంతాలు అనుకూలమని వివరించారు. గుంటూరులో రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు గుర్తు చేసిన ఫిలిప్ మోరిస్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియా, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**గ్లోబల్ కెపాసిటీ సెంటర్**

బహుళ జాతి ఐటీ సంస్థ సిస్కో ఉపాధ్యక్షురాలు ఫ్రాన్సిన్ కట్సౌదాస్‌నూ లోకేశ్ కలిశారు. విశాఖలో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అమెరికాలోని భారతీయ ఐటీ వర్క్ ఫోర్స్‌లో 25 శాతానికిపైగా తెలుగువారేనని అన్నారు. భారత్‌లో అతిపెద్ద ఐటీ టాలెంట్ పూల్ ఉన్న ఆంధ్రప్రదేశ్ సిస్కో దీర్ఘకాల వ్యూహానికి అనువుగా ఉంటుందని, కంపెనీ తయారీ నెట్‌వర్క్‌ను విస్తరించాలని కోరారు. కృత్రిమ మేథ, నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీలో అత్యంత నైపుణ్యం కలిగిన ఐటీ వర్క్‌ఫోర్స్ తయారీకి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# హరిహరనాథశర్మ, లక్ష్మణరావు

>> బుధవారం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులోభాగంగా తెలంగాణ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ రేణుక ఎర్రా, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి ఎడ, జస్టిస్ మధుసూధనరావు బొబ్బిలి రామయ్యలను నియమించింది. అలాగే తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తులను ఎంపిక చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైంది. అందుకు పలువురు న్యాయమూర్తుల పేర్లను కేంద్రానికి సిఫార్స్ చేసింది. వీరి నియమాకానికి సంబంధించి.. ఈ రోజు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ హైకోర్టుకు న్యాయమూర్తులుగా నియమితులైన వారిలో అవధానం హరిహరనాథ శర్మ 1968 ఏప్రిల్ 16, కర్నూలులో జన్మించారు. కర్నూలు ఉస్మానియా కళాశాల నుంచి బీఎస్సీ, నెల్లూరు వీఆర్ న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్రం పూర్తి చేశారు. 1994లో బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకొని కర్నూలు జిల్లా కోర్టులో న్యాయవృత్తి ప్రారంభించారు.

పదవులు: 2007లో జిల్లా జడ్జిగా ఎంపికై పలు హోదాల్లో పనిచేశారు. 2023 నుంచి ఏపీ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు..

జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు: 1975 ఆగస్టు 3, ప్రకాశం జిల్లా కనిగిరిలో జన్మించారు. నెల్లూరు వీఆర్ న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రంలో బంగారు పతకాలు సాధించారు. నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీజీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. 2000లో న్యాయవాదిగా న్యాయవృత్తి ప్రారంభించారు. 2014లో జిల్లా జడ్జిగా ఎంపికై పలు హోదాల్లో సేవలందించారు. ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా కొనసాగుతున్నారు

# వేద విద్యార్థులు, డ్రైవర్ దుర్మరణం

>> శ్రీమఠం ఆధ్వర్యంలో పూజలు చేసుకోచ్చని కర్ణాటక కోర్టు కొద్దిరోజుల క్రితం తీర్పు వెలువరించింది.ఇందులో మంత్రాలయం భక్తులు,శ్రీమఠం సిబ్బంది సంబరాలు చేసుకోవాలని అందరూ మంత్రాలయం నుండి హంపికి బయలు దేరారు.ఇందులో భాగంగా ఓవాహనంలో మొత్తం 12 మందితో రాత్రి సమయంలో బయలుదేరారు.అయితే కర్ణాటకలోని సింధనూరు వద్ద వాహనం వెళుతుండగా వాహనం టైరు పంక్చరై వాహనం బోల్తాపడింది.ఇందులో ప్రయాణిస్తున్న వేదపాఠశాల విద్యార్థులు అభిలాష్, హైవదన, సుజయీంద్ర(20)డ్రైవర్ శివ(20) మొత్తం నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు.ఇందులో అభిలాష్,హైవదన కర్ణాటక ప్రాంతానికి చెందిన విద్యార్థులు కాగా సుజయీంద్ర మాత్రం మంత్రాలయంకు చెందిన కృష్ణాచారి, జానకిల కుమారుడిగా గుర్తించారు.అదేవిధంగా డ్రైవర్ శివకూడా మంత్రాలయంకు చెందిన సోమన్న,కాశమ్మల కుమారుడుగా తెలుసుకున్నారు.ఐదుమందికి గాయాలయ్యాయి.ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఒకే ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో మంత్రాలయంలో తీవ్ర విషాధ చాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంపట్ల సిఎం చంద్రబాబు,ప్రతిపక్షనేత జగన్ మంత్రాయలం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి,టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తరుపున అదుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది.

## ఫిబ్రవరి 5న ప్రధానిమోడీ

# కుంభ్‌మేళాలో పవిత్రస్నానం

**న్యూఢిల్లీ, జనవరి 22:**యూపిలోని ప్రయాగరాజ్‌లో భారీ ఎత్తున జరుగుతున్న మహాకుంభ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పవిత్రస్నానం ఆచరించేందుకు వెళ్లాలనినిర్ణయించుకున్నారు. ఫిబ్రవరి ఐదో తేదీన ప్రధాని మోడీ త్రివేణి సంగమ స్థలిలో పుణ్యస్నానం ఆచరిస్తారని బిజెపినేతలు చెపుతున్నారు. మరోవైపు ఈనెల 27వ తేదీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా త్రివేణిసంగమంలోపవిత్రస్నానం ఆచరించనున్నారు. గంగాహారతి కార్యక్రమంలోనూ పాల్గొంటారు. అధికారులతో భేటీ కానున్నారు. ప్రధాన కూడాళ్లవద్ద మరోసారి అధికారులు కూడా షా రాక సందర్భంగా గట్టిబందోబస్తు తనిఖీలుచేసారు. వచ్చేనెల ఒకటవ తేదీ ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ దంపతులు, ఫిబ్రవరి 10వ తేదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాగ రాజ్‌కు రానున్నారు. దట్టమైన మంచు కప్పుకున్నప్పటికీ భక్తులు లక్షలాదిమంది పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి13న మ ఒదలైన కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీ పూర్తి అవుతుంది. మౌని అమావాస్య రెండో షహీస్నానం జనవరి 29న ఫిబ్రవరి మూడో తేదీ వసంతపంచమిరోజు మూడో షహీస్నాన్, ఫిబ్రవరి 12న మాఘపూర్ణిమ సందర్భంగా అత్యధికంగా భక్తులు వస్తారని అంచనా. ఫిబ్రవరి 26న మహాశివరాత్రితోకుంభమేళా ముగుస్తుంది. యుపి రాష్ట్ర గణాంకాలప్రకారం జనవరి 20 నాటికి 8.81 కోట్లమందికిపైగాభక్తులు పుణ్యస్నానాలుచేసారు.

# తప్పు చేసిన వ్యక్తి తప్పించుకోకుండా చేస్తాం

## హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ, జనవరి 22, ప్రభాతవార్తప్రతినిధి:** తప్పు చేసిన వ్యక్తి తప్పించుకోకుండా చేస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. సురక్ష కమిటీలు, సిసి కెమెరాల ఏర్పాటు మంచి కార్యక్రమం భద్రత విషయంలో ప్రజలను భాగస్వామ్యం చేయడమేనన్నారు.పోలీస్ గా పనిచేయడం చాలా పెద్ద బాధ్యతన్నారు.విజయవాడ ప్రజలకు కీలకమైన బెంజి సర్కిల్ ట్రాఫిక్ ను నియంత్రించ గలిగామన్నారు. నగరంలోని ఎ ప్లస్ ఫంక్షన్ హాల్ నందు పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనర్ రేట్‌లోని పోలీస్ స్టేషన్ పరిదిలో సురక్షా కమిటీల ప్రారంబోత్సవం, దాతల సహకారంతో నగరంలో ఏర్పాటు చేసిన 1000 సి.సి.కెమెరాలను ఈ రోజు మంత్రి అనిత ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 700 నుంచి 800 హాట్ స్పాట్లను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.పోలీస్ వ్యవస్థ గర్వంగా గౌరవాన్ని స్వీకరించేలా పని చేస్తోందన్నారు.విజయవాడ వరదల నుంచి ప్రాణ నష్టంలేకుండా బయటపడడం పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం అనిర్వచనీయమన్నారు.లక్షల మంది దుర్గ భక్తులు వస్తున్నా అవాంతరం లేకుండా సీఎం మెచ్చుకునేలా పోలీసులు పని చేశారన్నారు.టెక్నాలజీని వినియోగించుకోవడంలో సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యలు అద్భుతం,ఆమోఘమన్నారు.డ్రోన్ సీసీ కెమెరాలు వంద మంది పోలీసులతో సమానంఅన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. ప్రైవేట్ కార్యక్రమాలన్నింటిలో టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కలిగించే హోర్డింగ్లు, ఫ్లెక్సీ, బ్యానర్లకు ప్రజాప్రతినిధులు ప్రాధాన్యతనివ్వాలన్నారు. నేరరహిత సమాజంకోసం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ తీసుకున్న చర్యలకు అభినందనలు తెలిపారు.35 ఏళ్లుగా సేవలందిస్తున్నా నూతన ఆవిష్కరణలు, టెక్నాలజీకి పెద్దపీట వేస్తున్న డీజీపీ ద్వారకా తిరుమలరావు చొరవకు అభినందనలు తెలిపారు.పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలందరినీ ఒకే తాటిపై ఒకచోట చేర్చిన విజయవాడ ఎంపీ శివనాథ్ అన్నకి అభినందనలుఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ సిపి రాజశేఖర్ బాబు కృషి ప్రశంసనీయం. బుడమేరు, భవానీ దీక్షల ఏర్పాట్లు సహా ప్రతి పనిలో ముందుండి నడిపిస్తున్న ట్రాఫిక్, క్రైమ్ డిసిపిలందరికీ అభినందనలు తెలిపారు.ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సురక్ష కమిటీలను ప్రారంభించడం సంతోషంగా ఉంది, పోలీసులు పనితీరు, సాధించిన ఫలితాలు ఆశ్చర్యం కలిగించాయి, ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసులు సాంకేతికత ద్వారా మంచి ఫలితాలు సాధించారు, ఎన్.టి.ఆర్. జిల్లాలో ఉన్న ఎంపి, ఏడుగురు ఎమ్మెల్యేలు ఇంతసేపు ఇక్కడ ఉండటం ఆనందం కలిగించింది, పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు పని తీరు ఆదర్శంగా నిలుస్తుంది, గతంలో పోలీసు అంటే కటువుగా ఉంటారు, అమ్మో పోలీస్ అనే పరిస్థితి ఉండేది, ఇప్పుడు అంతా మారింది ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారు, డిజిపి ముందుచూపు, సూచనలు పాటించి బెజవాడ పోలీసులు ప్రజల మన్ననలు పొందారు. ఒక వైపు డ్రోన్ లు, మరోవైపు సిసి కెమెరాల ద్వారా నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. ఎక్కడా ట్రాఫిక్ ఆగకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేసి చర్యలు తీసుకుంటున్నారు, విజయవాడ వరదల సమయంలో పోలీసులు పని తీరుతో ప్రజల మన్ననలు పొందారు, ప్రజలు కూడా పోలీసులు తీసుకునే నిర్ణయాలకు స్వాగతం పలుకుతూ సహకారం అందిస్తున్నారు, ఇప్పుడు సాంకేతికత ను ఉపయోగించుకుని పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు, టెక్నాలజీ పేరు చెబితే గుర్తు వచ్చే మొదటి పేరు సిఎం నారా చంద్రబాబు నాయుడు, ఒక్క డ్రోన్ నేడు వంద మందితో సమానంగా పని చేస్తుంది. తప్పు చేసిన వ్యక్తి తప్పించుకోకూడదు అన్న చంద్రబాబు మాటలను ఆచరించేలా పోలీసులు పని చేస్తున్నారు, రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు రవాణా పూర్తిగా నిరోధిస్తాం, ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లను బాగా ప్రచారం చేయాలి, ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే ఆ నెంబర్ లకు కాల్ చేసేలా ఉండాలి, కూటమి ప్రభుత్వం లో మంచి పోలీసింగ్ ద్వారా ప్రజలు ఒక ధైర్యం తో ఉన్నారు అని తెలియజేశారు. రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్. ద్వారకా తిరుమలరావు ఐ.పి.ఎస్.గారు మాట్లాడుతూ.. సిసి కెమెరాల ద్వారా నేరాలను నియంత్రణ జరుగుతుంది, మార్చి నెలాఖరు నాటికి రాష్ట్రం మొత్తం మీద లక్ష కెమెరాలు పెట్టబోతున్నాం, సురక్ష కమిటీల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నాం,డ్రోన్ కెమెరా ల కొనుగోలుకు ప్రజాప్రతినిధులు సహకారం అందించారు, కాలానుగుణంగా పోలీసింగ్ లో కూడా మార్పులు రావాలి, విజిబుల్ పోలీసింగ్ ఇన్ విజిబుల్ పోలీసింగ్ అని సి.ఎం గారు ఎప్పుడూ చెబుతుంటారు, సాంకేతికత ను వాడుకోవడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి అన్నారు.

# న్యాయ విచారణ

>> భక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. అలాగే పలువురు భక్తులు గాయపడ్డారు. ఈ ఘటనను సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సీరియస్‌గా తీసుకున్నారు. ఘటన జరిగిన తీరుపై ఆరా తీసిన చంద్రబాబు న్యాయ విచారణకు ఆదేశిస్తామని వెల్లడించారు. ఈ క్రమంలోనే తాజాగా జ్యుడిషియల్ విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# దావోస్‌లో పెట్టుబడిదారుల సదస్సుకు కాలినడకన లోకేష్

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో ఏపీ ప్రభుత్వ పెట్టుబడుల కోసం యత్నాలను ముమ్మరం చేసింది. దావోస్ లోని కాంగ్రెస్ సెంటర్‌లో ఓ సమావేశానికి నారా లోకేశ్ కాలినడకన వెళ్లడం ఓవీడియాలో కనిపించింది. తాము బస చేస్తున్న హోటల్ నుంచి వాహనంలో బయల్దేరిన లోకేశ్.,మార్గమధ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ జామ్ లో వాహనం నిలిచిపోవడంతో, తన బృందంతో కలిసి ఆయన రోడ్డు మార్గంలో కాలినడకన కాంగ్రెస్(సదస్సు) సెంటర్ చేరుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
నవమి సా.5.38
విశాఖ తె.5.07
వర్జ్యం : ఉ.8.45-10.31
దు.ఉ.10.34-11.19
2) మ.3.05-3.50
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** అధిక శ్రమను పంచుకోవడానికి నమ్మకస్తులైన వారికి కొన్ని బాధ్యతలు అప్పగిస్తారు.

**వృషభం:**లిఖిత పూర్వక ఒప్పందములకు వక్ర భాష్యములను తెచ్చే తుంటరి వర్గం పట్ల అప్రమత్తంగా ఉండండి.

**మిథునం:**బరువు బాధ్యతలకు దూరంగా కొంతకాలం ఒంటరిగా కాలం గడపాలనుకుంటారు.

**కర్కాటకం :** సుదూర ప్రాంత ప్రయాణాలలో ముఖ్యమైన వ్యవహారాలలో స్వల్పమైన ఆటంకాలు ఏర్పడతాయి.

**సింహం:** కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికిగాను కావలసిన సలహాలను పెద్దల నుండి తీసుకొంటారు.

**కన్య :** మారుతున్న కాలానికి అనుగుణంగా మీరూ మార్పును కోరుకుంటారు. వాహన యోగం.

**తుల :** నిష్కారణమైన తగాదాలు అపనిందలు తప్పకపోవచ్చు. జీవిత భాగస్వామితో వివాదాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** మిత్ర బృందంలోనికి కొత్తవారికి చోటు కల్పిస్తారు. మీ నడవడి సూటిగా ఉంటుంది.

**ధనుస్సు:** రొటీన్ సంతకాల విషయంలో జాగ్రత్తలు పాటించండి. అనుకోని ప్రయణాలు లాభిస్తాయి.

**మకరం:** న్యాయ నిపుణుల సలహాలను పరిగణలోనికి తీసుకుంటారు. నూతన ప్రణాళికలను రూపొందించుకుంటారు.

**కుంభం:** మీపై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న వారిని గుర్తించి వారికి దూరంగా ఉంటారు.

**మీనం :** ఆర్థిక విలువైన పత్రాల భద్రతా విషయంలో జాగ్రత్తలు అవసరం. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కల్తీ నెయ్యి ఘటనలో ఏం తేల్చారు?

>> సర్కార్ కూడా కొన్ని ఆధారాలతో లడ్డూలకు కల్తీనెయ్యి వాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై నిజానిజాలు తేల్చేందుకు సుప్రీంకోర్టు సిబిఐ సిట్‌ను నియమించి మూడువారాలు పాటు తిరుపతి,తిరుమలలలో, తమిళనాడు దిండిగల్, వైష్ణవిడైరీలో తనిఖీలు చేపట్టింది. కల్తీనెయ్యి ఎలా జరిగింది, ఎప్పుడు, ఏ సంస్థ టెండర్‌దారుడు సరఫరా చేసిన నెయ్యిలో జంతువుల కొవ్వునూనె, ఇతరత్రా పదార్థాల నూనె కలిపారనే వివరాలు సేకరించింది. ఈ కల్తీనెయ్యి పరీక్షలను గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబరేటరీ(పరిశోధనశాల)నుండి సేకరించారు. ఈ ఫలితాల్లో నెయ్యికల్తీ అయిన మాట వాస్తవమేనని,అయితే కొన్ని రకాల ఆహారపదార్థాల నూనెలు కలిపారనేది టిటిడి అధికారులు వెల్లడించారు. ఇప్పుడు ఆ పరీక్షా ఫలితాల నివేదికలతో బాటు కల్తీనెయ్యితో తయారుచేసిన లడ్డూలను కూడా గుజరాత్‌లోని ల్యాబ్‌లోనే పరీక్షించి రిపోర్టులు తెప్పించుకున్నారనేది విశ్వసనీయ సమాచారం. ఈ నివేదికలు ఆధారంగానే కల్తీనెయ్యి బాగోతం వెలుగుచూసిందనేది టిటిడి వర్గాల్లో ఆసక్తికర అంశం. ఆరుమంది సభ్యులు కల్తీనెయ్యి బాగోతంపై అన్ని కోణాల్లో విచారణ చేసి కీలక ఆధారాలు సేకరించారని తెలుస్తోంది..తిరుమల లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర, ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తారు. లడ్డూధర 50రూపాయలు పెంచినా నాణ్యత లేదనేది గత ఐదేళ్ళలో భక్తుల అపరిమిత ఆరోపణలు. 175గ్రాముల బరువున్న లడ్డూలు గతంలోనే రోజుకు 3.50లక్షల వరకు తయారుచేశారు. 2021వ సంవత్సరం మార్చివరకు టిటిడికి లడ్డూల కోసం కర్నాటక మిల్క్‌ఫెడరేషన్‌కు చెందిన కెఎంఎఫ్ నందిని బ్రాండ్ నెయ్యి సరఫరా చేసింది. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో నందిని ఎల్ 3గా నిలిచింది. అయినా ఎల్ 1, ఎల్ 2 కేటగిరిలో టిటిడికి అవసరమైన నెయ్యిలో కెఎంఎఫ్ 20శాతం సరఫరా చేసిందని టిటిడి వెల్లడి. ఆపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రీమియర్ ఎల్ 1,ఎల్ 2 ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసే టెండర్ దక్కించుకున్నాయి. తిరుమలలో లడ్డూ తయారీకి ప్రతిరోజూ 500లీటర్ల వరకు నెయ్యిని వినియోగిస్తుంది.

**'సిట్' విచారణ నివేదికలు సుప్రీంకు సమర్పించారా?:**

తిరుమల లడ్డూలను నాణ్యతగా, రుచిగా తయారుచేయడంలో పోటువిభాగం కీలకం. అందిన ముడిసరుకులతో నాణ్యతగా, రుచిగా తయారుచేసేది వైష్ణవబ్రాహ్మణులే. పోటుపై తొలిరోజునుండే సిట్ బృందం దృష్టి సారించింది. లడ్డూ తయారీలో బూంది కీలకం, ఇందుకు వినియోగించే నెయ్యి. శనగపిండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు ఇలా వాటిని ఎక్కడ నుండి సరఫరా చేసుకున్నారు? కాంట్రాక్టర్లు ఏ ప్రాంతం వాసులు, ఎక్కడ నుండి పంపారు అనే వివరాలు సేకరించారు. టిటిడి మార్కెటింగ్ కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణను, పోటులో కీలకంగా ఉన్న సూపరింటెండెంట్, ఎఇఒలను విచారణ చేశారు. తిరుమలలో నెయ్యిట్యాంకర్లను కూడా పరిశీలించారు. నెయ్యిట్యాంకర్లనుండి నమూనాలు సేకరించారు. గోడౌన్లలో ముడిసరుకుల నాణ్యతను సిట్ అధికారులు పరిశీలించారు. మరీ ఈ నివేదికల్లో ఆంతర్యంమాత్రం వెలుగుచూడటం లేదు.


బుధవారం ప్రయాగ్‌రాజ్‌లోని సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, మంత్రులు

# త్రివేణి సంగమంలో యోగి కేబినెట్ పవిత్ర స్నానం

**ప్రయాగరాజ్, జనవరి 22:** ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రయాగరాజ్‌లో బుధవారం ప్రత్యేక కేబినెట్‌సమావేశం నిర్వహించారు. అనేక ముఖ్యప్రతిపాదనలను చర్చించి ఆమోదించారు. గంగానదిపై ఆరులైన్ల వంతెన నిర్మించాలనినిర్ణయించారు. ప్రయాగరాజ్ మరియు పరిసర ప్రాంతాల స్థిరమైన అభివృద్ధిపై దృష్టిసారించారు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టుపై కూడా ప్రత్యేక దృష్టిపెట్టారు. ప్రయాగరాజ్‌ని మీర్జాపూర్, భదోహి, కాశీ,చందౌలికి కలుపుతూ ఘాజీపూర్‌లోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వేకి అనుసంధానంచేస్తూ గంగా ఎక్స్‌ప్రెస్‌వే పొడిగింపును చేపడుతున్నట్లు సీఎం యోగి ఆదిత్యనాథ్ కేబినెట్‌భేటీ అనంతరం తెలిపారు. ఆ తర్వాత యూపి సీఎం యోగి, ఉప ముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్‌మౌర్య, బ్రజేష్ పాఠక్, మంత్రులు కూడా పవిత్ర త్రివేణి సంగమంలో పవిత్రస్నానాలుచేసారు.

# తిరుమల సమాచారం

## ఫిబ్రవరి 4న ఒకేరోజు ఏడువాహన సేవలు

### - రథసప్తమికి తిరుమల ముస్తాబు



**తిరుమల,జనవరి 22ప్రభాత వార్త ప్రతినిధి:** మాఘ మాసం సప్తమి తిథి ఘడియల్లో ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం ఒకేరోజు ఏడు కొండల దేవుడు ఏడువాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించ నున్నారు. సూర్యజయంతినే రథ సప్తమి అని కూడా పిలుస్తారు. తిరుమలలో ఈ వేడుకలను మినీబ్రహ్మోత్సవమ్‌గా నిర్వ హిస్తారు. ఆ రోజు ఉద యం5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి సప్తవాహనాలపై ప్రత్యక్షమిస్తారు. రథసప్తమిన తొలివాహనంగా ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనంతో మొదలై చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనసేవతో వాహనసేవలు ముగుస్తాయి. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. రథసప్తమి వేడుకలకు భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు జోరుగా సాగుతున్నాయి. టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. సూర్యజయంతి (రథసప్తమిన)రోజున ఫిబ్రవరి 4వతేదీ తిరుమలలో ఏడువాహనసేవలు జరుగుతాయి.ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దుచేశారు.

## మహాకుంభమేళా చిత్రకూట్‌లో శ్రీనివాసకల్యాణం

### - గోవిందనామస్మరణలతో భక్తుల తన్మయత్వం



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** మహాకుంభమేళా సందర్భంగా త్రేతాయుగంలో శ్రీరాముడు సీతాదేవి,లక్ష్మణుడితో కలసి 12సంవత్సరాలు అరణ్యవాసం చేసిన పవిత్రమైన స్థలం మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్‌లో బుధవారం ఉత్తరాది అహోబిల మఠంలో కన్నులపండువగా శ్రీనివాసకల్యాణాన్ని జరిపించారు. ముందుగా తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో అర్చక బృందం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవర్లను కల్యాణవేదిక వద్దకు వేంచేపుచేశారు. అక్కడ ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు వేదపండితులు వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మాంగళ్యపూజ,మంగళసూత్రధారణ మొదలైన ఘట్టాలతో శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. చివరగా స్వామిఅమ్మవార్లకు నక్షత్రహారతి ,మంగళహారతి సమర్పించడంతో కల్యాణం విజయవంతంగా ముగిసింది. అక్కడ తిలకించిన భక్తులు పులకించారు. ఈ కార్యక్రమంలో 1008 రాజ్‌గురు పీఠాధీశ్వర్ స్వామిబద్రిప్రసన్నాచార్యజీ మహారాజ్, టిటిడి ఎస్టేట్ అధికారి గుణభూషన్‌రెడ్డి, బొక్కసం సూపరింటెండెంట్ గురురాజస్వామి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో యదుగిరి యతిరాజస్వామి



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** దైవనామస్మరణ,భక్తిభావంతోనే భక్తులకు మంచి జరుగుతుందని బెంగుళూరు మేల్కొటేమఠం పీఠాధిపతి యదుగిరి యతిరాజస్వామి తెలిపారు. బుధవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామికి టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ఆలయసాంప్రదాయంగా స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం మూలవిరాట్టును దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో దుకాణాలపై రెవెన్యూవిజిలెన్స్‌కన్నెర్ర



**తిరుమల,జనవరి 22ప్రభాత వార్తప్రతి నిధి:** భక్తుల సేవపేరుతో రకరకాల దుకాణాలు ఏర్పాటుచేసుకుని జీవనం సాగిస్తున్న వ్యాపారులు తమకు కేటాయించిన స్థలంలోగాక అదనంగా స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై టిటిడి రెవెన్యూ, విజిలెన్స్అధికారులు కన్నెర్రజేశారు. ఆక్రమణలపై తొల గించడం షరామామూలే అయినా మళ్ళీ వ్యాపారులు తమ దుకాణాల స్థలాన్ని గాక ఇంకా అధికంగా ఖాళీస్థలం ఆక్రమించుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీనిపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందిన ఫిర్యాదుతో ఇప్పటికే పలుదఫాలుగా దాడులు చేసినా తాజాగా బుధవారం ఉదయం తిరుమలలోని షాపింగ్ కాంప్లెక్స్, మినీవే ప్రాంతాల్లో ఈ ఆక్రమణలను తొలగించారు. దుకాణాదారులు తమకు కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా విధించారు.

## నేటితో అధ్యయనోత్సవాలు ముగింపు



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాలు గురు వారం సాయంత్రంతో ముగుస్తున్నాయి. గత నెల 30వతేదీ ప్రారంభమైన ఈ అధ్యయనోత్సవాలు 25రోజులపాటు సాగింది. స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్టిగానం చేస్తున్నారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజుల పాటు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేశారు. తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 10రోజులు రాపత్తుఅని వ్యవహరిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు,23వరోజు రామానుజ నూత్రందాది. 24వరోజులు స్వామివారి శాత్తుమొర, 25వరోజు (నేడు)అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

## తిరుపతి సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి రూ.6కోట్లు

### శ్రీకాళహస్తిలోని బాలికల హాస్టళ్లను మోడల్‌గా తీర్చి దిద్దుతాం: కలెక్టర్



బాలికల హాస్టల్ ప్రారంభించి విద్యార్థులకు సూచనలిస్తున్న కలెక్టర్

**తొట్టంబేడు,జనవరి 22 ప్రభాతవార్త** బాలికలు ఆహ్లాద వాతావరణంలో చదువుకునేలా సాంఘీక సంక్షేమ కళాశాల వసతి గృహాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. బుధవారం శ్రీకాళహస్తిలోని బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన శాసనసభ్యుడు,కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతిజిల్లాలో సాంఘీక సంక్షేమ శాఖ హాస్టళ్ళలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం రూ.6కోట్లు మంజూరు చేసిందన్నారు. శ్రీకాళహస్తిలోని ఈ హాస్టల్‌ను రాష్ట్రంలోనే నెంబర్‌గా మోడల్‌గా అభివృద్ధి చేస్తామని వివరించారు. ౦రెండు నెలల్లో సదుపాయాలుకల్పిస్తామన్న శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పట్టుబట్టి నెలలోనే బాగు చేయించాలని కలెక్టర్ ప్రసంసించారు. సమాజంలో బాలికల విద్య ఎంతో అవసరం అన్నారు. జిల్లా సాంఘీక సంక్షేమ శాఖాధికారి చెన్నయ్యతో కలసి వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎంఎల్‌ఏ సొంతంగా పనులు ప్రారంభించి అక్కడున్న విద్యార్థులకు 48రోజులలో వసతి గృహంలో ఉన్నటువంటి టాయిలెట్స్ రూమ్స్,కిచెన్ బాగు చేయించటం బాలికల విద్యపట్ల శాసనసభ్యుడుకి గల గుర్తింపుకు నిదర్శనం అని కలెక్టర్ అన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్,ఎంఎల్‌ఏ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్‌మాట్లాడుతూ ప్రభుత్వం రూ.6కోట్లు నిధులుమంజూరు చేసి ఉందన్నారు. శ్రీకాళహస్తిలోని హాస్టల్‌ను ఆదర్శంగా తీసుకొని ఇతర ప్రాంతాల్లో హాస్టళ్ళను తీర్చిదిద్దుతామని వివరించారు.శ్రీకాళహస్తిలో ఏడు హాస్టల్స్ ఉన్నాయని వాటిలో నాలుగు ఎంఎల్‌ఏ సొంత నిధులతో బాగు చేసారన్నారు. మిగిలిన వాటిని త్వరలోనే ప్రభుత్వ నిధులు మంజూరు చేసి బాగు చేస్తామని కలెక్టర్ వెంకటేశ్వరన్ ప్రకటించారు.శ్రీకాళహస్తి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తాను నెల ముందు పట్టణంలోని హాస్టళ్ళను తనిఖీ చేసామన్నారు. అయితే అక్కడ విద్యార్థులు దయనీయ స్థితిలో చదువుకకుంటున్నారని కనీసం సరైన వసతులు కాదు కదా బాత్‌రూంలకు సరైన తలుపులు కూడా లేదన్నారు.

ఈ పరిస్థితి తన నియోజకవర్గంలో ఉండటం తనకు అవమానం అనిపించిందన్నారు.రాబోవు రోజుల్లో జిల్లా కలెక్టర్ సహాయంతో కంప్యూటర్లు,బెడ్లు, ఆర్వో ప్లాంటు,వాషింగ్ ఏరియా, కిచెన్,లు ఏర్పాటుకు భరోసా ఇచ్చారన్నారు.

ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్, శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిలు ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో ఇఓ టి.బాపిరెడ్డి,ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## గోవిందరాజస్వామి ఆలయంలో కియోస్క్

**తిరుపతి, జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్య భక్తులు సులభంగా రూపాయి నుండి లక్షరూపాయల వరకు విరాళాన్ని అందిం చేందుకు వీలుగా టిటిడి తిరుపతిలోని గోవింద రాజస్వామి ఆలయంలో కియోస్క్‌యంత్రాన్ని ఏర్పాటుచేసింది. ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఈ కియోస్క్‌యంత్రం ఆలయంలో బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఆలయ డిప్యూటీ ఇఓ శాంతి, ఎఇఓ మునికృష్ణారెడ్డి, ఎస్‌బిఐ డిజిఎం లేఖామీనన్, ఆర్‌ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కాగా ఇప్పటికే టిటిడిలో ఎస్‌బిఐ ఆద్వర్యంలో ఐదు కియోస్క్‌యంత్రాలు తిరుమల,తిరుపతి,దేవునికడపలోని ఆలయాల్లో వినియోగంలో ఉన్నాయి.

## రోడ్డు ప్రమాదంలో వేద విద్యార్థుల మృతిపై మాజీ సిఎం జగన్ దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు సంతాపం

**విజయవాడ జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలోని సింధనూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు ముగ్గురు వేద విద్యార్థులు మరిణించడంపై మాజీ ఎఈసెం వైయస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబా లను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లా మంత్రాలయం నుంచి కర్ణాటకలోని హంపీ ఆరాధన కార్యక్రమాలకు వెళ్తుండగా వాహనం బోల్తా పడిన ఘటనలో ముగ్గురు వేదపాఠశాల విద్యార్థులు , డ్రైవర్ చనిపోయిన ఘటన అత్యంత బాధాకరం. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను అన్నారు.

## ఐపిఎస్ అధికారి ఎన్.సంజయ్ బెయిల్‌పై తీర్పు వాయిదా

**విజయవాడ జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఐడీ పూర్వ చీఫ్, ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్ కేసులో ముందస్తు బెయిల్‌పై తీర్పును ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డీజీగా, సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన కాలంలో సంజయ్ తన హోదాను అడ్డుపెట్టుకొని నిధులు దుర్వినియోగం చేశారంటూ ఏసీబీ అధికారులు కేసునమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం సంజయ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే కేసులో నిందితులుగా ఉన్న క్రిత్వ్యాప్ సంస్థ డైరెక్టర్లు శరణు వినయకుమార్, పాలవలస వెంకట తులసీరాం, సౌత్రికా సంస్థ డైరెక్టర్లు శరణు సూర్యలలిత వీరమాచనేని శ్రీహరిత దాఖలు చేసిన ముందస్తు బెయిలు పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును వాయిదా వేస రూ.1.75 కోట్ల మేర ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని ఏసీబీ తరపున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టులో వాదనలు వినిపించారు. అగ్ని ఎన్వోసీ వెబ్‌సైట్, యాప్ అభివృద్ధి నిర్వహణ , 15 ట్యాబ్‌ల సరఫరా ఒప్పందం పేరుతో సౌత్రికా టెక్నాలజీస్ అండ్ఇన్‌ఫ్రా సంస్థకు సీఐడీ తరపున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై అవగాహన సదస్సుల నిర్వహణ ఒప్పందం పేరుతో క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ప్రజాధనం దోచిపెట్టారన్నారు. పనులు పూర్తికాకముందే ఒప్పందం చేసుకున్న వారం రోజుల్లోనే సౌత్రికా టెక్నాలజీస్ సంస్థకు సొమ్ములు చెల్లించారని తెలిపారు. ఆ సంస్థలతో కుమ్మక్కై నిధులు దారిమళ్లించారని కోర్టుకు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ చట్టంపై అవగాహన సదస్సులక క్రిత్వ్యాప్ సంస్థతో 2024 జనవరి 30న ఒప్పందం జరిగిందని, అదేరోజు చెల్లింపులు చేశారని ఏజీ వెల్లడించారు. వాస్తవానికి ఒప్పంద తేదీకి ముందే సీఐడీ అధికారులు సమక్షంలో సదస్సులు నిర్వహించారు. క్రిత్వ్యాప్ సంస్థ సదస్సులు నిర్వహించకుండానే తప్పుడు బిల్లులు సమర్పించింది. కాంట్రాక్టు ఒప్పదం సంస్థలతో సంజయ్ కుమ్మక్కై ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారన్నారు.ఆ సొమ్ము తిరిగి సంజయ్‌కి చేరిందా లేదా అనేది దర్యాప్తులో తేలాలి. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారనే వాస్తవాలనూ వెలుగులోకి తేవడానికి సంజయ్‌ని కస్టోడియల్ విచారణ చేయాల్సి ఉంది. సంజయ్‌కి ముందస్తు బెయిలిస్తే దర్యాప్తునకు విఘాతం కలుగుతుంది. బెయిలు పిటిషన్‌ను కొట్టేయాలి అని ఏజీ పేర్కొన్నారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది శ్రీరామ్ వాదనలు వినిపించారు. పిటిషనర్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ లేదని కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటా రన్నారు. బెయిలు మంజూరుచేయాలని కోరారు. రెండు వైపులా వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

## విఐపిలకు సమయంకేటాయింపు: సామాన్య భక్తులకు సుదర్శనం

### సిసి కెమెరాలు:డ్రోన్లతో పర్యవేక్షణ - శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష



విలేకరుల సమావేశంలోమాట్లాడుతున్న ఎంఎల్‌ఏ,కలెక్టర్,ఇఓ,ఆర్‌డిఓ

**శ్రీకాళహస్తి,జనవరి 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే శివయ్య పండగను నభూతో అన్నట్లు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామని స్థానికశాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్, ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు. బుధవారం పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఇప్పటి వరకు చేపట్టిన పనులను,చేపట్టాల్సిన పనులకు సంబందించి సుమారు మూడు గంటల పాటు సమీక్షించారు. తరువాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోవు మహ శివరాత్రి బ్రహ్మోత్సవాలలో విఐపిలకు ప్రత్యేకంగా ఉదయం సాయంత్రం సమయం కేటాయిస్తామన్నారు. సామాన్య భక్తులకు సుదర్శనమే లక్ష్యంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు వివరించారు. సిసి కెమెరాల ఏర్పాట్లు డ్రోన్లతో పర్య వేక్షించనున్నట్లు వివరించారు. శ్రీకాళ హస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు సుదర్శనం సత్వర దర్శనానికి అదికారులకు ఆదేశించినట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వివరించారు.క్యూలైన్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.వచ్చిన భక్తుడు అర్ధగంటలో దర్శనం చేసుకొని బయటకు వచ్చేటట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ ఏడాది తాము సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శివరాత్రి పర్వదినాన 'స్వామి ముందు కూర్చొని ముందు తమ దర్శనం చేసుకునే' వాతావరణం ఉండదన్నారు. శివరాత్రి రోజుల భక్తులువాయులింగేశ్వరుని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేస్తాం తప్పా 'కుటుంబపెత్తనం' ఉండదని సుధీర్‌రెడ్డి వివరిం చారు.శివరాత్రి 13రోజులు 24 గంటలు నీళ్ళు,భోజనం, వైద్య సదుపాయాలు కల్పిస్తా మన్నారు. ఈ ఏడాది శివరాత్రికి ప్రముఖ సినీనటులను ఆహ్వానిస్తు న్నట్లు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా శ్రీకాళ హస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఉత్తేజంగా చూస్తుంటారన్నారు. అందుకే ఈ సారి ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. మరో సమావేశం ఫిబ్రవరి 1న జిల్లా ఇన్‌చార్జి మంత్రి, దేవాదాయశాఖ మంత్రులతో సమీక్ష ఉంటుందని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి 13రోజుల్లో కనీసం పది లక్షల మంది భక్తులు దర్శించుకుంటారనే అంచనాలతో ఏర్పాట్లు చేపడుతున్నట్లు వివరించారు. ఎక్కడా భక్తులు నిరీక్షించకుండా టిక్కెట్లు కోసం ఇబ్బంది పడకుండా సాధ్యమైనంత వరకు ఆన్‌లైన్ టిక్కెట్లు జారికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ వివరించారు.

## సంక్రాంతి ప్రత్యేక బస్సులతో రూ.21.11 కోట్ల భారీ రాబడి-

### రవాణా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతికి వివిధ ప్రాంతాల నుంచి తమ స్వగ్రామాలు,పట్టణాలు,నగరాలకు వచ్చి. తిరిగి వెళ్లిన వారికోసం ఏపీఎస్ఆర్టీసీ నడిపిన 9097 ప్రత్యే బస్సులను నడిపింది. తద్వారా రూ.21.11 కోట్ల రాబడి వచ్చింది. ఆ మేరకు ప్రణాళికాబద్ధంగా ఆర్టీసీ బస్సులను నడిపించి ప్రజలకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూసుకున్నామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి తెలిపారు.అంచ నాలకు అనుగుణంగా ఆర్టీసీ ఆదాయం లభించిందన్నారు.తొలుత 7200 బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేయగా, ప్రయాణికుల రద్దీ పెరగడంతో 9097 బస్సులు నడిపినట్లు వివరించారు.. సాధారణ రోజుల్లో ఆర్టీసీ రోజువారీ ఆదాయం సగటున రూ.16-17 కోట్లు కాగా ప్రత్యేక బస్సుల కారణంగా ఈ నెల 20న ఆర్టీసీ చరిత్రలో ఎన్నడూ లేనంతగా రూ.23.71 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఈనెల 13 నుంచి 20 వరకు ప్రత్యే బస్సులు నడపగా ఇందులో మూడు రోజులు రూ.20 కోట్లకు పైగా రాబడి సమకూరింది. అదనపు ఛార్జీలు లేకుండా బస్సులు నడపడంతో ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల వైపు మొగ్గు చూపినట్లు తెలిపారు. సంక్రాంతి రద్దీ సమయంలో ఆర్టీసీ బస్సులు సరిపోకపోతే స్థానికంగా సమీప పట్టణాలకు ప్రయాణికులను తరలించేందుకు ప్రైవేటు బస్సులు ,స్కూల్ బస్సులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు.

## అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం శుభవార్తచెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు విడుదల చేయాలని హుడ్కో నిర్ణయించింది. ఈ మేరకు ముంబైలో జరిగిన హుడ్కో బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం కోసం తమ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందని ఆయన గుర్తు చేశారు. ఈ సంప్రదింపులతో హడ్కో సానుకూలంగా స్పందించిందన్నారు.

ఈ హడ్కో నిర్ణయంతో రాజధాని అమరావతి పనులు వేగవంతమవుతాయని ఆయన స్పష్టం చేశారు. గతేడాది మే, జూన్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో గత ఐదేళ్లుగా.. అంటే 2019 నుంచి 2024 మే మాసం వరకు వైసీపీ పాలనలో రాష్ట్ర రాజధాని ఏదో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తాము సైతం సహాయ సహకారాలు అందిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అగ్రనేతలు, ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం ప్రకటించిన విషయం విధితమే. ఇక కేంద్రంలో ఎన్డీయే సర్కార్, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరడంతో.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కేంద్ర బడ్జెట్‌లో సైతం అమరావతి నిర్మాణానికి నిధులు సైతం కేటాయిస్తోంది.

## ఆచార్య బేతవోలు రాంబ్రహ్మంకు డాక్టర్ ఉమర్ ఆలీషా పురస్కారం

### అవార్డుతో పాటు,రూ.50,116 నగదు బహూకరణ



**విజయవాడ, జన వరి22, ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగునాట అత్యం త ప్రతి ష్టాత్మక సాహిత్య అవార్డు "డాక్టర్ ఉమర్ ఆలీషా" పురస్కారం ఈ ఏడాది ప్రముఖ సాహితీవేత్త ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు లభించింది.554 ఏళ్ళ కితం పిఠాపురంలో నెలకొల్పబడిన శ్రీవిశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠానికి డాక్టర్ ఉమర్ ఆలీషా 1928 నుంచి1945 వరకు షష్ఠ పీఠాదిపతిగా, ప్రముఖ కవిగా తెలుగు సాహిత్యంలో అవధాన ప్రక్రియతో సహా అనేక సంగతుల్లో నిష్ణాతులుగా నిలిచి ప్రసిద్ధిపొందారు. ఎంపీగాను సేవలు అందించారు.ఆయన పేరిట గత 35 ఏళ్ళగా సాహితీ సమితి ఏర్పడి కవు లను కళాకారులకు పురస్కారాలు అందిస్తున్నారు.ఈ ఏడాది ఈ అవార్డు ఆచార్య బేతవోలుకు లభించింది.విశిష్ట జ్ఞాపిక రూ. 50,116 నగదు పురస్కారంగా అందిస్తారు. ఉమర్ ఆలీషా పురస్కా రాలతో లబ్ధప్రతి ష్టులకు నిర్దేశిత వార్షికాల్లో శ్రీహుస్సేన్ షా కవి పురస్కారాలు సమితి ఆధ్వర్యంలోనే అంద జేస్తారు. ఈ నెల 23న పశ్చిమ గోదావరి భీమవరంలో డాక్టర్ ఉమర్ ఆలీషా 80వ వర్ధంతి, సాహితీ సమితి 32 వార్షికోత్సవ సభలో ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు అవార్డును కేంద్రమంతి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ఉపసభాపతి కనుమూరు రఘురామ కృష్ణం రాజులు అందజేస్తారు.

**Unity Small Finance Bank Limited**

UNITY

నమోదిత కార్యాలయం: బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057.
కార్పొరేట్ కార్యాలయం: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీన, శాంతాక్రజ్ (E), ముంబై-400 098

**డిమాండ్ ప్రకటన 13(2) సెక్షన్ క్రింద**

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ("ది యాక్ట్") క్రింద మరియు ఏర్పాట్లు అనుసరించి మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 ("ది రూల్స్")

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారి అయినందున దిగువ సంతకందారుడు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ చట్టం యొక్క 13(2) సెక్షన్ క్రింద నిబంధన 3తో చదువబడే విధంగా డిమాండ్ నోటీస్(లు) జారీ చేసినారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు)కు సంబంధిత నోటీస్(లు)లో పేర్కొన్న మొత్తం సొమ్మును తిరిగి చెల్లించవలసినదిగా సదరు నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజులలోపుగా చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. నోటీస్(లు)లో కొన్ని పోస్టల్ రిమార్కుల ప్రకారం సర్వీస్ చేయనందున, కనుక సదరు నోటీస్(లు) రుణగ్రహీత(లు)కు సర్వీస్ చేయుటకు ప్రత్యామ్నాయ పద్ధతిగా వార్తాపత్రికల ప్రచురణల ద్వారా సర్వీస్ చేయడమైనది.

| రుణగ్రహీత(లు) పేరు & రుణ అకౌంట్ వివరాలు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం |
|---|---|
| 1) దానపిల్లి దొర్లయ్య (రుణగ్రహీత & తనఖాదారుడు) 2) దానపిల్లి వరలక్ష్మి (సహ-రుణగ్రహీత) మంజూరు తేది: 30.11.2023 రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005014000 రుణ మొత్తం: రూ.9,17,790.00/- NPA తేది: 02.01.2025 | 06.01.2025, రూ.9,62,778.82/- (రూపాయిలు తొమ్మిది లక్షల అరవై రెండు వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే) (03.01.2025 నాటికి) మరియు వడ్డీ & ఇతరుల వార్జీ |

సెక్యూర్డ్ ఆస్తులు: తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, రాజానగరం సబ్ రిజిస్ట్రీ, 7తోకాద గ్రామ పంచాయతీ ఏరియా, తోకాద గ్రామం, R.S. నం.159/7, 146.66 చ.గజాలు = 122.62 చ.మీ. ఒక కలిగిన స్థలం, ఇ.నం.2-172 కలిగిన మంగళూర్ పెంకుల ఇల్లుతోసహా. అది మొత్తం అదంతా. సరిహద్దులచే: సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం), తూర్పు: గండి అదినారాయణకు చెందిన ఆస్తి 33.0 అడుగులు, పడమర: ఏలూరి అప్పన్న మరియు ఇతరులకు చెందిన ఆస్తి 33.0 అడుగులు, ఉత్తరం: గండి పోలయ్యకు చెందిన ఆస్తి, 40.0 అడుగులు, దక్షిణం: పంచాయతీ రోడ్ 40.0 అడుగులు పై సరిహద్దులలో 146.66 చ.గజాలు = 122.62 చ.మీటర్లు కలిగిన స్థలం ఇ.నం.2-172 కలిగిన మంగళూర్ పెంకుల ఇల్లుతోసహా, తలుపులు, ద్వార బంధాలు, కిటికీలు, కప్ బోర్డులు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ వగైరా మరియు అన్ని సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతోసహా.

పైన పేర్కొన్న రుణ బకాయిలు 60 (అరవై) రోజుల కాలంలో చెల్లించడంలో విఫలమైనచో, దిగువ సంతకందారుడు చట్టం యొక్క ఏర్పాట్ల క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులను ఎన్‌ఫోర్స్ చేయవలసి ఉంటుంది. చట్టం యొక్క 13(13) సెక్షన్ ప్రకారం మీరు సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపుట లేదా బదిలీలు, విక్రయం, లీజు లేదా మరేవిధానానికైనా సంబంధించిన ఆస్తులకు నిషేధించబడినారని గమనించవలెను. ఎటువంటి అతిక్రమణలు చేసిన చట్టం క్రింద నేరంగా పరిగణించబడి శిక్షించబడుదురు. దిగువ సంతకందారునితో డిమాండ్ నోటీస్ యొక్క కాపీ అందుబాటులో ఉన్నది. మరియు రుణగ్రహీత(లు) కావాలని భావించినట్లయితే దాన్ని దిగువ సంతకందారుని నుండి ఏ పని రోజునైనా కార్యాలయ సాధారణ పనివేళలలో పొందవచ్చును.

ప్రదేశం: తూర్పు గోదావరి
తేది: 23.01.2025

సం/- అధీకృత అధికారి
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త


నేరం చేసిన వాడిని శిక్షించడమే ప్రధానం కాదు. ఆ నేరం చేయడానికి ఏ పరిస్థితులు అతడ్ని పురికొల్పాయో వాటిని తొలగించడం ప్రధానం.

-ఎమ్.ఎన్.రాయ్

# భూగర్భజల సంక్షోభం?

నీటిని నీలిబంగారం అంటారు. వాస్తవంగా చెప్పాలంటే అసలు బంగారం కన్నా నీలి బంగారమే అత్యంత విలువైంది. గొంతు తడారి పోతున్న వ్యక్తికి కావల్సింది గుక్కెడు నీళ్లే తప్ప బండెడు బంగారం కాదు. దురదృష్టం ఏమిటంటే వేసవిలో నీరు గగనమైపోతున్నది. వర్షాకాలంలో అంచానకు మించి వర్షాలు కురుస్తున్నా వేసవి వచ్చేసరికి నీటికష్టాలు ఇబ్బడిముబ్బడిగా ఏర్పడుతున్నాయి. ఈసారి కూడా ఎండాకాలంలో మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చే పరిస్థితులు గోచరిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో భూగర్భ మట్టాలు యేడాదియేడాదికి దిగజారిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా భూగర్భజలాల వాడకం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. ఇందులో ఎనభై శాతానికిపైగా వ్యవసాయానికి, పదిహేను శాతం పరిశ్రమలకు, తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి వినియోగించుకుంటున్నారు. వినియోగం నానాటికీ తీవ్రస్థాయిలో పెరుగుతున్నప్పటికీ ఆ మేరకు భూగర్భజలాల భర్తీకి ప్రయత్నాలు జరగకపోవడంతో మట్టాలు నానాటికీ తగ్గిపోతున్నాయి. మరొకపక్క గోదావరి, కృష్ణా, గంగా, యమున, కావేరి లాంటి జీవ నదుల నుండి కోట్లాది ఎకరాలకు సరిపడే నీరు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నది. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా దాదాపు మూడువందల ఘనపుకిలో మీటర్లకుపైగా భూగర్భజలాలు భారత్‌లో వినియోగించుకుంటున్నారు. దేశంలో ఆరువేల ఐదువందల డెబ్భైరెండు భూగర్భజలాల బ్లాకులు ఉండగా, వీటిలో మూడో వంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలు తోడేస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మిగతా బ్లాకులు పరిధిలోకి చేరుకొని దేశంలో భూగర్భజలాలు మరింత అడుగంటిపోతాయి. భారత్‌లో బోరుబావుల సంఖ్య గత అరవైయేళ్లలో దాదాపు నూటయాభై రెట్లుపైగా పెరిగింది. ఇంకా పెరుగుతూనే ఉన్నది. వీటివల్ల కోట్లాది మంది సన్నకారు, చిన్నకారు రైతులు లాభపడిన మాట వాస్తవమే అయినా నీటి సంరక్షణ పద్ధతులు పాటించకుండా పొదుపు విస్మరించడంతో నానాటికీ బోరుబావుల మీద అధికంగా ఆధారపడే పరిస్థితి అనేక అనర్థాలకు దారితీస్తుందని భూగర్భ శాస్త్ర నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. భూగర్భజలాలను వృధాచేయడం కూడా పెరిగిపోతున్నది. పంజాబ్‌లో డెబ్భైఐదు శాతం, రాజస్థాన్‌లో అరవైశాతం, కర్ణాటకలో, తమిళనాడుల్లో నలభైశాతంపైగా భూగర్భజలాలు వాడుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండు దశాబ్దాల్లో దేశ వనరుల్లో అరవైశాతంపైగా హరించుకుపోతాయని ప్రపంచబ్యాంకు గతంలో ఒక నివేదికలో హెచ్చరించింది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు రాజస్థాన్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లో యేటా అరవైలక్షల కోట్ల లీటర్ల మేర భూగర్భజలాలను తోడేస్తుండడంతో సముద్ర మట్టాల్లో దాదాపు ఐదుశాతం పెరుగుదల నమోదు అవుతుందని గతంలో జరిపిన అధ్యయనంలో వెల్లడయింది. మరొకపక్క దేశంలో అధికశాతం జిల్లాల్లో భూగర్భజలాలు తాగుయోగ్యమైనవే కావని, కేంద్రప్రభుత్వం అంగీకరించడం కలవరపరిచే పరిణామమే. గతంలో ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం 254 జిల్లాల్లోని భూగర్భజలాల్లో ఇనుము 224 జిల్లాల్లో ఫ్లోరైడ్, 162 జిల్లాల్లో క్షారత, 34 జిల్లాల్లో భూగర్భజలాలలో పాషాణస్థాయి అధికంగా ఉన్నట్లు వెలుగుచూసింది. రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ముఖ్యంగా పాషాణం లాంటి లోహాలను భూగర్భజలాల నుంచి తొలగించడం కష్టతరంగా మారుతుందని అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. ఉచిత విద్యుత్ సరఫరాకూడా బోరుబావుల సంఖ్య పెరగడానికి కారణం అవుతున్నది. చట్టాలు, నిబంధనలు ఎన్ని ఉన్నా అంతగా అమలు కాకపోకవడం కూడా మరొక కారణంగా చెప్పొచ్చు. ఇక కొన్ని పరిశ్రమలు ప్రధానంగా శీతలపానీయాలు, మద్యం తయారీ కంపెనీలు భారీ స్థాయిలో భూగర్భజలాలను వినియోగించుకుంటున్నాయి. ఇంకొక పక్క దేశవ్యాప్తంగా మునిసిపాలిటీల్లో కూడా వాడకం పెరిగిపోతున్నది. పాలకులకు చిత్తశుద్ధి, ప్రజల్లో అవగాహన లోపించిన కారణంగానే భూగర్భజలాల సమస్య రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తుందనే ఆందోళనలను తోసిపుచ్చలేం. భూగర్భజలాల మట్టాల పెంపునకు దేశవ్యాప్తంగా చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. తెలంగాణ ప్రభుత్వం గతంలో మిషన్ కాకతీయ కార్యక్రమం తర్వాత చెరువులు, కుంటల్లో పూడికలు తీయించి మరమ్మత్తులు చేయించడంతో చాలా ప్రాంతాలలో భూగర్భజలాలు కొంతమేరకు పెరిగాయని చెప్పొచ్చు. కానీ అవి వాడుతున్న భూగర్భజలాల మట్టాల ను భర్తీ చేయలేకపోతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాలకు మంచినీటి సమస్య తీవ్రరూపం దాలు స్తున్నది. కోట్లాది మంది ప్రజలు పడరానిపాట్లు పడుతు న్నారు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీరు తాగి రోగాల బారిన పడుతున్నారు. కేవలం కలుషిత నీరువల్లనే దాదాపు ఇరవైఎనిమిది రకాల వ్యాధులు సంభవిస్తున్నాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. మరొకపక్క దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయల మంచినీటి వ్యాపారం జరుగుతున్నది. యేడాది యేడాదికి ఆ వ్యాపారం విస్తరించిపోతున్నది. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించాలి.

> అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

> అతిథి అంటే ఇంటికొచ్చిన బంధువు మాత్రమే కాదు. ఆకలి బాధతో మిమ్మల్ని ఆశ్రయించిన ప్రతిజీవి, పశుపక్ష్యాదులు సైతం అతిథులే.



వి.జాన్సన్

# ప్యాకేజీలతో సరా! సొంత గనులివ్వరేం!

**విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మినహా దేశంలో అన్ని ఉక్కు కర్మాగారాలకు 'కాప్టివ్ మైన్స్' (మూల గనులు) ఉన్నాయి. ప్లాంట్ నిరంతరం పని చేయడానికి వీలైనంత ఎక్కువ బఫర్ స్టాక్‌ను ఉంచుకోవడానికి వీలుగా వెంటనే ఇనుప ఖనిజం గనులను కేటాయించవలసిన అవసరం ఉంది. విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంతంగా గనులు కేటాయించడం అవసరం. దీనిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పకుండా కేంద్రప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ప్యాకేజీ ప్రకటించడం కేవలం కంటితుడుపు చర్య మాత్రమే. స్టీల్ ప్లాంట్‌కు ఉన్న సమస్యలకు అది ఎంత మాత్రమూ శాశ్వత పరిష్కారం కాదు.**

చిమ్మె.జాన్ బర్నబాస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరు దశాబ్దాల క్రితం అమృతరావు అనే దళితుడు నిరాహార దీక్ష చేయగా 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' అంటూ పెద్ద ఉద్యమానికి దారితీసింది. అప్పటి విశాఖ పట్టణం, లోక్‌సభ సభ్యుడు తెన్నేటి విశ్వనాథం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విశాఖ ఉక్కు కోసం కమిటీల్వ ఏర్పడి నిరాహార దీక్షా శిబిరాలు అన్ని పట్టణాలలో ఏర్పాటు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు తీవ్రమైన నిరసనలు చేపట్టారు. ఈ పోరాటంలో అనేక మంది ప్రజలు ప్రాణాలర్పించారు. సుదీర్ఘమైన పోరాటంతో దిగివచ్చి ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఆంధ్రప్రదేశ్‌కు ఉక్కు ఫ్యాక్టరీని ప్రకటించి విశాఖ పట్టణంలో ఏర్పాటుకు అంగీకరించింది. ఇలా పోరాట ఫలితంగా ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్‌పరం చేయడానికి కేంద్రప్రభుత్వం సన్నాహాలు చేస్తుండడంతో తెలుగు ప్రజలు తీవ్ర ఆవేదన చెందారు. దాదాపు ఐదు సంవత్సరాల నుంచి విశాఖపట్టణంలో నిరసనలు, నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, సభలు అన్నీ ఏర్పాటు చేశారు. అందులో పనిచేస్తున్న కార్మికులు, వాటి అనుబంధ సంఘాలు వారికి సంఘీభావం తెలుపుతున్న ప్రజలు ప్రజాసంఘాలు ఆందోళనతో పాల్గొంటున్నారు. దాదాపు వెయ్యిరోజుల నుంచీ నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. తాజాగా ఈ నిరసనలను శాంతింప చేయడానికీ, ప్రజలను మభ్యపెట్టడానికే కేంద్రప్రభుత్వం 11వేల 500 కోట్ల నిధులతో ఒక ప్రత్యేక ప్యాకేజీని ఈ ఉక్కు ఫ్యాక్టరీని ప్రకటించింది. కానీ వాస్తవానికి ఉక్కు ఫ్యాక్టరీకి కావలసింది ప్యాకేజీలు కాదు సొంత గనులు కావాలి. రాష్ట్రానికి సమీపంలో ఉన్న ముడిఖనిజం గనులతోనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని పునరుజ్జీవింప చేసే విధంగా యోచించాలి. అదే ఆంధ్ర ప్రజల ఆకాంక్ష. కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీకేవలం కంటి తుడుపు చర్య మాత్రమే. ఈప్యాకేజీని రాష్ట్ర ప్రజలు అంగీకరించడం లేదు. ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకొని ప్రభుత్వమే దానిని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేట్‌పరం చేయబోమనే ప్రకటన ఇంత వరకూ కేంద్రప్రభుత్వం చేయడం లేదు. తెలుగుదేశం జనసేన, భారతీయ జనతా ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కలిసివచ్చే లోక్‌సభ సభ్యుల మద్దతుతో కేంద్రప్రభుత్వాన్ని ఇప్పుడే ఒప్పించాలి. కేంద్రప్రభుత్వం ఆధారపడి ఉన్నది కాబట్టి ఈ సమయంలో కాకుండా భవిష్యత్తులో కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వ మాటను అంగీకరించే పరిస్థితిఉండదు. కేంద్రప్రభుత్వం రూ. 11,500 కోట్ల ప్యాకేజీ ఇచ్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కూడా ఆమోదించింది. దీనికి అనుకూల మీడియా కేంద్రం 'విశాఖ ఉక్కుకు ప్రత్యేక ప్యాకేజీ' అంటూ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. కేంద్రం నిర్ణయాన్ని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటిస్తూ 'ఇది భారీ పునరుద్ధరణ ప్యాకేజీ స్టీల్ రంగంలో విశాఖ ఉక్కు ప్రధానమైన సంస్థ. విశాఖ ఉక్కుపోర్ట్ ఆథారిటీ స్టీల్‌ప్లాంట్. ఈ పరిశ్రమను ఏళ్లతరబడి సమస్యలు వేధిస్తున్నాయి. విశాఖ ఉక్కును ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీ తక్షణమే అమలులోకి వస్తుంది. త్వరలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు ప్రారంభమవుతాయి. ఆగస్టు నాటికి మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోనికి వస్తాయి. ముడి ఖనిజం కోసం ఎన్ఎమ్‌డిసితో చర్చి



స్తున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌లో విశాఖ ఉక్కుది కీలకపాత్ర. దేశ ఉక్కు అవసరాలు తీర్చడంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ది కీలకపాత్ర. అంటూ అధికారికంగా కేంద్రమంత్రి ప్రకటించారు. అయితే ఆచరణలో కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని గౌతమ్ అదానీకి అప్పచెప్పడానికి గత నాలుగు సంవత్సరాలుగా తీవ్ర ప్రయత్నం చేసిన నేపథ్యంలో తాజా ప్రకటన కాస్త ఊరట నిచ్చిందనుకున్నా ఉక్కు ఫ్యాక్టరీ భవిష్యత్‌పై ఇంకా ఆందోళన తొలగలేదు. విశాఖఉక్కు ఫ్యాక్టరీని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాతో విలీనం చేయడానికి కేంద్రప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోంది? ఈ ప్రశ్న ఉదయిస్తోంది. విశాఖఉక్కును బలోపేతం చేయడానికి అవసరమైన గనులను కేంద్ర ప్రభుత్వం కేటాయించకుండా ఒకరకంగా విశాఖ ఉక్కును బలహీనపరుస్తున్నదనే చెప్పాలి. బలోపేత చర్యలు చేపట్టకుండానే ఇప్పుడు ప్యాకేజీ ప్రకటించింది. ఎంతో మంది కార్మికులు విశాఖ ఉక్కు నిలబెట్టుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. గతఐదు సంవత్సరాల నుంచి కేంద్రప్రభుత్వ చర్యలను తిప్పికొడుతున్నారు. ప్రజాపోరాటాలకు భయపడే కేంద్రప్రభుత్వం ఈ ప్యాకేజీ ప్రకటించింది. ఒక పథకం ప్రకారం మోడీప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీని నష్టాల్లోకి నెడుతున్నదనే సందేహం రాక మానదు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని నిలబెట్టేందుకు మద్దతు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతకు ముందు అధికారంలో ఉన్న జగన్‌మోహన్ రెడ్డి కూడా విశాఖ ఉక్కు పరిరక్షణ కొరకు కృతనిశ్చయంతో ప్రయత్నం చేయలేదు. ప్రతి సంవత్సరం 7:3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖఉక్కు కర్మాగారం 2023-24లో రూ.4,848.86కోట్లు, 2022-23లో రూ. 2,858.74 కోట్లు నష్టాన్ని మూటగట్టుకొన్నది. ఉక్కు ఉత్పత్తి కొరకు పెట్టుబడి కోసం చేసిన అప్పులు పెరగడం దీనికి ప్రధాన కారణం. కర్మాగారం నడవడానికి చేసిన అప్పులు పెరగడం, తగినంత ముడిసరుకులు లేకపోవడం, ఇతర సమస్యలు దీనికి అదనం. ఉత్పత్తిలో విశాఖ స్టీల్ ప్లాంట్ 120 శాతం రేటింగ్ సామర్థ్యంతో ప్రసిద్ధి చెందింది. గతంలో లాభాలు ఆర్జించింది. పాత ఆర్థిక వనరులను ఉపయోగించి ఉత్పత్తి 3.4మిలియన్ టన్నుల నుంచి 7:3మిలియన్ టన్నుల సామర్థ్యానికి పెరిగింది. మూలధన పెట్టుబడి, ముడిసరుకు సరిపడినంత సమకూరకపోవడంతో ప్రస్తుతం 50శాతం సామర్థ్యంతోనే నడుస్తున్నది. ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా పునరుద్ధరిస్తే వీలైనంత త్వరగా లాభాల్లోకి వస్తుంది. దీనికోసం వెంటనే మూలపెట్టుబడిని ఏర్పాటు చేసి అవసరమైన బ్యాంక్ రుణాలు తీసుకునేందుకు 'లెటర్ ఆఫ్ కంఫర్ట్' జారీ చేయాలి. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మినహా దేశంలో అన్ని ఉక్కు కర్మాగారాలకు 'కాప్టివ్ మైన్స్' (మూల గనులు) ఉన్నాయి. ప్లాంట్ నిరంతరం పని చేయడానికి వీలైనంత ఎక్కువ బఫర్ స్టాక్‌ను ఉంచుకోవడానికి వీలుగా వెంటనే ఇనుప ఖనిజం గనులను కేటాయించవలసిన అవసరం ఉంది. విశాఖఉక్కు కర్మాగారానికి సొంతంగా గనులు కేటాయించడం అవసరం. దీనిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పకుండా కేంద్రప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగిస్తామని ఎన్నికలసమయంలో ఇచ్చినహామీని నిలబెట్టుకోవాలి. ప్యాకేజీ ప్రకటించడం కేవలం కంటితుడుపుచర్య మాత్రమే. స్టీల్ ప్లాంట్‌కు ఉన్న సమస్యలకు అది ఎంత మాత్రమూ శాశ్వత పరిష్కారంకాదు. ఇచ్చిన ప్యాకేజీ కేవలం రెండులేదామూడు నెలలకు మాత్రమే సరిపోతుంది. ప్యాకేజీలతో ఒరిగేదేమీ లేదు. స్టీల్‌ప్లాంట్‌కు 17వేల కోట్ల రూపాయలు అప్పులున్నాయని చెప్పుతున్న ప్రభుత్వం ప్యాకేజీ పేరుతో కేవలం 11,500కోట్ల రూపాయలు కేటాయించడం సమస్యకు పరిష్కారంకాదు. విశాఖస్టీల్ ప్లాంట్‌ను కాపాడడానికి కేంద్రప్రభుత్వం 'కాప్టివ్‌మైన్స్' కేటాయించి స్టీల్‌అథారిటీ ఆఫ్‌ఇండియాలో విలీనం చేయడం ఒక్కటే శాశ్వతపరిష్కార మార్గం. ●

# పర్యాటక రంగంపై యుద్ధాల ప్రభావం

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెన్ యుద్ధం ఎప్పుడు ఆగుతుందో తెలియదు కాని రోజుకో మలుపు తిరుగుతోంది. ఇరు పక్షాలు మాటల తూటాలు పేలుస్తున్నాయి. ఒకరి కీలక ప్రాంతాలపై మరొకరు దాడి చేశామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కి మాట్లాడుతూ 38 వేలకు పైగా శత్రు సైన్యం ను హతం చేశాం అని చెప్పారు. రష్యా ప్రధాన భూభాగం ఖికస్క్ లో ఉక్రెయిన్ దళాలు ఉధృతంగా పోరు సల్పుతున్నాయి. మా దాడిలో రష్యా సైన్యం ఉత్తర కొరియా సైన్యం మరణించారు. అదే సమయంలో రష్యా కూడా మేము ఉక్రెన్ సైనికులను తమ బలగాలు హతమార్చాయని రష్యా ప్రకటించింది. ఇలా రెండు దేశాలు పరస్పర ప్రకటనలు చేయడం చూస్తున్నదే. ఇద్దరిలో ఎవరిది పై చేయో అర్థం కావడం లేదు. ప్రోక్రోస్క్ ప్రాంతంలో రెండు దీటుగా పోరాడుతున్నాయి. ఫలితంగా ఉక్రెన్ లోని ఖర్కివ్, సుమి ప్రాంతాలలో రష్యా బాంబులు వేస్తోందని ఉక్రెన్ ఆరోపించింది. ఇది ఇలా ఉండగా రష్యా మిలిటరీ ఆస్తులు ధ్వంసం చేశామని జెలెన్ స్కి ప్రకటించారు. వెంటనే రష్యా కూడా ఓ ప్రకటన జారీ చేసింది. ఉక్రెన్ మాపై ప్రయోగించిన అమెరికా క్షిపణులను, డ్రోన్లను కూల్చి, కోలుకోలేని దెబ్బ తీశామని రష్యా ప్రకటించింది. ఇలా రెండు దేశాలు వ్యూహ ప్రతివ్యూహాలతోనే సరిపెట్టుకుంటున్నాయి. దేశ క్షేమంకోసం ఎవరూ చూడటంలేదు. ఇక అభివృద్ధి ఎక్కడ ఉంటుంది. ఎవరి భూభాగాల పరిరక్షణకు వాళ్ల మార్గం సుగమం చేసు



కుంటున్నారు. రెండు దేశాలు ఏభూభాగం పై దాడి చేద్దామా అనే సమాలోచనలు చేస్తున్నారు కాని శాంతికి అడుగు ముందుకు పడటం లేదు. అసలు ఆదిశలో అవి ఆలోచించడం లేదు, ప్రయత్నాలు చేయడంలేదు. రెండు దేశాలు కూడా ఏ కీలక ప్రాంతం పై దాడిచేద్దామా అనే ఆలోచనతో ఉన్నాయి. ఇటువంటి సమయంలోరష్యాను దర్శించటానికి ఇక పర్యాటకులు ఎలా వస్తారు. అదేవిధంగా ఉక్రెయిన్‌లో వైద్య విద్యను అభ్యసించటానికి విదేశీ విద్యార్థులు ఎలా వస్తారు? రెండు దేశాలు గణనీయ మైన ఆదాయాన్ని కోల్పోతున్నాయి. రష్యాలో పర్యాటకులు ఎవరూ అడుగు పెట్టడం లేదు. ఉక్రెన్ లోని మెడికల్ కళాశాలలో కూడా విదేశీ విద్యార్థులు లేరు. పోరు తగ్గి మాములు పరిస్థితులు వచ్చినా కొంత కాలం ఎవరూ ఆయా దేశాలలో అడుగు పెట్టరు. ఎందుకంటే పునర్నిర్మాణ పనులలో అవి నిమగ్నమై ఉంటాయి. విదేశీ ధనం రావాలి అంటే రెండుదేశాలు శాంతి వాతావరణం నెలకొల్పాలి. వీటి సయోధ్యకు అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏ విధమైన చర్యలు తీసుకుంటాడో, ఒక వేళ యుద్ధం ఆగితే అతని చొరవతోనే ఆగిపోవాలి. ఉక్రెన్ కు ఆయుధ సరఫరా ఇక అందించం, శాంతి కోసం ప్రయత్నం చేస్తాం అందుకు ఇతర దేశాలు కూడా కలసిరావాలి అని పిలుపు ఇవ్వవచ్చు. దీనికి భారత్ సంసిద్ధతవెలిబుస్తుంది. రష్యా కూడా యుద్ధాన్ని సమాప్తిచేసి దెబ్బతిన్న ఉక్రెన్‌కు ఆర్థిక సహకారం అందచేసి తన ఉదారతను చాటుకోవాలి. ఉక్రెన్ కూడా చేతనైనంత సహాయ, సహకారాలు రష్యాకు అందచేయాలి. రెండు దేశాలు చాలా వరకు తీవ్రంగా దెబ్బతిన్నాయి కాబట్టి, ఒకరికొకరు దాడి, ప్రతిదాడి చేసుకోకుండా దేశం ,పౌరులకోసం, ప్రగతి, అభివృద్ధి, శాంతి కోసం అడుగు ముందుకు వేయాలి. ●

# నిరుద్యోగుల ఆశలు తీరేనా?

శ్రవణ్ కుమార్

మన దేశంలో మిగితా రాష్ట్రాలు భౌగోళికంగా ఏర్పడితే, తెలంగాణ ఒక భావోద్వేగా రాష్ట్రం. కదిలిస్తే ఇక్కడ అమర వీరుల తల్లుల కన్నీళ్లు కన్పిస్తాయి. నీళ్లు, నిధుల కోసం నాయకులు కొట్లాడితే కొలువులే కొలమానంగా తొలి నుండి తుది తెలంగాణ ఉద్యమంలో కొట్లాడింది విద్యార్థులే. తెలంగాణ వస్తే కోరుకున్న కొలువు వస్తదని, గొప్పగా బతుకుతాం అని విద్యార్థులు తమ జీవితాలని లెక్కచేయకుండా, ప్రాణాలని పణంగా పెడితే ఆ త్యాగాల పునాదులపై తెలంగాణ పురుడుపోసుకున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తొలి ఫలితం విద్యార్థులకే దక్కాలి. అది వారిహక్కు కూడా. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగుల నిరాశనీ, అసంతృప్తినీ, ఆందోళనీ అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు పదేపదే మాది నిరుద్యోగుల ప్రభుత్వం అని, మా ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల బాధలు, సమస్యలు వినడానికి సిద్ధంగా ఉన్నదని ప్రకటించడం అంటే ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై సీరియస్‌గా ఉందనే విశ్వాసాన్ని నిరుద్యోగులకి కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తనమేనిఫెస్టోలో పెట్టిన 2లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండరు అనేది ఒక సంచలనం. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలని శరవేగంగా భర్తీచేసి కొత్త సంవత్సరంలో పకడ్బందిగా జాబ్ క్యాలెండరు అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు పడుతున్నాయి. టీజీపీఎస్సీ ఛైర్మన్ పదవీకాలం పూర్తి కాకముందే కొత్త ఛైర్మన్‌ని నియమించడం మంచి పరిణామం. కోచింగ్ సెంటర్ల దోపిడీ నుండి గ్రామీణ పేద విద్యార్థులకీ విముక్తి కల్పించి, తల్లిదండ్రులకి లక్షల రూపాయల కోచింగ్ ఫీజు భారం తగ్గించేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తాం అని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత జాబ్ క్యాలెండరు అమలుకు ముందే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లని ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత ఖరీదైనా కోచింగ్‌ని ఉచితంగా అందించడంతోపాటు వసతి సౌకర్యం కల్పించాలి. కమ్మటి మాటలతో కడుపు నింపుతున్నదని, కానీ కొలువులు ఇవ్వకుండా కాంగ్రెస్ నిరుద్యోగులని నిలువునా మోసం చేస్తున్నదని నిరుద్యోగులంతా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. సంవత్సరం తిరిగేలోపే ఇచ్చిన హామీలని నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగులని నమ్మించి మోసం చేసిందని నిరుద్యోగులంతా భగ్గుమంటున్నారు. కొలువుల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పైకోటి ఆశలు నిరుద్యోగులు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి అయ్యింది. రెండులక్షల ఉద్యోగాలు దేవుడెరుగు, 12వేల ఉద్యోగాలు ఇచ్చి 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రభుత్వం చెప్పుకుంది. ఇచ్చింది లేదు ఇచ్చేది లేదు అయినా నాయకులు పోటాపోటీగా కృతజ్ఞత సభలు ఎందుకు పెడుతున్నారో అర్థంకావడం లేదు. నిరుద్యోగులంటే నిరక్షరాస్యులు కాదు, చదువుకున్న వారిని కూడా సునాయసంగా మోసం చేస్తాం అంటే ఎలా? ఉద్యోగాల ఊసే లేదు. గౌరవ ముఖ్యమంత్రి పదేపదే చెప్తున్నా 55000 ఉద్యోగాల రికార్డు గురించి పరీక్ష రాసిన నిరుద్యోగులకి, పరీక్ష పట్టిన ప్రభుత్వానికి తెలుసు కానీ సామాన్య ప్రజలకి తెలియదు. ఇదే వాళ్ల బలం. పదేపదే రికార్డు స్థాయిలో ఉద్యోగాలని భర్తీ చేస్తున్నాం అని చెప్తూ ఇటు ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ, అటు జాబ్ క్యాలెండరు, 2లక్షల ఉద్యోగాలని తొక్కిపెడుతు



న్నారు. చివరికి అప్పులంటూ, వర్గీకరణ అంటూ కాలయాపన చేస్తున్నారని నిరుద్యోగులంతా ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఉద్యోగాల భర్తీవిషయంలో ఎస్సీ వర్గీకరణఅడ్డంకి కాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుచేస్తాం అంటూనే జాబ్ క్యాలెండరుని ఇటీవల విడుదల చేసింది. జాబ్ క్యాలెండరు అమలులో, ఉద్యోగాల భర్తీ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోరాని అడ్డంకి తెలంగాణలో ఎందుకు వస్తున్నది?. నిరుద్యోగులు ఎన్నో కలలు కన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలని, జాబ్ క్యాలెండరు ద్వారా భర్తీ చేస్తుందని అనుకున్నారు. అంతే కాని అప్పులతో నిరుద్యోగుల జీవితాలని ముడివేయడం నిజంగా బాధాకరం. ప్రస్తుతం ఉన్న అప్పులు గత ప్రభుత్వం చేసిన అప్పులే, అయినా అప్పటి ప్రభుత్వం మీద ఉద్యోగాలు భర్తీ చేయడంలేదు అని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలుపోరాడారు కదా, కొట్లాడారు కదా? అప్పుడు మీరు అప్పులతో ఉద్యోగాలని ఎందుకు ముడిపెట్టలేదు? మేనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల ఉద్యోగాలని భర్తీ చేయాలనీ నిరుద్యోగులంతా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సు పెంపు చేస్తున్నట్టు, ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఉద్యోగుల వయస్సు పెంపు ప్రతిపాదనలని సిద్ధం చేయాలనీస్వయంగా ముఖ్యమంత్రి ఆదేశించడంతో మళ్లీ నిరుద్యోగులలో తీవ్ర నిరాశ నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కొలువు వస్తదనీ అనుకున్న నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్టే, ప్రభుత్వం ఇచ్చిన హామీనీ నిరవేర్చకుండా రిటైర్మెంట్ వయస్సు పెంపు అనేది నిరుద్యోగుల కలలకి మరణ శాసనమే. యేండ్లకేండ్లు కుటుంబాలకి దూరంగా, అర్థ ఆకలితో, అగ్గిపెట్టే అంత సైజు గదిలో ఉంటూ, అప్పులు చేస్తూ పోటీ పరీక్షలకి ప్రాణం పెట్టి చదివే నిరుద్యోగులపై కోలుకోలేని విధంగా కాంగ్రెస్ చేస్తున్న మోసంపై పోరాటం చేయాలనీ నిరుద్యోగులంతా నిర్ణయం తీసుకున్నారు. కేవలం ఆర్థిక ఇబ్బందులు అనే కారణంతో ప్రభుత్వం రిటైర్ అయ్యే ఉద్యోగుల అన్ని రకాల బెనిఫిట్స్ చెల్లించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం ఇలా ప్రభుత్వమే నిరుద్యోగుల ఉద్యోగ కలలని సమాధి చేస్తదని ఊహించలే. పేదరికం కారణంగా తల్లిదండ్రులకి ఆర్థిక భారం కాకూడదనే కారణంతోట్యూషన్ చెప్పడమో, రోజంతా క్యాటరింగ్ వెళ్లడమో, కరపత్రాలు పంచడమో, రాపిడో, జొమాటో, స్విగ్గివంటి పనులు చేస్తూ దయానియా పరిస్థితిలో, బాధని భరిస్తూ, దుఃఖన్ని దిగమింగుతూ పోటీ పరీక్షలకి సన్నద్ధం అవుతున్నారు. ప్రభుత్వం నిరంకుషంగా ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు పెంచడంపై రానున్న రోజులలో ఈ సమస్యపై మరో తెలంగాణ తరహా ఉద్యమం చేయాలనే ఆలోచనలో నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకి ఇచ్చిన హామీని నెరవేర్చకుండా, ఇలా ఉద్యోగాల వయస్సు పెంచుకుంటూఉన్న ఉద్యోగాలని, జాబ్ క్యాలెండరు అమలు చేయకుండా ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని, అవసరమైతే త్వరలో ఢిల్లీలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఎలా మోసం చేసిందో ఢిల్లీ ఓటర్లకి వివరించాలని నిరుద్యోగులు నిర్ణయం తీసుకున్నారు. ప్రతిష్టాత్మకమైన గ్రూప్ 1 ఉద్యోగాలనీ ప్రభుత్వం ఏదోతప్పుడు జీవో 29 తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీల ఉద్యోగాలని లక్కోవాలనీ చూస్తున్నది. ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన జీవో 29తీసుకువచ్చిందని నిరుద్యోగులంత ప్రభుత్వంపై పోరాడారు. ఇ జీవో 29ప్రత్యేకత ఏమిటంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్స్ పాటించకుండా కేవలం మెరిట్‌కే ప్రాధాన్యతఇవ్వడంవల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వంటి బలహీన వర్గాల వారి కలలకి మరణశాసనం జీవో29. ఇప్పటికి జీవో 29 రాజ్యాంగ బద్ద మని హై కోర్ట్‌కానీ, ఏన్యాయస్థానం తెల్చాలే. కేవలం సాంకేతిక కారణంతో, కేసువేయడంలో జాప్యం అనే కారణంతో హై కోర్ట్ 29పై ఉన్నకేసులన్నింటిని కొట్టివేసింది. నిరుద్యో గమే లేని తెలంగాణకోసం ప్రభుత్వం కృషి చేయాలి. ఎప్పటికప్పుడు ఖాళీఅయ్యే ప్రతి ఉద్యోగాన్ని, భర్తీ అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలి. ●

# ప్రజావాక్కు



## ఏమిటీ హత్యలు, ఆత్మహత్యలు?

ఇవి కొత్త కాకపోయినా ఈ మధ్య మరీ ఎక్కువయ్యాయి. భార్య భర్తలు మస్పర్థలతో పవిత్ర వివాహ బంధానికి ఏమాత్రం విలువనివ్వక ఒకరినొకరు చంపుకుంటున్నారు. ఇక ప్రేమించలేదని, పెద్దలు ఒప్పుకోలేదని, పరువు హత్యలు. ఇలా బహురూపాలలో జీవితాలు నాశనమైపోతున్నాయి. పిల్లలు సెల్ ఫోన్లను వదలటం లేదు. మందలిస్తే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీరికి ఫోన్లను అలవాటు చెయ్యెద్దు మొర్రోఅనిమేధావులు పేపర్లలో టీవీలలో మొరపెట్టినా కన్నవారికి జ్ఞానోదయం కాకపోవటం మిక్కిలి విషాదకరం. ఇకపోతే కోల్‌కతాహాస్పిటల్ హత్యాచారం కేసులో నిందితుడు సంజయ్ రాయ్‌కు చనిపోయే వరకూ జీవిత ఖైదువిధించడం, అలాగే ప్రియుడికి కూల్ డ్రింక్‌లో విషం కలిపి హతమార్చిన యువతికి మరణ శిక్ష ఖరారు చేయడం చాలామంచిపని. హత్యలు, మానభంగాలు చేసిన వారికి సైబర్ క్రిమినల్స్‌కు మరణ దండనే సరియైన తీర్పు కాగలదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

మహిళా సాధికారతకావాలని అనుకుంటే మరింత ఊతం పొదుపుసంఘాలకు అందించడంఅవసరం. ఉపాధి హామీలోఒక వ్యక్తికి ఉన్నఅర్హత కలిగిన 100రోజుల పని పూర్తి చేయించడం ద్వారా ఉన్నతి కార్యక్రమం ద్వారా మరింత మంది మహిళలను వ్యాపార వేత్తలుగా సొంత వ్యాపారస్తులుగా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం సాధ్యం అవుతుంది. ఆహార రంగాలు, బట్టల పరిశ్రమ కుట్లు అల్లికలు వాతావరణం వేడెక్కకుండా చేపట్టేపేపర్ ప్లేట్ల పరిశ్రమలకు యజమానులుగా మహిళలు ఎదిగే అవకాశము ఉంది. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్ లాంటిరాష్ట్రాలు నేత పరిశ్రమ హబ్‌లుగా తీర్చిదిద్దే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

## ప్రమాదకరం

ఈమధ్య కొందరు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డుదాటుతున్న పాదచారులని ఢీ కొడుతూవారి ప్రాణాలు పోవడానికి, అంగవైకల్యానికి కారణమవుతున్నారు. అంతేకాదు రాంగ్‌రూట్లో వెళుతూ ఇతర వాహనదారులని ఇబ్బందిపెడుతున్నారు. ప్రమాదాలకుకారకులవుతున్నారు.

-ఎం.సాగర్, నల్గొండ

## నకిలీ డాక్టరేట్లు

విద్యార్థులు ఏళ్ల తరబడి రాత్రింబవళ్లు చదివి డాక్టరేట్ పట్టా తీసుకుంటుంటే, వివిధవిభాగాల్లో ప్రముఖులు, పలు రంగాల్లో అత్యున్నత సేవలుఅందించిన వారికిగుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ప్రదానం చెస్తున్నాయి. పలుయూనివర్సిటీలు అయితే అలాంటి గౌరవడాక్టరేట్ల విశిష్టమైనపట్టాకు విలువ లేకుండా చేస్తున్నారు. కొందరు ప్రబుద్ధులు నకిలీ యూనివర్సిటీలను పెట్టి, డబ్బులు తీసుకొని గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేస్తున్నారు. అత్యంత గౌరవప్రదమైన డాక్టరేట్లను సంతలో కూరగాయలను అమ్మినట్టు అమ్ముతున్నారు. దేశంలో కొందరు నకిలీ యూనివర్సిటీల నిర్వాహకులు సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకొని, ఏజెంట్ల ద్వారా ప్రచారం చేసుకుని ఫేక్ డాక్టరేట్లను యధేచ్ఛగా విక్రయిస్తునాయన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఈ నకిలీ దందా జోరుగా సాగుతున్నా ప్రభుత్వ పరంగా నియంత్రణా చర్యలు చేపట్టడం దురదృష్టకరం. ఇటువంటి నకిలీ డాక్టరేట్లతో కొందరు యునివర్సిటీలలో అధిక వేతనాలకు ఉద్యోగాలు కూడా పొందుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## సిబ్బందిని నియమించాలి

దేశవ్యాప్తంగా పులుల అభ్యరణ్యాలనిర్వహణకు దేశవ్యాప్త విధానం ఉండాలని సుప్రీంకోర్టు సూచించడం ఎంతో అవసరం, విలువైనది. ఏపిలో కొన్ని జిల్లాల్లో పులి ప్రయాణికులకు ఎదురుపడిన భయానక స్థితికి ప్రభుత్వ యంత్రాంగం సవాలుగా తీసుకొని చర్యలు చేశారు. ఇచ్చట ఇతర శాఖల సమన్వయం కోసం దేశవ్యాప్త విధానం రాష్ట్రాలకు ఎంతో మార్గదర్శకం. దీని అమలు కొంత భయాన్ని నివారిస్తుంది. సిబ్బంది అందుబాటు కూడా ముఖ్యం.

-బొల్లోజు మెఘనాథం, విశాఖపట్నం

## పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి!

పిల్లలు చెడు అలవాట్లకు బానిసలవడానికి ముఖ్య కారణం గారాబమే! పిల్లలను గారాబంగానే పెంచాలి, కాని అది హద్దుమీరినట్లయితే కొంప మునుగుతుంది చిన్నతనంలోనే పిల్లలు చేసే తప్పులను వెంటనే సరిదిద్దాలి. పసిపిల్లలు వాళ్లకేం తెలుసు అని అశ్రద్ధ చేస్తే, అవే క్రమంగా పెద్దవై వారి జీవిత పతనానికి కారణం అవుతాయి. తల్లిదండ్రులు కాస్త తీరిక చేసుకొని రోజుకు కనీసం ఒక గంటసేపయినా పిల్లల వద్ద కూర్చుని చదివించాలి.

- కె. నాగేంద్ర, హైదరాబాద్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జన్మతః పౌరసత్వం రద్దుపై
# 22 రాష్ట్రాలు న్యాయపోరాటం



## తొలి అడుగులోనే వివాదాస్పదంగా ట్రంప్ నిర్ణయాలు

**వాషింగ్టన్ డిసి, జనవరి 22:** వివాదాలతో సవారీచేయడం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అలవాటుగా మారిపోయింది తన తొలివిడత అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో అనుసరించిన దూకుడు కూడా ఏమాత్రం తగ్గ లేదు. ఆయన ప్రమాణస్వీకారంచేసిన తర్వాత చేసిన తొలి సంతకాలు ఇపుడు ఆయనకు వివాదాలు తెచ్చిపెడుతున్నాయి. తాజాగా అమెరికా రాజ్యాంగం 14వ అధికరణం కింద ప్రవేశపెట్టిన జన్మతఃపౌరసత్వ హక్కు చట్టాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించి అందుకు సంబంధిం చిన కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకంచేసారు. శతాబ్దానికి పైగా అమలులో ఉన్న ఈ చట్టాన్ని రద్దుచేయడం వల్ల అమెరికాలో పుట్టిన పిల్లలకు ఇపుడు పౌరసత్వం లభించే అవకాశాలు లేకుండా పోతున్నాయి. వీటిపై ఇపుడు డెమొక్రాట్ల ఆధ్వ ర్యంలోని 22 రాష్ట్రాలు ఉద్యమిస్తున్నాయి. న్యాయపరంగా పోరాటానికి దిగుతున్నాయి. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్, వలస వాదుల సంఘాలు, తల్లులు కాబోతున్నవారు ట్రంప్ సంతకం చేసిన వెనువెంటనే కోర్టుల్లో పోరాటానికి పిటిషన్లు దాఖలుచేసారు. 22 డెమొక్రాట్ల అధీనంలోని రాష్ట్రాలతోపాటు కొలం బియా జిల్లా, శాన్‌ఫ్రాన్సిస్కో నగరానికి చెందిన వారు బోస్టన్, సియాటెల్‌కోర్టుల్లో దావాలు వేసారు.

అధ్యక్షుడు తనఅధికారాలు, పరిధినిమించి వ్యవ హరించారని, అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘిం చారని, అమెరికా గడ్డపై జన్మించినవారికి పౌర సత్వం మంజూరు అనేది దానంతటదే వస్తుందని అయితే ట్రంప్ ఉత్తర్వుకారణంగా ఇపుడు అన్నీ నిలిచిపోయేప్రమాదం ఉందని ప్రవాసభారతీయు లందరూ కలిసి మరో దావావేసారు. ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేకుండా సుమారు 1.50 లక్షలమంది ఏటా అమెరికాలో జన్మిస్తున్న వారికి ఇపుడు పౌరసత్వం లేకుండాపోయే ప్రమాదం ఏర్పడుతుందని మసాచుసెట్స్ అటార్నిజనరల్ ఆండ్రియా జాయ్ కాంప్‌బెల్ అన్నారు. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ ఆధారంగా 1868 నుంచి కూడా ఎవరు అమెరికాలో జన్మించినా వారికి ఆదేశ పౌరసత్వం లభిస్తుంది. ఇమ్మిగ్రేషన్ నేషనాలిటీ చట్టం 1952 ప్రకారం ఈ పౌరసత్వం మంజూరవు తుంది. 1868లోనే అమెరికా 14వ సవరణను ధృవీకరించారు. నాలుగేళ్ల అమెరికా సివిల్‌వార్ తర్వాత సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకటిస్తూ ఆఫ్రికన్ అమెరికన్లకు పౌరసత్వ హక్కులేదన్నారు. ఆఫ్రికన్ అమెరికన్లకున్న ప్రాథమిక హక్కులు హరించవేసేవిధంగా ఈనిర్ణయం ఉందని అప్పట్లో అమలుచేయలేదు. బానిసలుగా వచ్చిన వారు అమెరికా పౌరులు కాలేరని అందువల్ల ఫెడరల్‌ప్రభుత్వంనుంచి వారికి రక్షణ లభించదని సుప్రీంకోర్టు డ్రెడ్ స్కాట్ వర్సెస్ సాన్‌ఫోర్డ్ కేసులో పౌరసత్వం మంజూరును తిరస్కరిం చింది. ఇపుడు ట్రంప్ ద్వారా ఈ వివాదాన్ని మళ్లీ రాజేసినట్లయింది. తండ్రి అమెరికన్ పౌరుడు కాకపోయి ఆతని భార్య అంటే జన్మిం చిన బిడ్డతల్లి అక్రమంగా అమెరికాలో ఉంటూ ప్రసవించినప్పటికీ ఆబిడ్డకు పౌరసత్వం మంజూరు కాదని ట్రంప్ ఉత్తర్వులు చెపుతు న్నాయి. తాత్కాలికంగా చట్టబద్ధంగా తల్లి అమెరికాలో ఉన్నా, విద్యార్థి, టూరిస్టు వీసాలపై ఉన్నవారు, తండ్రి అమెరికా పౌరుడు కాకపోయినా లేదా శాశ్వత నివాసి కాకపోయినా వారిపిల్లలకు పౌరసత్వం వర్తించదు. ఇప్పటి కిప్పుడు లెక్కలుచూస్తే అమెరికాలో 11 మిలి యన్ల వరకూ అక్రమ వలసదారులున్నారు. గతేడాది జనవరినాటికి ఉన్న ఈ గణాంకాలు ఇపుడు 14 మిలియన్లకు పెరిగే అవకాశం ఉంది. వారి అమెరికాలోపుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం ఇచ్చే అవకాశం ఇవ్వాలి. ఇపుడు ట్రంప్ ఉత్తర్వులప్రకారం అయితే వారికి మెడికెయిడ్ ఆరోగ్య బీమాకూడా వర్తించదు. వారు పెద్దవారయి చట్టబద్ధంగా ఓటింగ్‌లో పాల్గొనడం, ఉద్యోగాలుచేస్తుంటే వారికి పౌరసత్వం ఇవ్వమంటే ఎలా అని రాష్ట్రాలు ఇపుడు కోర్టుల్లో వాదనలు వినిపిస్తున్నాయి. ఆయనకు నచ్చింది ఆయనకు చేసుకుపోతున్నా చివరకు కోర్టులు నిర్ణయిస్తాయని ఆయన సొంతంగా ఏదీ నిర్ణయించడానికి లేదని ట్రంప్ నిర్ణయం లక్షలాదిమందికి నచ్చలేదని అన్నారు. ఇపుడు చట్టరూపంలోకి రావాలంటే ప్రతినిధుల సభలో మూడింట రెండొంతుల మెజార్టీ అవ సరం అవుతుంది. సెనేట్‌లో రిపబ్లికన్లకు 53 మంది ఉన్నారు. 220 మంది ప్రతినిదులసభలో ఉంటే గ్రాండ్‌ఓల్డ్‌పార్టీకి ఇక మెజార్టీపరంగా ఢోకాలేదని అందుకే ట్రంప్ దూకుడుగా వ్యవహ రించినట్లు తెలుస్తోంది. ఇపుడు మసాచుసెట్స్, న్యూహ్యాంప్‌షైర్‌లలో నాలుగు కేసులు నమో దయ్యాయి. నాలుగు రాష్ట్రాలు అయితే వాషిం గ్టన్‌లో వేరవేరు కేసులు దాఖలుచేసారు. ఐదో లాసూట్ మేరిలాండ్ ఫెడరల్‌కోర్టులో దాఖలు చేసారు. గర్భిణీలబృందం ఈ కేసును దాఖలు చేసింది. అయితే ఇప్పటికిప్పుడు తాత్కాలిక ఉపశమనం వీరికి లభించవచ్చన్న భావన వ్యక్తం అవుతోంది. ప్రకృతి వైపరీత్యాలున్న దేశాలు, సాయుధ విప్లవాలున్న దేశాలు, అత్యంత తీవ్రస్థాయి సంఘటనలు చోటుచేసుకున్న దేశా లకు కొంత ఉపశమనం లభించవచ్చన్న అంచనా లున్నాయి. మొత్తం 17 దేశాలకు సంబంధించి పదిలక్షలమంది ప్రజలకు ఈ బర్త్‌రైట్ సిటిజన్ షిప్ సమస్యాత్మకం కానున్నదనే చెప్పాలి. ఈ దావాలతోపాటు నేషనల్ ట్రెజరీ ఉద్యోగుల సంఘం కూడా ప్రత్యేక లాసూట్ దాఖలు చేసింది. 37 ఏజెన్సీలకు ఈ ఏజెన్సీ ప్రాతినిధ్యం వహిస్తోంది.



## మణిపూర్ బీరేన్‌సింగ్ సర్కార్‌కు జెడియు మద్దతు ఉపసంహరణ

### ఏకైక జెడియు ఎమ్మెల్యే ఇపుడు ప్రతిపక్షంలోకి...

**ఇంఫాల్, జనవరి 22:** బీహార్ సిఎం నితీష్ కుమార్ ఆధ్వర్యంలోని జెడియు ఈశాన్యరాష్ట్రం మణిపూర్‌లోని బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటిం చారు. ఆపార్టీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే ఇపుడు ప్రతిపక్ష బెంచ్‌ల్లో కూర్చుంటున్నారు. మణిపూర్‌ప్రభుత్వ స్థిరత్వంపై ఈ ప్రభావం మచ్చుకయినా ఉండకపోయినా ఓపక్క బీహార్‌లో కీలక మిత్రపక్షంగా కొనసాగుతూ మణిపూర్‌లో ప్రతిపక్షంగా మారడాన్ని ఎవ్వరూ కూడా ఊహించని విషయంగా చెపుతున్నారు. కోన్రాడ్ సంగ్మా ఆధ్వర్యంలోని నేషనల్‌పీపుల్స్ పార్టీ కూడా మణిపూర్‌లో బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు ఆరుస్థానాలు గెలిచింది. ఎన్నికల తర్వాత కొన్ని నెలలకే ఐదుగురు ఎమ్మెల్యేలు బిజెపికి వెళ్లిపోయారు. దీనితో అధికారపార్టీ నంబర్లు మెజార్టీకి అనుగుణంగా మారాయి. ప్రస్తుతం బిజెపికి అసెంబ్లీలో 37 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. 60 మంది సభ్యులున్న అసెంబ్లీలో నాగా పీపుల్స్ ఫ్రంట్ ఐదుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్రులు మద్దతివ్వడంతో ఇపుడు మెజార్టీ తగ్గుతుందన్న ప్రశ్న ఉదయించదు. బీరేన్‌సింగ్ జెడియు బీహార్ యూనిట్‌ను రన్‌చేస్తున్నారు. గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు ఆయన లేఖరాసారు. 2022లో జరిగిన ఎనినకల్లో మణిపూర్‌లో ఎన్నికలు జరిగాయి. జనతాదళ్ యునైటెడ్ నుంచి గెలిచిన ఆరుగురు అభ్యర్థులు వెనక్కి వచ్చేసారు. కొన్ని నెలల తర్వాత ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపికి పార్టీ ఫిరాయించారు.

స్పీకర్ ట్రిబ్యునల్‌లో ఈ అంశం పెండింగ్‌లో ఉంది. ఇండియా కూటమిలో జెడియు భాగ స్వామి అయిన తర్వాత బిజెపి ఆధ్వర్యంలోని ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించింది. ఇపుడు ఏకైక జెడియు ఎమ్మెల్యేకు సీటింగ్ కూడా మార్చారు. మహ్మద్ అబ్దుల్ నసీర్‌కు విపక్ష బెంచ్‌ల్లో స్థానం కల్పించారు. నితీష్ కుమార్ ఆధ్వర్యంలోని జెడియు ఈ ఏడాది ఎన్నికల్లో 12 స్థానాలు గెలిచింది. బిజెపి మెజార్టీ మార్కు చేరేందుకువీలుగా మిత్రపక్షాలకు సైతం సీట్లు లభించాయి.

బిజెపి, జెడియులు బీహార్‌లో మిత్ర పక్షంగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలు ఈఏడాదే జర గాల్సి ఉంది. జెడియు అధ్యక్షుడు బీహార్‌సీఎం నితీష్‌కుమార్ రాజకీయంగా ఎత్తుపల్లాలను చవిచూసిన వ్యక్తికావడంతో తిరిగి ఎన్డీయే కూటమిలోకి వచ్చేసారు.

## ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బందికి లేఆఫ్‌లు!

### మెమో జారీ చేసిన ట్రంప్ కార్యవర్గం

**వాషింగ్టన్, జనవరి 22:** అగ్రరాజ్యానికి రెండో సారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ఇప్పటికే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ డజన్ల కొద్దీ కార్యనిర్వాహక ఆదేశా లను జారీ చేశారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరికీ లేఆఫ్‌లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వారంద రినీ సెలవులో ఉంచాలని ఆదేశిస్తూ ట్రంప్ కార్యవర్గం ఓ మెమో జారీ చేసింది. అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యా లయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరినీ వేతనంతో కూడిన సెలవుపై పంపించా లని సంబంధితఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగాతొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దీంతో పాటు డిఇఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ విభాగాలు చేసు కున్న ఒప్పందాలనుకూడా రద్దు చేయాలని ఆదే శించారు. ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను తొలగిం చారు.

వచ్చే శుక్రవారం నాటికి వీరికి లేఆఫ్‌లు ఇచ్చి ఫెడరల్ సిబ్బంది సంఖ్యలో కోత విధించాలని ట్రంప్ సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాలకోతపై నూతనఅధ్యక్షుడి యంత్రాంగం నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. అయితే తాజా నిర్ణయం ఎంతమందిపై ప్రభావం చూప నుందనేది ఇంకా స్పష్టం కాలేదు.



## ఓటమి తప్పదని తెలిసే ఆప్ రోజుకో హామీ

### ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, జనవరి 22:** దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న కొద్దీ ప్రచారం ఊపందుకుంది. బిజెపి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాల్గొని ఆమ్ ఆద్మీపార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసారు. ఢిల్లీలో ఆప్‌కు ఓటమి తప్పదని, అది తెలిసేరోజుకో హామీ ఇస్తోందని, ఆపార్టీ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని, దీనిపై అధి కార పార్టీని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఆప్‌మోసాలకు శీష్‌మహల్ ఒక ఉదాహరణ అని ఢిల్లీ ఎన్నికల్లో కార్యకర్తలవల్లే బిజెపికి విజయం దక్కుతుందన్నారు. పోలింగ్‌కేంద్రంలో 50 శాతం ఓట్లు బిజెపికేపడేలా కార్యకర్తలు ప్రచారం చేయాలని మోడీ సూచించారు. ఎన్నికలకు గడువు సమీపిస్తున్న కొద్దీ ఢిల్లీలో ప్రచారం హోరెత్తుతోంది. ఈసారి ఎలాగైనా రాష్ట్ర అధికారం చేపట్టాలని పట్టుదలతో ఉన్న బిజెపి అడుగడుగునా ఆప్ పై అవినీతి ఆరోపణలు, మద్యం పాలసీ, నేతల అరెస్టులను ప్రస్తావి స్తోంది. ప్రధానంగా ఇపుడు శీష్‌మహల్ అంటూ కేజ్రీవాల్ అద్దాలమేడ నిర్మించుకున్నారంటూ ప్రధాని తనదైనశైలిలో ఆరోపణలుచేస్తూ దూసుకుపోతున్నారు. ఆప్‌కూడా అందుకు తక్కువేమీ కాదన్నట్లుగా ఓపక్క లేఖాస్త్రాలు సంధిస్తూ, బిజెపిని ఇరుకున పెట్టేప్రశ్నలు సంధిస్తోంది.

## తుర్కియే ప్రమాదంలో 76కు పెరిగిన మృతుల సంఖ్య



**అంకారా, జనవరి 22:** వాయవ్య తుర్కియేలోని ప్రముఖ స్కీ రిసార్టుహోటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతులసంఖ్య పెరిగింది. ఇప్పట వరకూ 76 మందిచనిపోయినట్లు అధికారికంగా ప్రకటించారు. మరో 51 మంది తీవ్రంగా గాయ పడి ఆసుపత్రుల్లో చికిత్సలుపొందుతున్నారు. బోలు ప్రావిన్స్‌లోని కర్తాల్కాయ రిసార్టులోని 12 అంతస్తుల గ్రాండ్ కర్తాల్ హోటల్ రెస్టా రెంట్‌లో తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన సమయంలో 234 మంది హోటల్‌లో ఉన్నట్లు అంచనా. ఆదేశ అంతర్గత మంత్రి ఆలీ యెర్లికాయ మాట్లాడుతూ కర్తాల్‌కాయలోని 12 అంతస్తుల హోటల్‌లో తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగిందని రిసార్టుగదుల్లోని తెరలను ఉపయోగించి కిందకు దిగేందుకు యత్నించారని అదికారులు తెలిపారు.

## కోటలో మరో ఇద్దరు జెఇఇ విద్యార్థుల ఆత్మహత్య

**జైపూర్, జనవరి 22:** రాష్ట్రంలోని కోటలో కోచింగ్‌కు వస్తున్న అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. ఈనెలలోనే మొత్తంగా ఆరుగురు ఆత్మహత్యలపాలయ్యారు. అస్సాంకు చెందిన నాగాంవ్‌కు చెందిన పరాగ్ అనే విద్యార్థి విద్యార్థి బుధవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆతడు నివసిస్తున్న మహావీర్‌నగర్ ప్రాంతంలోని ఆతని ఇంట్లోనే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఇపుడు ఆత్మహత్యలకు కోట హబ్‌గా మారడంతోపాటు చెడ్డపేరు వస్తోందని విద్యాసంస్థలు కూడా కలవరపాటుకు గురవుతున్నాయి. వర్సిటీ ప్రవేశపరీక్షలు, పోటీపరీక్షల్లో తమ సత్తాను నిరూపించుకునేం దుకుగాను విద్యార్థులు ఎక్కువగా రాజస్థాన్‌లోని కోటకు వస్తున్నారు. పరాగ్ ఉదంతానికి కొన్ని గంటలముందే ఆఫ్సాషేక్ అనే యువతి కూడా




హాస్టల్‌రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందింది. ఆమె గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన షేక్ వైద్యకళాశాలలో ప్రవేశం కోసం నీట్ పరీక్షకు సిద్ధం అవుతోంది. ఈ మృతదేహాలను పోస్టుమార్టం కోసం పంపించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. ఈనెలలోనే 19 ఏళ్ల నీరజ్ ఐఐటి జెఇఇకోసం చదువుకుంటున్న యువకుడు 7వ తేదీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఆ తర్వాత 24 గంటలకే 20 ఏళ్ల అభిషేక్ అనే జెఇఇ విద్యార్థి మరణించాడు. ఇక ఈనెల 16వ తేదీ 18 ఏళ్ల అభిజిత్ జెఇఇకోసం శిక్షణకు వచ్చి ఆత్మహత్యకుపాల్పడ్డాడు. 24 గంటలు గడిచిన వెంటనే మనన్‌శర్మ అనే యువకుడు జెఇఇకోసమే వచ్చి ఆత్మహత్యచేసుకున్నాడు. పరీక్షలకు నాలుగురోజులకు ముందే జెఇఇ అభ్యర్థి ఒకరు ఆత్మహత్యచేసుకున్నాడు. గత ఏడాది 17 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోగా మొత్తం 38 కేసులునమోదయితే వాటిలో 23 కేసులు ఆత్మ హత్యలుగా పోలీసులు నిర్ధారించారు. గత ఏడాది ఈ ఆత్మహత్యలు పెరుగుతున్న క్రమంలో విద్యార్థుల సంఖ్య తగ్గినప్పటికీ కోచింగ్ సంస్థ లకు రూ.3500 కోట్లు ఆదాయం లభించింది.

## ఆర్జీకర్ ఘటనలో దోషికి మరణశిక్ష విధించాలి



### హైకోర్టును ఆశ్రయించిన బెంగాల్ సర్కార్

### దోషి, సిబిఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాతే పిటిషన్‌ను స్వీకరిస్తామన్న కోర్టు

**కోల్‌కత్తా, జనవరి 22:** ఆర్జీకర్ ఘటనలో దోషి సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష విధించాలంటూ బెంగాల్ సర్కార్ కలకత్తా హైకోర్టును ఆశ్రయిం చిన విషయం తెలిసిందే. అందరి వాదనలు విన్న తర్వాతే ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను పరిగణనలోకి తీసుకుంటామని న్యాయస్థానం తెలిపింది. దోషి సంజయ్‌రాయ్, సిబిఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాత ఆ పిటిషన్‌ను స్వీకరిస్తామని స్పష్టం చేసింది. ఈ కేసుపై విచారణ జరుపుతా మని తెలిపింది. కాగా ఈ కేసులో నిందితుడికి సియాల్దా కోర్టు విధించిన శిక్ష సరిపోదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయడాన్ని సిబిఐ వ్యతిరేకించింది.

కేసును విచారించిన సంస్థగా శిక్ష విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు తమకు మాత్రమే ఉందని ఇందులో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి లేదని పేర్కొంది. గతేడాది ఆగస్టు 9 రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన కేసుపై ఇటీవల విచారణ జరిపిన కోల్‌కతాలోని సియాల్దా కోర్టు నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు విధించింది. అలాగే బాధిత కుటుం బానికి రూ.17 లక్షల పరిహారం చెల్లించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.


ఈ ఘటన అరుదైన కేసు కేటగిరీలోకి రాదని వ్యాఖ్యానించింది. మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని వివరించింది. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దోషికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సర్కార్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.

## కుంభమేళాలో మహాప్రసాదాన్ని వడ్డించిన రాజ్యసభ ఎంపి సుధామూర్తి!

**ప్రయాగ్‌రాజ్, జనవరి 22:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళాను సందర్శించుకున్నారు ప్రముఖ వితరణశీలి, రాజ్యసభ ఎంపి సుధామూర్తి. మూడు రోజుల పర్యటన నిమిత్తం ప్రయాగ్‌రాజ్ చేరుకున్న ఆమె పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. స్థానిక ఇస్కాన్ క్యాంప్‌ను సందర్శించి భక్తులకు స్వయంగా మహాప్రసా దాన్ని వడ్డించారు. తొలుత ఇస్కాన్ కిచెన్‌కు వెళ్లిన ఎంపి అక్కడి వలంటీర్లతో కొంతసేపు ముచ్చటించారు. మెషిన్లతో భోజన తయారీని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కౌంటర్ వద్ద నిలబడి కుంభమేళాకు వచ్చిన భక్తులకు చపాతీ, భోజనం వడ్డించారు. ఈ మహా కుంభమేళాను ఆమె 'తీర్థరాజ్'గా అభివర్ణించారు. తన పూర్వీకు లకు తర్పణం వదిలేందుకు ఇక్కడకు వచ్చానని చెప్పారు. మహాకుంభమేళాలో ప్రముఖ ఆధ్యా త్మిక సేవాసంస్థ ఇస్కాన్, అదానీ గ్రూప్‌తో కలిసి నిత్యం లక్షమంది భక్తులకు భోజనాలు సమకూ రుస్తోంది. తమ శిబిరాల్లో ఈ భోజనాలు వండి ప్రయాగ్‌రాజ్‌లోని కేంద్రాలకు చేరవేస్తోంది. ఆహారం పంపిణీకి అదానీ గ్రూప్ వంద వాహ నాలు, వలంటీర్లనుసమకూర్చింది. దీంతో పాటు గీతా ప్రెస్‌తో కలిసి కుంభమేళాకు వచ్చిన భక్తులకు ఆర్తి సంగ్రహ పుస్తకాలను ఉచితంగా అందిస్తోంది. అదానీగ్రూప్ ఛైర్మన్ గౌతమ్ ఆదానీ కూడా తన కుటుంబంలో కలిసి ఇస్కాన్ శిబిరాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఇక్కడ భోజన తయారీలో వారు పాలుపంచు కున్నారు. యాత్రికులకు స్వయంగా వడ్డించారు..

## ఆరోగ్యశాఖలో 'ఆప్' రూ. 382 కోట్ల అవినీతి: అజయ్ మాకెన్

**న్యూఢిల్లీ, జనవరి 22:** దేశరాజధానిలోని ఆమ్ ఆద్మీ పార్టీ సర్కార్‌పై కాంగ్రెస్ విరుచుకుపడింది. ఆరోగ్యశాఖలో ఆప్ సర్కార్ రూ.382 కోట్ల అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ లీకైన నివేదికలోని వ్యత్యాసాలను పేర్కొంటూ ఆప్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిం దంటూ 14 కాగ్ నివేదికలు చూపుతున్నాయని తెలిపారు. అవినీతిపై పోరాటం చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారని దుయ్యబట్టారు. ఢిల్లీ మద్యం పాలసీ కారణంగా ప్రభుత్వానికి రూ.2,026 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాగ్ నివేదిక పేర్కొందని అన్నారు. ఆప్ నేతలు తమ అక్ర మాలు ఎక్కడ బయటపడతాయోఅని అసెంబ్లీలో నివేదికలను ప్రవేశపెట్టకుండా నిలిపివేస్తున్నారని ఆరోపించారు. కొవిడ్ మహమ్మారి సమయంలో కేంద్రం మంజూరు చేసిన నిధులలో 56 శాతం నిధులను ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి వినియోగించుకోవడంలో ఆప్ ప్రభుత్వం విఫల మైందని అన్నారు. ఆసుపత్రుల్లో రోగుల కోసం పడకలను పెంచడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఆసుపత్రుల్లో పడ కలు, ఇతర సౌకర్యాలను కాగ్ తనిఖీ చేసిందని, సిబ్బంది కొరత కారణంగా ఉన్నట్లు గుర్తించిందని అన్నారు.



## ట్రంప్ వ్యాఖ్యలకు పనామా అధ్యక్షుడు ఘాటుగా కౌంటర్

**దావోస్, జనవరి 22:** పనామా కాలువ తమదే నంటూ గత కొన్నిరోజులుగా వ్యాఖ్యలుచేస్తున్న డొనాల్డ్‌ట్రంప్ ఇటీవల తన ప్రమాణస్వీకారం సమయంలోనూ ప్రస్తావించారు. ఆ కాలువను తప్పకుండా వెనక్కి తీసుకుంటామని ఘంటా పథంగా చెప్పారు. దీనిపై పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ మిలినో తీవ్రంగా స్పందించారు. ఈ కాలువను అమెరికా తమకేం బహుమతిగా ఇవ్వ లేదని ఘాటుగా అన్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ములినో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పనామాకాలువపై ట్రంప్ చెప్పిన ప్రతిమాటను కూడా మేం తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామని, ఎందుకంటే అదంతా నిజం కాదని, ఆకాలువ అమెరికానుంచి మాకు బహుమతి గానో, రాయితీగానో వచ్చింది కాదని, ఆ కాలువ మాదేనని మాకు మాత్రమే సొంతం అని చెప్పారు. ప్రమాణస్వీకారంలో ట్రంప్ మాట్లా డుతూ పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోందని మేం దాన్ని చైనాకు ఇవ్వలేదని పనామాకు ఇచ్చామని ఇపుడు దాన్ని వెనక్కి తీసుకుంటామని అన్నారు. ఈ వ్యాఖ్యలపైనే ములినో స్పందించారు. అంతేకాకుండా ఈ కాలువ విషయంలో చైనా ఎలాంటిజోక్యంలేదని ఆయన స్పష్టంచేసారు. పనామా ప్రజలు ఇలాంటిప్రకటనలతో తప్పుదారి పట్టించలేదర న్నారు. పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాలమధ్య జరిగిన ఒప్పందంమేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే అమెరికా వాణిజ్య, నావికాదళ నైకలనుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలుచేస్తోందని వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఆ కాలువను వెనక్కి తీసేసుకుంటామని హెచ్చరించారు. దీనితో రెండుదేశాల మధ్య వివాదం రాజుకుంది.

## ఆటోడ్రైవర్‌ను ఆప్యాయంగా హత్తుకున్న సైఫ్ అలీఖాన్

**ముంబయి, జనవరి 22:** తన ప్రాణాలను కాపాడిన ఆటోడ్రైవర్‌ను బాలివుడ్ నటుడు తన నివాసానికి పిలిపించుకుని ఆతడిని ఆప్యాయంగా గుండెలకు హత్తుకుని తన ప్రాణాలు కాపాడావని కృతజ్ఞతలు చెప్పారు. ఆటోడ్రైవర్ భజన్‌సింగ్ రాణా దాడిజరిగినరోజు ఆటోతో పోతుండగా ఒక మహిళ బిగ్గరగా అరుస్తూ రోకోరోకో అంటూ వచ్చిం దని, వెంటనే తాను అక్కడ రక్తంతో తడిసిన ఒక వ్యక్తిని చూసానని వెంటనే ఆటోలో ఎక్కించుకుని అక్కడికి సమీపంలోనే ఉన్న లీలావతి ఆసుపత్రికి తీసుకుని వెళ్లినట్లు చెప్పారు. అంతకుముందు ఆసుపత్రిలోనే నటుడు రాణాను లీలావతి ఆసుపత్రిలో కలిసి ఆతడికి కృతజ్ఞు తెలిపారు. సైఫ్ ఆలీఖాన్ రాణా పక్కనే నిలుచుని చిరునవ్వుతో ఫోటోలకు పోజులిచ్చారు.

ఇదిలాఉంటే సకాలంలో స్పందించి ముఖ్యమైన వ్యక్తులు, ఒక సెలబ్రిటీ నటుడికి సకాలంలో చికిత్స అందేవిధంగా స్పందించినందుకుగాను ముంబయిలోని ఒక ప్రైవేటు సంస్థ ఆటో డ్రైవర్‌కు 11 వేల రూపాయల నగదు బహుమతి నిచ్చింది. అంతేకాకుండా భజన్‌సింగ్‌ను దుశ్శా లువతో సత్కరించింది. తనకు మధ్యాహ్నం 3.30 గంటలకు టైమ్ ఇచ్చారని, తాను అక్కడికి వెళ్లేసరికి 4-5 నిమి షాలుగడిచాక లోనికివెళ్లానని, ఆయన కుటుంబం మొత్తం తనను పలకరించారని, అందరూ తనను ఎంతో గౌరవంగా చూసారని అన్నారు.

# అనంతపురంలో భారీ చోరీ

## - కోట్లు విలువచేసే బంగారు నగలు అపహరణ - 25 లక్షలు మాయం

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరం శివారులో సవేరా ఆసుపత్రి వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న రాజహంస విల్లాస్‌లో బుధవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలియవచ్చింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డి ఇంట్లో కోట్ల విలువైన బంగారు నగలు అపహరణ కావడం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు డాకు మహారాజ్ సినిమా సక్సెస్ మీట్ జరుగుతుండగా మరోవైపు చోరీ సంఘటన చర్చనీయాంశమైంది. రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డి తన కూతురు వివాహం కోసం దాచి ఉంచిన నగలు, నగదు చోరీ అయినట్లు సమాచారం. కోట్ల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు, 25 లక్షల రూపాయల నగదు చోరీ అయినట్లు తెలిసింది.

సిసి కెమెరాలో రికార్డైన దుండగుల కదలికలు ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటనపై జిల్లా పోలీస్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ఆర్‌పిఎఫ్ దళం నిర్వహించిన మారథాన్ ర్యాలీని ప్రారంభిస్తున్న డిఆర్‌ఎం సిఎస్ గుప్తా

# నేతాజీ జయంతి సందర్భంగా మారథాన్ ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్‌పిఎఫ్

**గుంతకల్లు రైల్వే,జనవరి 22,ప్రభాతవార్త** ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్పూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. భారత జాతీయ సైన్యాధిపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించుకుని స్థానిక డిఆర్ఎం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రక్షక దళం ఆర్‌పిఎఫ్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ టి మురళీక్రిష్ణ ఆద్వర్యంలో జరిగే మారథాన్ ర్యాలీని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ నేతాజీ తన జీవితాంతం యువత ఎప్పుడూ అధైర్య పడకుండ,ధైర్య సాహసాలతో దృఢసంకల్పంతో ఉండాలని కాంక్షించేవారని ఆయన స్పూర్తి_ని నేటితరం యువతలో తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో శౌర్య దినోత్సవం సందర్భంగా 42.2కి.మీల మారథాన్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో తమతో పాటు మరో 72మంది ఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,సీనియర్ డిఎంఇ మంగాచార్యులు,ఎఎస్‌సి అనిల్‌కుమార్ సింగ్,వివిధ విభాగాలకు చెందిన అధికారులు అధిక సంఖ్యలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంత్రి నారాలోకేష్‌తో జేసి పవన్

# చంద్రబాబు, లోకేష్‌తో భేటీ అయిన టిడిపి యువ నేత జెసి పవన్

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు నెల కొల్పేందుకు వీలుగా పెట్టుబడిదారులు కలిసేందుకు దావోస్ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత, మంత్రి లోకేష్ ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి తనయుడు, యువ నాయకుడు జేసి పవన్‌రెడ్డి బుధవారం సిఎం చంద్రబాబునాయుడుని, మంత్రి నారాలోకేష్‌ను ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంతో, మంత్రి లోకేష్‌తో జెసి పవన్ ఏమి చర్చించారన్నది తెలియాల్సి ఉంది.

# అనంతపురంలో అట్టహాసంగా 'డాకు మహారాజ్' సక్సెస్‌మీట్

## - విజయోత్సవ సంబరాలకు భారీగా తరలివచ్చిన అభిమానులు
## - సినీ హీరో బాలకృష్ణ, మంత్రి సవిత, ఇతర ఎమ్మెల్యేలు హాజరు



**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో**అనంతపురం జిల్లా క ఏంద్రంలో సవేరా ఆసుపత్రి సమీపంలో బుధవారం రాత్రి అట్టహాసంగా డాకు మహారాజ్ విజయోత్సవ పండగ సంబరాలు జరిగాయి. సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాకు మహారాజ్‌లో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణతోపాటు డైరెక్టర్ బాబి, సినిమా హీరోయిన్లు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో బాలకృష్ణ అభిమానులు, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. టిడిపి నాయకులు కూడా ఎక్కువ మంది హాజరు కావడం విశేషం. రాష్ట్ర మంత్రి సవిత, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, హిందూపురం ఎంపి బి.కె.పార్థసారథి, ఎ మ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజు, పల్లె సింధూరరెడ్డి, బండారు శ్రావణిశ్రీ, మాజీ మేయర్ స్వరూప, టిడిపి జిల్లా మహిళా నేత విశాలాక్షి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బాబిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి ప్రత్యేకంగా నందమూరి బాలకృష్ణ పరిచయం చేశారు.

# దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో ట్రైనింగ్‌కు దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ, జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఉంగుటూరు మండలం బాదంపూడి లో గల దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో ట్రైనింగ్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.135వ బ్యాచ్‌లో శిక్షణ పొందుటకు అభ్యర్థులు 19 ఫిబ్రవరి, 2025 వ తేదీలోగా వారి దరఖాస్తులను మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లాకు పంపాల్సిందిగా ఏలూరు జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీ కే.ఎస్.వి.నాగలింగచార్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.. 5వ తరగతి ఆ పైన చదువుకున్న వారికి ప్రాదాన్యత, తెలుగులో చదవడం, రాయడం తెలిసిన వారికి అవకాశం ఇవ్వబడును. 18 సంవత్సరములు నుండి 30 సంవత్సరముల మధ్య వయస్సు గల వారు అర్హులు.. అర్హతలు సై ఎంపిక కమిటీ ప్రత్యేక పరిగణనలో వయస్సు పరిమితిని సడలించవచ్చును. సహాయ పరిశీలకులు మత్స్యశాఖ హోదాకు తగ్గకుండా మత్స్యశాఖ అధికార్ల నుండి పొందిన అనుభవము సర్టిఫికెట్లు దరఖాస్తుతో జతపరిచి పంపవలసిందిగా కోరుచున్నారు. ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని వారికి, మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘముల సభ్యులు చేపల పెంపకము నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ఈ శిక్షణ పొందుటకు అర్హులుగా పేర్కొన్నారు.. ఉపకార వేతనము లేకుండా, ఇందులో చేరడానికి 20 సీట్లు అందుబాటులో కలవు.. 20.02.2025 ఉదయం 11.00 గంటలకు ఇంటర్వ్యూలను, మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో జరుగును. ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారి పేర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు కార్యాలయం నోటీసు బోర్డు లో ఉంచుతారన్నారు. ఎంపిక అయిన అభ్యర్థులకు 01.03.2025 నుండి 31.05.2025 వరకు నిర్వహించబడును.. శిక్షణా కాలంలో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయర్లలో చేపలు పెంపకము గురించి భోదన మరియు ప్రాక్టికల్ తో కూడిన కోర్సు భోదించబడును. శిక్షణాంతరము పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వబడును. అభ్యర్థి బయోడేటాలను స్వదస్తూరీ గాని, టైప్ చేసి గాని ధరకాస్తులు 19.02.2025 వ తేదీ లోగా ఈ కార్యాలయమునకు చేరవలయును. సదరు ధరఖాస్తు ఫారము సంబంధిత జిల్లా మత్స్యశాఖ అధికారి, ఏలూరు లేదా మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో లబించును. ఇంటర్వ్యూకు హాజరుయ్యే అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు విధిగా తీసుకురావలెను. ఇతర వివరములకు మత్స్య శాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి (సెల్ నెం. 9573337484) మత్స్యశాఖ అధికారి, బాదంపూడి 1 (సెల్ నెం. 7286993033), మత్స్యశాఖ అధికారి, బాదంపూడి 2 (సెల్ నెం. 9492337469) వారిని కార్యాలయము పనివేళ్లల్లో సంప్రదించాల్సిందిగా ఆ ప్రకటనలో ఏలూరు జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీ కే.ఎస్.వి.నాగలింగచార్యులు ఆ ప్రకటనలో తెలియజేశారు.

# ప్రధానార్చకులు అలంకరణ బ్రహ్మ శివైక్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 22, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ప్రధానార్చకులు అలంకార బ్రహ్మ శ్రీ లింగంభొట్ల బద్రీనాద్ శివైక్యం చెందారు. అమ్మవారిని కీలకంగా దేవినవరాత్రి ఉత్సవాల్లో పలు అవతారాల్లో పలు దేవీ మూర్తులుగా అలంకరించడంలోను ్దేవీ రూపములను దర్శింపచేయగల అలంకార బ్రహ్మ పెద్ద వయస్సు కారణమున బుధవారం ఉదయం గుండెపోటు వలన శివ సాయుజ్యం చేరడం భక్తులను దిగ్భ్రాంతికి గురిచేసింది.

# 24న పరిటాల రవి 20వ వర్ధంతికి సిద్ధమవుతున్న వెంకటాపురం

**అనంతపురం, జనవరి 22, (ప్రభాతవార్త బ్యూరో)**మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురం సిద్ధమవుతోంది. సరిగ్గా 20ఏళ్ల క్రితం, 2005 జనవరి 24వ తేదీన ఆయన అనంతపురం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద శత్రువుల చేతిలో నేలకొరిగారు. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 24వ తేదిన వర్ధంతి కార్యక్రమం వెంకటాపురంలో నిర్వహిస్తున్నారు. వేలాదిగా పరిటాల అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ వర్ధంతికి హాజరవుతుంటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ ముఖ్యనాయకులు, ఇతర ప్రముఖులు ఈవర్ధంతి కార్యక్రమానికి వస్తుంటారు. ఈసారి 20వ వర్ధంతి కావడంతో వేలాదిగా జనం వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల రవి తనయుడు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్వయంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలోని కీలక నాయకులంతా ఇవాళ వెంకటాపురం తరలివెళ్లారు. భారీగా వచ్చే అభిమానుల కోసం ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలన్నదానిపై సునీత, శ్రీరామ్ తో చర్చించారు.

మరోవైపు పోలీసు అధికారులు కూడా వెంకటాపురంలో ఈ ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా పరంగా ఎలాంటి చర్యలు చేపట్టాలి, వాహనాల పార్కింగ్,

వీఐపీల రాక తదితర అంశాల గురించి సునీత, శ్రీరామ్ తో చర్చించారు. ఐదురోజుల ముందు నుంచే వెంకటాపురంలో హడావుడి మొదలైంది.

# డి.సి.ఎం డిమాండ్లకు పుల్‌స్టాప్ పెట్టిన లోకేష్

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు అనేక మంత్రిత్వశాఖలను అప్పగించారని,వాటిపైనే తన గురి ఉందని ఎపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేసారు.ఆయనను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రి చేయాలంటూ వరుసబెట్టి తెలుగుదేశం నేతలు పబ్లిక్ సమావేశాల్లో, సామాజిక మాధ్యమాల్లో డిమాండ్ చేస్తూ వచ్చారు. ఈ అంశం జనసేనపై తీవ్రంగా స్పందించింది.లోకేష్‌కు డీ.సీఎం ఇవ్వడం తమ అభ్యంతరం లేదని,.పవన్ సీఎంగా చూడాలనుకుంటున్నామని జనసేన నాయకులు తమ పరిధిలో వ్యాఖ్యానించారు.దీంతో ఈ అంశం వివాదాస్పదం కావడంతో టీడీపీ అధిష్ఠానం కన్నెర్ర చేసింది.

# అమరావతి ఉద్యమ వీరుడినంటూ గూండాగిరి చేస్తే ఊరుకోం

## - ఎమ్మెల్యే కొలికపూడిపై మాజీమంత్రి నాగార్జున ఫైర్

**ఎ కొండూరు, జనవరి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు టిడిపి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఎ కొండూరు మండలం గోపాలపురం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం విషయంలో జోక్యం చేసుకుని ఒక గిరిజన కుటుంబం భూక్యా కృష్ణ భార్య చంటిపై దాడిచేసి బూటు కాలుతో తన్ని నానా దుర్భాషలాడుతూ వారి కుటుంబంపై దాడిచేసి గాయపర్చడం అవమానభారంతో భూక్యా చంటి అనే గిరిజన మహిళ పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడటం ఎమ్మెల్యే గూండాగారికి నిదర్శనమని ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి అధ్యక్షుడు దేవినేని అవినాష్ మాజీ మంత్రి మేరుగ నాగార్జున బుధవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తీరును తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ గిరిజన కుటుంబంపై దాడిచేసి క్రమశిక్షణ సంఘం ముందు దాడి చేసిన విషయాన్ని ప్రస్తావించకుండా చంద్రబాబుపై నీళ్లబాటిళ్ల దాడి మాజీ మంత్రి కెఎస్ జవహర్‌పై దాడి మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్‌పై ఈ గిరిజన కుటుంబం దాడి చేసిందని చెప్పడం హాస్యస్పదంగా ఉందని ఈ గిరిజన కుటుంబం ఏనాడు దాడికి పాల్పడలేదని కాని ఎమ్మెల్యే ఈ గిరిజన కుటుంబంపై దాడి చేయటమే గాక సోషల్ మీడియా విషయాన్ని వక్రీకరించిందని చెప్పడం తన రాజకీయ అజ్ఞానానికి అనైతికతకు నిదర్శనమని అవినాష్ నాగార్జున విమర్శించారు. ఈ ఎమ్మెల్యే రాజకీయ వ్యవహార శైలి మార్చుకోకుండా అమరావతి ఉద్యమం ప్రజలపై గూండాగిరి ముఖ్యంగా దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై ప్రదర్శిస్తే రాబోయే రోజుల్లో గట్టిగా తిన బుద్ధి చెప్పటానికి వైసిపి అధినేత మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి పార్టీ కేడర్ ఆయా బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటామని గిరిజన బాధిత కుటుంబానికి వీరు భరోసా కల్పించి ధైర్యం చెప్పారు.

ఈ పార్టీ శ్రేణుల రాకతో తిరువూరు నియోజకవర్గంలో తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విస్సన్నపేట మండలాల పార్టీశ్రేణులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.



ఎమ్మెల్యే దాడిలో గాయపడ్డ గిరిజన మహిళకు పరామర్శ, అవినాష్ నాగార్జున పార్టీ శ్రేణుల రాక

# ప్రభుత్వ లాంఛనాలతో వీర జవాన్‌కు అంత్యక్రియలు

## - ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొంటుంది: కలెక్టర్ సుమిత్‌కుమార్



కార్తీక్ మృతదేహంకు ఆర్మీ అధికారుల గౌరవ వందనం

**చిత్తూరు(బంగారుపాళ్యం), జనవరి 22 ప్రభాతవార్త:** భాతరమాత రక్షణ కోసం ప్రాణాలు ఒడ్డిన వీర జవాన్ కార్తీక్ బుధవారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆదివారం జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని నార్త్ జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదులకు భద్రతా దళాలకు జరిగిన పోరులో భారత సైనికుడు కార్తీక్ వీర మరణం పొందారు. కార్తీక్ స్వస్థలం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం ఎగువ రాగిమానుపెంట. గ్రామానికి చెందిన వరదరాజులు, సెల్వీల రెండవ కుమారుడు కార్తీక్ 2017లో ఇండియన్ ఆర్మీలో చేరాడు. అప్పటి నుండి దేశ సేవ చేస్తూ ఉన్న కార్తీక్ ఆదివారం ఉగ్రమూకల దాడికి బలయ్యాడు. కార్తీక్ మృతదేహం బుధవారం తెల్లవారుజామున స్వగ్రామం రాగిమానుపెంట గ్రామం చేరుకుంది. అప్పటికే గ్రామస్తులు, పలువురు యువత కార్తీక్ మృతదేహానికి కన్నీటి స్వాగతం పలికారు. సాయంత్రం వారికి చెందిన మామిడి తోటలో కార్తీక్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన భారత సైనిక విభాగ అధికారులు, సిబ్బంది కార్తీక్ మృతదేహంకు గౌరవ వందనం చేశారు. అంతకు ముందు కలెక్టర్ సుమిత్‌కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, చిత్తూరు మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, బంగారుపాళ్యం మండల టిడిపి అధ్యక్షులు జయప్రకాష్ కార్తీక్ మృతదేహంను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దావూస్ పర్యటన నుండి తిరిగి వచ్చిన అనంతరం ఆర్థిక పరంగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. 5 ఎకరాల సాగు భూమి, 5 సెంట్ల ఇంటి స్థలం కార్తీక్ అన్న రాజేష్‌కు ప్రభుత్వ పరంగా ఉద్యోగం అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు తన వంతు సహాయంగా జవాన్ కార్తీక్ తండ్రి వరదరాజులుకు 50 వేల రూపాయల చెక్కును అందజేశారు.

# తిరుపతిలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయండి

## - టెమాసెక్ హోల్డింగ్స్ భారత్ హెడ్ రవి లంబాను కోరిన మంత్రి నారాలోకేష్




**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ పర్యటనలో భాగంగా టెమాసెక్ హోల్డింగ్స్ భారత్ హెడ్ రవి లాంబాతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో టెమాసెక్ గ్రూప్ అనుబంధ సంస్థ క్యాపిటా ల్యాండ్ ద్వారా పారిశ్రామిక పార్కులు,డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. విశాఖ,తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయడంతో పాటు,పారిశ్రామిక క్లస్టర్లలో ఆర్ఈఐటీ విధానంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.సెంబ్ కార్ప్‌తో కలిసి రెన్యువల్ ఎనర్జీ,గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. విశాఖ,తిరుపతిలో సెమాటెక్ టెలీమీడియా ద్వారా డేటా సెంటర్లు,డేటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించాలన్నారు. పవర్ ట్రాన్స్‌మిషన్‌ను బలోపేతం చేయడం,గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం,బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేష్ కోరారు. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నట్లు రవి లాంబా వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ట్రాఫిక్ జాం కారణంగా కాంగ్రెస్ సెంటర్‌లో భేటీకి మంత్రి లోకేష్ కాలినడకన వెళ్ళారు.

# జరజాపుపేటలో ఫిబ్రవరి 20,21,22 తేదీల్లో నాటక పరిషత్

## డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెల్లడి

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) జనవరి 22 :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఫిబ్రవరి 20 నుంచి మూడు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో శ్రీ ఆరిపాక బ్రహ్మానందం స్మారక నాటక పోటీలు నిర్వహించనున్నట్లు పోటీల నిర్వహణ కమిటి కన్వీనర్,డిసిసిబి మాజీ వైస్ చైర్మన్, జనసేన పార్టీ నాయకుడు చనమల్లు వెంకటరమణ వెల్లడించారు. జరజాపుపేటలోని శ్రీవెంకటేశ్వర మురళీకృష్ణ కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాటక పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను జరజాపుపేట గ్రామ పెద్దలతో కలిసి చనమల్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటీల వివరాలను ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 20వ తేదీన రాత్రి 7 గంటలకు కళాంజలి (హైదరాబాద్) కళాకారులు "రైతే రాజు" నాటికను, 8.30 గంటలకు శ్రీసాయి కార్తీక్ క్రియేషన్స్ (కాకినాడ) కళాకారులు"ఎడారిలో వాన చినుకు" నాటికను ప్రదర్శిస్తారని తెలిపారు. 21న రాత్రి 7 గంటలకు శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం (బొరివంక, శ్రీకాకుళం జిల్లా)కళాకారులు "కొత్త పరిమళం" నాటికను,రాత్రి 8.30 గంటలకు విజయనగరానికి చెందిన సౌజన్య కళా స్రవంతి (ఉత్తరాంధ్ర) కళాకారులు "దేవరాగం" నాటికను ప్రదర్శిస్తారని చనమల్లు వివరించారు. 22న రాత్రి 7 గంటలకు కరీంనగర్‌కు చెందిన చైతన్య కళా భారతి కళాకారులు "చీకటి పువ్వు" నాటికను, రాత్రి 8.30 గంటలకు తెలుగు కళాసమితి (విశాఖపట్నం) కళాకారులు "నిశ్శబ్దమా నీ ఖరీదెంత?' నాటికను ప్రదర్శిస్తారని చనమల్లు వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా, ఉత్తమ నటుడుగా, నాటిక పోటీల న్యాయ నిర్ణేతగా ఎన్నోసార్లు అవార్డులు అందుకున్న స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం మాస్టారి పేరిట ఈ నాటక పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోటీలు ప్రతి రోజు రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయని, జరజాపుపేటకు చెందిన నేషనల్ ఆర్ట్స్ సమాజ్, నేషనల్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్‌ల నిర్వహణలో గ్రామస్తుల సహకారంతో శ్రీవెంకటేశ్వర మురళీకృష్ణ కళ్యాణ మండపం ఆవరణలో జరుగుతాయని చనమల్లు వివరించారు.

### తిరుమలలో అనుమతి లేకుండా శారదా పీఠం భవనం :హైకోర్టు కీలక వ్యాఖ్యలు


**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్త ప్రతినిధి:** అనుమతుల్లేకుండా చేపట్టిన నిర్మాణాలను ఉపేక్షించడానికి వీల్లేదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. తిరుమల లోని శారదాపీఠం భవన నిర్మాణం విషయంలో ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ భవనం కూల్చివేతకు ఆదేశాలిస్తామని తెలిపింది. తిరుమలలో ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు ఎలా చేపడతారని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ప్రశ్నించింది. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిపితే ఏం జరుగుతుందో ఈ కేసు ఉదాహరణ కావాలని పేర్కొంది. విశాఖ శారదాపీఠం తిరుమలలో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నప్పటికీ టిటిడి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తిరుమల క్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు,న్యాయవాది తుమ్మా ఓంకార్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. గతంలో ఈ పిటీషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు భవన నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశాలిచ్చింది. ఈ పిల్‌పై మరోసారి విచారణ జరిగింది. శారదాపీఠం భవనాన్ని సీజ్ చేస్తూ టిటిడి బోర్డు తీర్మానం చేసిందని పిటీషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. బిల్డింగ్ ప్లాన్ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు ఎలా చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేతకు ఆదేశాలిస్తామని పేర్కొంది. కౌంటర్ వేసేందుకు సమయం ఇవ్వాలని శారదాపీఠం తరపు న్యాయవాది అభ్యర్థించగా అందుకు అనుమతిస్తూ తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

### రాజధాని అమరావతి ఔటర్ రింగురోడ్డు నిర్మాణంలో కొన్ని మార్పులు

**విజయవాడ.జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ఔటర్ రింగురోడ్డు నిర్మాణంశంలో కొన్ని మార్పులు చోటు చేసుకోనున్నాయి.ఓఆర్ఆర్ ఎంతో కీలకం కానుంది. ఔటర్ రింగురోడ్డు పూర్తయితే సీఆర్డీఏ పరిధిలోని జిల్లాల్లో అభివృద్ధి పరుగులు పెట్టనుంది. ఇతర ప్రాంతాల నుంచి రాజధానికి వచ్చే వారికి ట్రాఫిక్ రద్దీ లేకుండా ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. ఓఆర్ఆర్‌తో అన్ని రంగాలు అభివృద్ధి చెంది అమరావతితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ ప్రగతికి బాటలు పడనున్నాయి. బహు ప్రయోజనాలున్న అమరావతి ఓఆర్ఆర్ రాష్ట్రానికే గేమ్ ఛేంజర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. వైఎస్సార్సీపీ పాలనలో అటకెక్కిన అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించేందుకు కూటమి సర్కార్ పెద్ద యజ్ఞమే చేస్తోంది. ఇప్పటికే రాజధాని నిర్మాణ ప్రక్రియను ప్రారంభించిన ప్రభుత్వం అమరావతి బాహ్యావలయ రహదారి ప్రాజెక్టుపైనా ప్రత్యేక దృష్టి సారించింది. 189.4 కిలోమీటర్ల దూరంతో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టుకు భూసేకరణ సహా అన్ని ఖర్చులూ కేంద్రమే భరించనుంది.

# మహాబోధి ఆలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ ఆధ్యాత్మిక పర్యటన

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు., సతీమణి పద్మావతి., ఉప స్పీకర్ కె. రఘు రామ కృష్ణ రాజు , సతీమణి బీహార్ రాష్ట్రంలోని ప్రసిద్ధ బోధ్ గయా ప్రాంతాన్ని సందర్శించారు. ప్రపంచప్రసిద్ధ మహాబోధి ఆలయం ప్రాంగణంలో పర్యటించి, దైవిక ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.మహాబోధి ఆలయం బుద్ధిజం చరిత్రలో అత్యంత ప్రధానమైన ప్రదేశంగా భావించబడుతుంది. ఈ ప్రాంతంలోనే భగవంతుడు బుద్ధుడు బోధి వృక్షం కింద ధ్యానం చేసి జ్ఞానోదయం పొందారు. ఈ వృక్షం బుద్ధిజం ఉద్భవానికి చిహ్నంగా నిలుస్తోంది. మహాబోధి ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు బోధి వృక్షం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, శాంతి, ఆనందం కలిగించే ఆధ్యాత్మికతను అనుభవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "మహాబోధి ఆలయం వంటి ప్రదేశాలు భారత దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటుతున్నాయి. ఇక్కడి వాతావరణం మనసుకు అమితానందాన్ని అందిస్తుంద"ని తెలిపారు. బోధి వృక్షం కింద కొన్ని క్షణాలు గడిపి శాంతియుతమైన ధ్యానాన్ని అనుభవించారు. మహాబోధి ఆలయం ప్రాముఖ్యతను గురించి తెలుసుకుంటూ ఆధ్యాత్మిక చింతనలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ కూడా ఉన్నారు.



# రాజకీయ కారణాలతోనే ఐ అండ్ పిఆర్ పూర్వపు కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డిపై కేసు

**విజయవాడ జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ కారణాలతో సమాచార, పౌరసంబంధాల శాఖ పూర్వపు కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డిపై కేసు నమోదుచేశారని ఆయన తరపు న్యాయవాది మహేశ్వరరెడ్డి హైకోర్టులో వాదనలు వినిపించారు. కమిషనర్ హోదాలో ఆయన తీసుకున్న నిర్ణయాలకు నేరపూర్వక దుష్ప్రవర్తనను ఆపాదించడానికి వీల్లేదు. చట్ట నిబంధనలకు విరుద్ధంగా నిర్ణ యాలు తీసుకొని ఉంటే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప క్రిమినల్ చర్యలు వద్దన్నారు.

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణకు ఖచ్చితమైన సమాచారంతో నివేదికలివ్వాలి : జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 22 ( ప్రభాతవార్త ):**

విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాలల పునర్వవస్థీకరణ ప్రక్రియ కొరకు ఖచ్చితమైన సమాచారంతో నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి క్లస్టర్ హెడ్ మాస్టర్లు, పర్యవేక్షక అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నియోజక వర్గ ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమీషనర్లు, యండిఓలు, యంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పాఠశాలల పునర్వవస్థీకరణ అంశంపై ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యను మరింత నాణ్యతగాను, పాఠశాలల నిర్వహణను సౌలభ్యవంతంగాను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పునర్వవస్థీకరణ చేపట్టిందని, ఇందుకు క్లస్టర్ల వారీగా ప్రస్తుతం నడుస్తున్న పాఠశాలలను వాస్తవంగా హాజరౌతున్న విద్యార్థుల వివరాలను యంఈఓలు, క్లస్టర్ హెడ్ మాస్టర్లు క్రోడీకరించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలలో కమీషనర్లు, మండలాల్లో యండిఓలు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు క్లస్టర్ ల నుండి సమర్పించిన నివేదికలలోని సమాచారాన్ని రాండమ్ గా తనిఖీ చేయాలని కలక్టర్ ఆదేశించారు. శనివారం ఈ అంశంపై మరో మారు సమీక్షించి, విద్యార్థుల సంఖ్య ఆధారంగా జిల్లాలో పాఠశాలల పునర్వవస్థీకరణ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగతుందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, డిఈఓ పి.రమేష్, జడ్పి సిఈఓ వివిఎస్ లక్ష్మణరావు, ఆర్డిఓలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, హౌసింగ్ పిడి ఎన్.వివి.సత్యన్నారాయణ, డ్వామా పిడి పి.వెంకటలక్ష్మి, పిఓ-ఎస్ఎఎ, డిఎల్డిఓలు, మున్సిపల్ కమీషనర్లు, యండిఓలు, యంఈఓలు, క్లస్టర్ హెచ్ఎంలు పాల్గొన్నారు.

# ప్రతిభా పరీక్షల్లో విజేతలు వీరే



**మామిడికుదురు,జనవరి 22 ( ప్రభాతవార్త ) :**

గత ఏడాది డిసెంబర్ 22న జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని సాయిదీప్తి ఐఐటీ, మెడికల్ అకాడమి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో విజేతలను దీప్తి విద్యా సంస్థల చైర్మన్ డి.వి.వి.సత్యనారాయణ బుధవారం విడుదల చేశారు. ప్రభుత్వ, ప్రయివేట్ ఉన్నత పాఠశాలల విభాగంలో నిర్వహించిన పరీక్షకు 300 మంది హాజరు కాగా 268 మంది క్వాలిఫై అయ్యారన్నారు. ప్రయివేట్ పాఠశాలల విభాగంలో రాజోలు అక్షర పాఠశాల విద్యార్థి కొత్తపల్లి శంకర్ 50/50 మార్కులు సాధించి జిల్లా మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడన్నారు. మామిడికుదురు దీప్తి పాఠశాల విద్యార్థిని బళ్ళ సాయి కార్తీక 48/50 మార్కులతో ద్వితీయ స్థానం, రాజోలు చిల్డ్రన్స్ పాఠశాల విద్యార్థిని చొల్లంగి వర్షిత 36/50 మార్కులతో తృతీయ స్థానం సాధించారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విభాగంతో పాటు మిగిలిన మార్కులు వివరాలను త్వరలో పాఠశాలల వారీగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాయిదీప్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జక్కంపూడి శివప్రసాద్, అధ్యాపకులు అడబాల ఈశ్వరరావు, కోడూరి వెంకటేష్, కడలి మురళి శ్రీనివాస్, పొన్నమండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణకు విశ్లేషణ సరైన మార్గం : కలెక్టర్ పి. ప్రశాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 22 ( ప్రభాతవార్త ) :**

ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో, అక్కడ తీసుకున్న పరిష్కార మార్గాలు పై ఎనాలసిస్ చెయ్యాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవం -2025 సందర్భంగా జిల్లా రహదారుల భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో గోల్డెన్ అవర్ లో తీసుకున్న చర్యలను సమీక్షించడం జరిగిన వాటిపై అధ్యయనం చెయ్యాలని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి అధ్యయనాన్ని ఆర్ట్స్ కళాశాల అధ్వర్యంలో కేసుల వారీగా విశ్లేషణ చెయ్యాలని పేర్కొన్నారు. జాతీయ రహదారులు, ట్రాఫిక్ వారీగా, డి ఎమ్ హెచ్ వో ల ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం ముఖ్యం అన్నారు. రద్దీ సమయాల్లో ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ మళ్లింపు పై దృష్టికేంద్రీకరించాలని పేర్కొన్నారు. పోలీసు, జిల్లా యంత్రాంగం సూచించిన 27 బ్లాక్ స్పాట్స్ ప్రాంతాలలో, 16 ప్రమాద కరమైన రహదారులు,11 జంక్షన్ ప్రాంతాల్లో లైట్నింగ్, క్యాట్ ఐస్, ట్రంబుల్స్ ట్రిప్స్, రబ్బర్ ట్రిప్స్ ను జాతీయ రహదారులు అధ్వర్యంలో ఏర్పాటు చెయ్యాలని పేర్కొన్నారు. హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి పరిహారం అందజేయాల్సి ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా ఐ ఆర్ ఎ డి (ఐరాడ్ - ఇంటిగ్రేటెడ్ రోడ్డు ప్రమాద డేటా) డేటా ఎంట్రీ నమోదు చేయడంలో సమన్వయ శాఖల అధికారులు ఖచ్చితంగా విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులు పై లైటింగ్ వ్యవస్థ పటిష్ఠం కావాల్సి ఉంది ఆమేరకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశాల్లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అదనపు ఎస్పీ ఏ వి సుబ్బ రాజు, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, ఎన్ హెచ్ అధికారి సల్మాన్ శారీ, డిఎస్పీ వెంకటేశ్వర రావు, పోలీస్, మెడికల్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి అవగాహన అవసరం

**గండేపల్లి జనవరి 22 ( ప్రభాతవార్త ) :**

ఆధునిక సాంకేతిక శాస్త్ర విజ్ఞానానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి అవగాహన పెంచుకోవాలని ఆదిత్య విశ్వవిద్యాలయ సహాయ ఉపసంచాలకులు డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థలలో హైదరాబాద్ కు చెందిన ఆర్టెక్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల నందు ఎంబెడెడ్ సిస్టం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను అనుభవంలోకి మలుచుకున్నప్పుడే దీనికి సార్ధకత చేకూరుతుందన్నారు. ఆర్కిటెక్ ప్రోగ్రాం మేనేజర్ చరణదత్ మారం జెడ్ ఎఫ్ కంపెనీకి చెందిన డాక్టర్ ఎస్. ఎల్.వి.శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ నేటి ప్రపంచంలో సాంకేతికంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా యాంత్రిక అభివృద్ధి, మార్పులు తదితర అంశాలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణను ఇచ్చారు. నాలుగో సంవత్సరం బిటెక్ చదువుతున్న విద్యార్థులకు ప్రాజెక్టు నిమిత్తం ఆర్టెక్ సంస్థ సుమారు 107 మందికి నైపుణ్యాభివృద్ధి కోసం ఆదిత్య ఆర్కిటెక్ కోఆర్డినేటర్ ఎల్.ఎస్.ఎస్.సాయికిరణ్ వివిధ రకాల కాంపోనెంట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎం.బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సర్ అకాడమిక్స్ రమా శ్రీ, రిజిస్టర్ సురేష్, ఆర్టెక్ కోఆర్డినేటర్లు టి.రవీంద్ర, దుర్గాప్రసాద్, భూపారెడ్డి,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఖోఖో క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ



**అంబాజీపేట, జనవరి 22, ( ప్రభాతవార్త )**

మండల స్థాయిలో జరిగిన ఆటల పోటీలకు సంబంధించి ఖోఖో విభాగంలో ప్రథమ స్థానం సాధించిన తొండవరం హైస్కూలు విద్యార్థులకు డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ బహుకరించిన టీ షర్టను బుధవారం పంపిణీ చేశారు. హైస్కూలులో జరిగిన ఒక కార్యక్రమంలో హెచ్ఎం పి.వి.కేశవాచార్యుల పర్యవేక్షణలో క్రీడాకారులకు పంపిణీ చేశారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ దాతలు ఇచ్చిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు మరింత రాణించాలన్నారు. మండల స్థాయిలో సత్తా చూపిన తమ హైస్కూలు విద్యార్థులు త్వరలో జిల్లా స్థాయిలో జరిగే ఖోఖో పోటీలలో పాల్గొంటారని పి.డి పెచ్చెట్టి సూర్యనారాయణ తెలిపారు.

# చెక్కు పవర్ లేని పంచాయతీ..ఎమ్మెల్యే ఆదేశాలు పట్టించుకోని అధికారులు

**సీతానగరం,జనవరి 22 ( ప్రభాతవార్త ) :**

మండలంలో రాపాక పంచాయతీ కార్యదర్శికి నిధుల వినియోగం కోసం చెక్కు పవర్ లేక పంచాయతీ పరిధిలో త్రాగు నీరు సరఫరా, పారిశుధ్య సిబ్బంది జీతాలు, ఇవ్వలేని పరిస్థితిలో నెట్టుకొస్తున్న పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ సర్పంచ్ గన్నెన బ్రహ్మాజీ గత నవెంబర్ నెలలో మరణించడంతో చెక్కు నిర్వహణ అధికారం పంచాయతీకి లేకుండా పోయింది. దీంతో చెక్కు నిర్వహణ అధికారం కార్యదర్శి కి బదలాయించాల్సిన అధికారులు తీవ్ర జాప్యం చేస్తుండడంతో పనులు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. పారిశుధ్యం అధ్వానంగా ఉండడం సౌకర్యాలు అందకపోవడంతో ఇదే అంశాన్ని స్థానిక ఎమ్మెల్యే రాపాక గ్రామంలో గొకులాలను ప్రారంభించడానికి రాగా ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే డీఎల్పిఓ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరిస్తామని వీణా దేవి తెలిపారు. ఐనప్పటికీ ఏవిధమైన చలనం మండల అధికారుల్లో లేకపోవడం వల్ల పంచాయతీ లో పనులు నిలిచిపోయాయి. కావున స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ఆదేశాలను పంచాయతీ పరిస్థితి దృష్టిలో ఉంచుకుని అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ములకల్లంకలో ఉచిత పశు వైద్య శిబిరం



**సీతానగరం , జనవరి 22 ( ప్రభాతవార్త ) :**

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పధకంలో భాగంగా బుదవారం మండలంలో ములకల్లంక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మక్కెన వెంకటేశ్వర రావు, సర్పంచ్ పోలిన గోవిందరాజులు ప్రారంభించారు. సుమారుగా 250జీవాలు, 84పాడి పశువులకు నట్టల నివారణ, గర్భ కోస వ్యాది పరీక్షలు, ఉచితంగా టీకాలు వేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఫణీంద్ర, విఏ ఆదిలక్ష్మి, అంగర సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు సోకే వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి : పశు వైద్యాధికారిణి దీపిక



**అంబాజీపేట, జనవరి 22 ( ప్రభాతవార్త ) :**

పశువులకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండి టీకాలు వేయించాలని పశు వైద్యాధికారిణి దీపిక అన్నారు.ముక్కామలలో పశు వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారిణి దీపిక మాట్లాడుతూ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరిగా వేయించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలు వేయించడంతో పశువులు బరువు పెరిగి ఆరోగ్యంగా ఉండటంతో పాటు పాల ఉత్పత్తి పెరగడం, పునరుత్పత్తి పెరుగు తుందని వ్యాధి నిరోధకశక్తి పుంజుకుంటుందని వివరించారు. చిన్నగోకులం షెడ్లు, బహువార్షిక పశుగ్రాస క్షేత్రాలు,పశుబీమా, పశు కిసాన్, క్రెడిట్ కార్డులు, సంచార పశుఆరోగ్య సేవా వాహనాలు, లింగ నిర్ధారిత వీర్యం, పిండ మార్పిడి పరిజ్ఞానం తదితర పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆవులకు, గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు.

# అధునాతన ప్రయోగశాలను ప్రారంభించిన కోరమాండల్ ఇంటర్నేషనల్

**కాకినాడ , జనవరి 22, ( ప్రభాతవార్త ) :**

భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ-ఇన్పుట్ల సంస్థ అయినకోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, కాకినాడలోని తమ ప్లాంట్లో అధునాతన మట్టి మరియు ఆకు పరీక్షా ప్రయోగశాలను ప్రారంభించింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో కూడిన ఈ సదుపాయం, భారతదేశం అంతటా రైతులు తమ నేల మరియు దాని పోషకస్థాయిని బాగా అర్థం చేసుకోవడానికి సహాయపడే రీతిలో ఖచ్చితమైన మట్టి మరియు మొక్కల పోషక విశ్లేషణను అందించడానికి రూపొందించబడింది. ఇది వ్యవసాయ-ఎరువుల వినియోగంపై తగిన సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి, భవిష్యత్ తరాల కోసం నేల ఆరోగ్యాన్ని కాపాడుతూనే పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి తోడ్పడుతుంది. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సీనియర్ నాయకత్వ బృందం సమక్షంలో ఈ హైటెక్ ప్రయోగశాలను ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అరుణ్ అలగప్పన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. శంకర సుబ్రమణియన్తో కలిసి ప్రారంభించారు. ఈ ప్రయోగశాలలో అవసరమైన మట్టి మరియు మొక్కల పోషకాలను ఖచ్చితంగా గుర్తించగలిగే ఇండక్టివ్లీ కపుల్డ్ ప్లాస్మా ఆప్టికల్ ఎమిషన్ స్పెక్ట్రోస్కోపీ వివరణాత్మకంగా ఆకు పోషక విశ్లేషణను తెలిపే ఎనర్జీ డిస్పర్సివ్ ఎక్స్-రే ఫ్లోరోసెన్స్ వంటి అధునాతన పరికరాలు ఉన్నాయన్నారు. ప్రయోగశాలలో ఉన్న ఇతర అధునాతన సాంకేతికపరిజ్ఞానాలలో స్పెక్ట్రోఫోటో మీటర్లు, మైక్రోవేవ్ డైజెస్టర్లు మరియు నియర్-ఇన్ఫ్రారెడ్ స్పెక్ట్రో మీటర్లు ఉన్నాయనీ, ఇవి సమగ్రమైన మరియు ఖచ్చితమైన పరీక్షా సామర్థ్యాలను నిర్ధారిస్తాయి. ఈ సాధనాలు రైతులకు మట్టి ఆరోగ్యం మరియు పోషకాల లభ్యతపై విలువైన పరిజ్ఞానం అందిస్తాయి, ఎరువుల వినియోగాన్ని మెరుగ్గా చేయటం ద్వారా ఖచ్చితమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించడానికి వీలు కల్పిస్తాయి. పోషక లోపాల సమస్యలను పరిష్కరించడం, పంట దిగుబడిని మెరుగుపరచడం మరియు అనవసరమైన ఇన్పుట్ ఖర్చులను తగ్గించడం ద్వారా, ప్రయోగశాల దీర్ఘకాలిక నేల ఆరోగ్యం మరియు స్థిరమైన వ్యవసాయానికి మద్దతు ఇస్తుందని చెప్పారు.

# ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయండి : డిఎల్పిఓ వీణాదేవి

**సీతానగరం, జనవరి 22 ( ప్రభాతవార్త )**

మండల పరిషత్ కార్యాలయంలో రాజమహేంద్రవరం డివిజనల్ అభివృద్ధి అధికారి వీణాదేవి గృహ నిర్మాణ శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాలపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. గృహ నిర్మాణ పధకానికి సంభందించి పలు లే అవుట్ లలో పనులు సాగక పోవడానికి కారణాలు సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇళ్ళ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించడం లేక పలు ప్రభుత్వ సంస్థల నుంచీ రుణాలు తీసుకుని పనులు పూర్తి చేయని లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతీ సిబ్బంది చేస్తున్న సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం భారతి, విస్తారణాధికారి కెవీఎస్ఎస్ మూర్తి, గారు, హౌసింగ్ ఏఈ రామ చక్రం, ఏపీఎం ఎం.డి జిలాని, ఏపీవో కె. నాగ శేష వేణి, తదితరులు పాల్గొన్నారు.





# ఇటుక బట్టీలు..బాల కార్మికులు బందీలు

- మసకబారుతున్న జీవితాలు
- కన్నెత్తి చూడని అధికారులు
- నీరు గారితున్న బాల కార్మిక చట్టాలు

**రౌతులపూడి, జనవరి 22 ( ప్రభాతవార్త ) :**

ముక్కు పచ్చలారని బాల కార్మికులు ఇటుక బట్టీలలో బందీలవుతున్నారు. వారి జీవితాలు మసకబారుతున్నాయి. 14 ఏళ్ల లోపు పిల్లలు బడిలో ఉండి విద్యాబుద్ధులు నేర్చుకునే పిల్లలు ఇటుక బట్టీలలో మట్టి ముద్దలు చేస్తున్నారు. అంతేకాకుండా వయస్సుకు తగ్గ బరువును కాకుండా అధిక బరువు కలిగిన మట్టి, ఇటుకులను ట్రాలీ తో లాగుతున్నారు. రేయి, పగలు లేకుండా చలి, మంచులో సైతం పనులు చేస్తున్నారు. పిల్లలను పనులు పెడితే చర్యలు తీసుకుంటామని చట్టాల వరకే తప్ప ఆచరణలో నీరుగారుతున్నాయి. వారికోసం రూపొందించిన విద్యా చట్టానికి వారు దూరమవుతున్నారు. రాష్ట్రాలు దాటి ఈ ప్రాంత ఇటుక బట్టీల్లో పనులు చేస్తున్న బాల కార్మికులను పట్టించుకునే అధికారులు కన్నెత్తి చూడని దాఖలాలున్నాయి. రౌతులపూడి, బలరామపురం, బంగారయ్య పేట, రాజవరం, శృంగవరం,మెరకచామవరం, పల్లపుచామవరం, పారుపాకలో రోడ్డు చెంతనే ఇటుక బట్టీలు ఏర్పడ్డాయి. ఎక్కడ ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. అయినప్పటికీ రెవెన్యూ, పోలీస్, విద్య, కార్మిక, పొల్యూషన్, అటవీశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. భూ బదలాయింపు, భూ రిజిస్ట్రేషన్ లేకపోయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా కు అనుమతులిచ్చేస్తున్నారు. అంతేకాకుండా 2 ఏళ్ల క్రితం బలరాంపురం శివారు ఇటుక బట్టీలో 14 ఏళ్ల లోపు బాలుడు ట్రాక్టర్ తిరగబడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గత ఏడాది నవంబర్లో బంగారయ్య పేట శివారు ఇటుక బట్టీలో ట్రాక్టర్ తిరగబడి అదే గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. ఇటుక బట్టీలలో ప్రమాదాలు జరుగుతున్న ఏ స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. పైగా ఇటుక బట్టీల నిర్వహణ దారులపై ఉదాసీనత గా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా వెలువడుతున్నాయి. బాల కార్మిక నిర్మూలన వ్యవస్థను ఆచరణలో అధికారులు నీరుగారిస్తున్నారని పలువురు బహిరంగంగా వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటుక బట్టీల్లో పనిచేసే బాల కార్మికులకు చెక్ పెట్టాలని పలువురు పేర్కొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**జగ్గంపేట ( గండేపల్లి) , జనవరి 22 ( ప్రభాతవార్త ) :**

ప్రభుత్వ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు. నియోజకవర్గంలోని కిర్లంపూడి, జగ్గంపేట మండలాల్లో ఆయన బుధవారం సుడిగాలి పర్యటన పర్యటన చేశారు. కిర్లంపూడి మండలంలో కిర్లంపూడి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. మండలంలోని బూరుగుపూడిలో సచివాలయాన్ని, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం జగ్గంపేట మండలంలోని మామిడాడలో గోకులం షెడ్డు ను ప్రారంభించారు. తదుపరి కాండ్రేగులలో ఉపాధి హామీ పథకంలో పనిచేసిన చెరువును పరిశీలించారు.మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాలను తనిఖీ చేసి ఆసుపత్రి అవరణంలోనూ, ప్రక్కనే విద్యా శాఖ కార్యాలయంలోను చెత్త ఉండటంపై వెటర్నరీ ఏడి తాతయ్య, ఎంపిడిఓ ఏవిఎస్ చంద్రశేఖర్ పై మండిపడ్డారు. గత శనివారం పరిసరాలను ఎందుకు శుభ్రపరచలేదని ప్రశ్నించారు. వెటర్నరీ సిబ్బంది 12 మందితో పరిసరాలను శుభ్రపరచాలని ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గాల పర్యటనలో భాగంగా ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె వి ఆర్ రమేష్,ఐసి డి ఎస్ సిడిపిఓ ఎమ్. పూర్ణిమ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొబ్బరి తోటల పునరుద్ధరణకు నిధులు మంజూరు : జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**కోనసీమ బ్యూరో, జనవరి 22 ( ప్రభాతవార్త ) :**
కొబ్బరి తోటలు పునరుద్ధరణ కార్యక్ర మంలో భాగంగా కొబ్బరి అభివృద్ధి బోర్డు నిధులతో ముదురు, కాయలు కాయని,రోగాల బారిన పడిన కొబ్బరి తోటలు స్థానే పునరుద్ధరణ కొరకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఉద్యాన అధికారులను ఆదేశించారు. కొబ్బరి తోటల పునరుద్ధరణ పై నియమింపబడిన జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ నందు బుధవా రం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమల్లో భాగంగా పునరు ద్ధణ పథకం జిల్లా స్థాయి కమిటి క్షేత్ర స్థాయి పరి శీలన పూర్తి చేసిందని తెలిపారు. జిల్లాలో ఉ ద్యాన శాఖ ద్వారా అమలు కాబడుతున్న కొబ్బరి తోటల పునరు ద్ధణ పథకాన్ని అర్హులైన రైతులను గుర్తించి పథక ప్రయోజనాలు లబ్ధిని చేకూర్చుతూ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. రానున్న ఏడాది కొరకు కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతు ఉ త్పత్తి దారుల సంఘాల ద్వారా కొబ్బరి తోటలో పునరు ద్ధరణ సంబంధిత ప్రతిపాదనలు రూపొందించి కొబ్బరి అభివృద్ధి బోర్డు నుండి మరిన్ని నిధులు జిల్లాకు కేటా యించేలా తద్వారా ముదురు తోట్ల పునరు ద్ధరణ పూర్తి స్థాయిలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ బృందం అమలాపురం మండలం లో ఇందుపల్లి గ్రామం, అంబాజీపేట మండలంలో వాకల గరువు, గంగలకుర్రు, పుల్లేటికుర్రు గ్రామాలలో అయినవిల్లి మండలంలో మాగం, క్రాప గ్రామాలలో ముమ్మిడి వరం మండ లంలోని లంక అఫ్ ఠాణే లంక గ్రామా లను యాదృ చ్ఛికంగా తనిఖీ నిర్వహిం చారన్నారు. జిల్లావ్యాప్తం గా 1000 హెక్టార్లలో కొబ్బరి తోటల పునరు ద్ధరణకు నిధులు మం జూరు కాగా స్థానికంగా ఉన్న జనరల్ కేటగిరీ లో 860 హెక్టార్లలో తోటలు పునరుద్ధరణకు అర్హుల ను గుర్తించడం జరిగింద న్నారు ఒక్కొక్క హెక్టార్కు రెండు సంవత్సరాల పాటు మొక్కల పెంపకా నికి ఈ పునరుద్ధరణ పథకం ద్వారా రూ. 53,500 లు అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బి. వి. రమణ, జిల్లా వ్యవసాయ అధికారి, కాకి నాగేశ్వర రావు, జిల్లా పట్టు పరిశ్ర మ అధికారి బి. గీతారా ణి, సీనియర్ శాస్త్రవేత్త ప్లాంటేషన్ పాథాలజీ, ఉ ద్యాన పరిశోధన స్థానం డా వి గోవర్ధన్ రావు, హెచ్ ఎన్. ఫీల్డ్ డెవ లప్మెంట్ అధికారి కొబ్బరి అభివృద్ధి బోర్డు విజ యవాడ, శ్రీ శరత్ ఉద్యాన అధికారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడా ప్రతిభను రాష్ట్ర, జాతీయస్థాయిలో చాటాలి : జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**కోనసీమ బ్యూరో, జనవరి 22 ( ప్రభాతవార్త )**
విద్యాభ్యాసంతో పాటుగా క్రీడలలోను క్రీడా స్ఫూర్తి, పోటీతత్వంతో క్రీడా ప్రతిభను చాటుతూ కోనసీమ జిల్లా పేరు ప్రఖ్యాతులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ క్రీడాకారులకు పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు కోన సీమ క్రీడో త్సవాలు ఆటలతో ఆరోగ్యం పేరిట జిల్లా స్థాయి విద్యార్థుల క్రీడా పోటీలు- 2025 బెలూన్లను ఎగర వేసి రన్నింగ్ క్రీడతో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాదని జీవితాల్లో ఉన్నత స్థానాలు చేరడానికి దోహదపడతా యన్నారు. యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి జిల్లాస్థాయిలో యువ క్రీడాకారులు క్రీడా పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లేలా క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులు ప్రోత్స హించాలన్నారు .ఆటల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణమని, క్రీడాస్ఫూర్తిని అలవరుచుకొని రాణించడం వల్ల భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు మార్గం సుగమం అవుతుంద న్నారు.ప్రశాంత వాతావరణంలో పోటీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ రెండు రోజులు ఈయొక్క ఈవెంట్లలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొం టూ విజేతలుగా నిలవాలన్నారు. తోలుతజ్యోతి



ప్రజ్వలన చేసి జాతీయ పథకాన్ని ఆవిష్కరించి విద్యార్థినీ విద్యార్థుల విన్యాసాలను ఆయన తిలకించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి ని శాంతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కోనసీమ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. 22 మండలాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న చక్కటి వేదికను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. క్రీడలు మానసిక ఒత్తిళ్లను తగ్గించి శారీరక దారుఢ్యానికి దోహద పడతాయని, స్ఫూర్తి దాయకంగా క్రీడలలో పాల్గొ నాలనారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా భావించి క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు.క్రీడలతో ఆరోగ్యం, మానసిక ఆనందం పొంద వచ్చునని,ప్రస్తుత యాంత్రిక జీవనవిధానంలో క్రీడల అభ్యసన చాలా అవసరమని విద్యార్థులు అభిరుచికి అనువైన క్రీడల్లో తగిన శిక్షణ ఇవ్వడం ద్వారా ముందంజలో నిలుస్తా రన్నారు.శాసన మండలి సభ్యుడు కే సూర్య నారా యణరావు మాట్లాడుతూ క్రీడలను గెలుపు, ఓటములకే పరిమితం చేయొద్దని, శారీరక, మానసిక ఉల్లాసం, ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశంగా ఆటలను గుర్తిం చాలన్నారు. చిన్నతనం నుండి క్రీడల పట్ల ఆసక్తిని పెం పొందించుకొని తల్లిదండ్రులు సహకారంతో జాతీయ స్థాయిలో గుర్తింపును పొందాలన్నారు. కోనసీమ ప్రాంతం నుండి రంకిరెడ్డి సాయిరాజ్ సాత్విక్ వంటి జాతీయ స్థాయి క్రీడాకారులుగా గుర్తింపు పొందడం మనకు గర్వకారణమన్నారు. అదే తరహాలో క్రీడా స్ఫూర్తిని పొంది క్రీడలలో రాణించాలన్నారు.స్థానికంగా చమురు సహజ వాయువు నిక్షేపాలను వెలుగు తీస్తున్న సంస్థల సహకారంతో మరింత ఘనంగా ఈ క్రీడ ఉత్సవాలను నిర్వహించాల న్నారు ప్రపంచ స్థాయిలో చారిత్రక అమలాపురం నుండి క్రీడాకారులు పాల్గొనేలా తీర్చిదిద్దాలని క్రీడ నిర్వా హకులను కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ నలీం భాష మాట్లాడుతూ చదువుల్లో రాణించాలంటే ఎంత శ్రద్ధ అవసరమో, అంత కంటే ఎక్కువ శ్రద్ధ క్రమ శిక్షణ, క్రీడల్లో రాణించడానికి అవసరమని స్పష్టం చేశారు. ప్రస్తుత పోటీ, బిజీతో కూడిన ఆధునిక ప్రపంచంలో క్రీడల ద్వారా వచ్చే శారీరక ఆరోగ్యం పూర్తిగా తగ్గిపోయగెలు పోటములకే క్రీడలను పరిమితం చేయరాదన్నారు క్రీడాకా రులను ప్రోత్సహిస్తూ అథ్లెటిక్ క్రీడ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఆరోగ్యంగా ఉన్న సమాజమే, అన్ని రంగాల్లోనూ పురోగతి సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే మాధవి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, ముఖ్య శిక్షకులు సురేష్ కుమార్ డీఎస్ఓ జీవీఎన్ సుబ్ర హ్మణ్యం, ఉప విద్యాశాఖ అధికారులు పి సూర్య ప్రకాష్ వివిధ ఈవెంట్లు ఇన్చార్జిలు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నీతి, విలువలతో పవన్ కళ్యాణ్ పాలన : ముద్రగడ క్రాంతి

**గోపాలపురం జనవరి 22, ( ప్రభాతవార్త ) :**
ఆంధ్ర రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న మంచిని, అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు ప్రతి జనసేన కార్యకర్త కృషి చెయ్యాలని కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం కుమార్తె, జనసేన పార్టీ నాయకురాలు ముద్రగడ క్రాంతి సూచించారు. మండల కేంద్రమైన గోపాలపురంలో క్రాంతి దంపతులు బుధవారం పర్యటించారు. ఈ మేరకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు వారికి దుస్సాలువా కప్పి, పూల మాలతో సన్మానించారు. ఈ సందర్భంగా గోపాలపురం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రాంతి మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నీతి, విలువలతో కూడిన పరిపాలన అందిస్తున్నారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయితీ రాజ్ శాఖ పనిచేస్తోందని చెప్పారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజాసేవలో పవన్ కళ్యాన్ కృషి చేస్తున్నారన్నారు. జనసేన పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు జనసేన కార్యకర్తలు కష్టించాలని సూచించారు. గోపాలపురం నియోజ కవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసిన



జనసేన ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజును ఆమె అభినందించారు. ఆపదలో ఉన్నవారికి అండగ నిలుస్తూ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న సువర్ణరాజు సేవలు ప్రశంసనీయమన్నారు. డీసీఎం పవన్ కళ్యాణ్ దృష్టిలో సువర్ణరాజుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తోన్న విమర్శలను తిప్పికొట్టాలని చెప్పారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలవడమే జనసేన సిద్ధాంతమని ముద్రగడ క్రాంతి చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉ పాధ్యక్షులు పోసిన గణపతి, నాయకులు మద్దాల సనారి, ఉమా మహేశ్వరరావ్, ప్రగడా రాంబాబు, నరేంద్ర, స్వామి, వడ్డీ రాంలీలాధర్, సూర్యభగవాన్, రమేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నరు.

## ఈ నెల 30న గుంటూరులో పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 22 ( ప్రభాతవార్త ) :**
పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించుచున్న 7వ పారా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ జనవరి 30న గుంటూరు నందు జరగుచున్నదని సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ విజయవాడ ప్రకటనలో తెలిపారు. కావున ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు చెన్నైలో జరిగే జాతీయ పారాఅథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనడానికి ఆసక్తి గల పారా: అథ్లెటిక్ విభిన్న ప్రతిభావంతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపిక చేయడం జరుగుచున్నదని, జిల్లా స్థాయిలో పారా అథ్లెటిక్ పాల్గొనేటట్లు తగు చర్యలు తీసుకోవలిసిందిగా తెలియజేసియున్నారు. పారా అథ్లెటిక్ విభిన్న ప్రతిభావంతులు పారా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనుటకు ఆసక్తి ఉన్నట్లయితే తమ పేర్లు నమోదు చేసుకొని పూర్తి వివరాలు తెలియజేయవలిసినదిగా తదుపరి ఇతర వివరములుకు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు. 9390131777, 9652458901బీ 9182877433. ప్రతీ పారా అథ్లెటిక్ విభిన్న ప్రతిభావంతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పీతల వేటకు వెళ్లి మత్యకారుడు మృతి

**మామిడికుదురు,జనవరి 22 ( ప్రభాతవార్త ) :**
మామిడికుదురు మండలం గోగన్నమఠం గ్రామానికి చెందిన మత్స్యకారుడు పెసింగు బ్రహ్మయ్య(49)పీతల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వలలో చిక్కుకొని మృతి చెందాడు.మృతుని కుమారుడు గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దీనిపై కేసు నమోదు చేసినట్టు నగరం ఏఎస్సై కృష్ణ బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి చెరువులో పీతల వేటకు వెళ్లిన బ్రహ్మయ్య మృతదేహాన్ని స్థానికులు



గుర్తించారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
**కంతేటి నికుంజ్ మదుర్, తండ్రి: కె శ్రీ హరి,** డి.నెం. 5 120, చాగల్లు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
డియర్ సార్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం చెట్లివానిపాలెం బ్రాంచ్ నుండి
శ్రీ. కంతేటి నికుంజ్ మదుర్ గారు పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ ఫైనాన్స్ అకౌంట్ నెం. 0894619000253 | 19-01-2018 తేదీన రూ.21,00,000.00/- | రూ. 23,56,947.46/- | 9.35% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని 13-01-2025 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.23,56,947.46/- (అక్షరాల ఇరవై మూడు లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల నలభై ఏడు రూపాయల నలభై ఆరు పైసలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

విశాఖపట్నం జిల్లా, జివిఎమ్‌సి పరిధి, అనకాపల్లి ఎస్ఆర్‌ఓ, పరవాడ మండలం, భరణికం గ్రామం, సర్వే నెం.100/3పి, ఎల్.పి. నెం: 124/2016 ద్వారా ఉడా అమోదించిన లేఅవుటు, పద్మనాభ గార్డెన్స్, ప్లాట్ నెం. 182పి లోని **200 చ||గ|| లేదా 167.2 చ||మీ|| స్థలంతో అందులో నిర్మించిన బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు:** 40 అ|| వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.183పి స్థలం, **పడమర:** ప్లాట్ నెం. 182పి స్థలం, **ఉత్తరం:** ప్లాట్ నెం. 181పి స్థలం. **కొలతలు: తూర్పువైపు:** 36'0" అ|| లేదా 10.96 మీ||, **దక్షిణంవైపు:** 50'0" అ|| లేదా 15.23 మీ||, **పడమరవైపు:** 36'0" అ|| లేదా 10.96 మీ||, **ఉత్తరంవైపు:** 50'0" అ|| లేదా 15.23 మీ||. **టైటిల్ హోల్డర్: కంతేటి నికుంజ్ మదుర్.**

తేది: 20-01-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# వేమన పద్యాల లోని జ్ఞానం ఆవశ్యకత ప్రచారం



**గండేపల్లి , జనవరి 22 ( ప్రభాతవార్త ) :**
వేమన దైవాంశ సంభూతుడు అని వేమన భగవాన్ అని గ్రంథం లో వ్రాశారని నేటి తరంకు వేమన పద్యాల జ్ఞాన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీ అధ్యక్షులు శేఖర్ బాబు అన్నారు. గండేపల్లి మండలం కె.గోపాల పురం,ఎన్.టి రాజాపురం,గండేపల్లి గ్రామాలలో "నిగూఢ తత్వార్థ బోధిని " గ్రంథం",త్రైత సిద్ధాంత భగవద్గీత" గ్రంథముల ప్రచారం నిర్వహించారు.వేమన పద్యం వేయి విధములు అర్థాలు అమరి ఉండవచ్చు కానీ శోధించి చూస్తే అంతా ఆత్మ జ్ఞానమే ఉంటుందని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ద్వారా తెలిసిందన్నారు. సృష్టి లో అందరికీ వర్తించేలా వేమన తన పద్యాల లో దైవ జ్ఞానం ను ఉంచారన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు సత్యవతి , దేవి, శాంతి , శోభారాణి, సత్యనారాయణ, భరత్,అన్నవరం,ఆది బాబు,సోమ నాయుడు,వాసు తదితరులు పాల్గొన్నారు.

# తీర ప్రాంతంలో కాలుష్యం పై చర్యలు తీసుకోవాలి : డిప్యూటీ సీఎంకు మల్లాడి లేఖ

**కాకినాడ రూరల్ , జనవరి 22 ( ప్రభాతవార్త ):**
కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జనసేన నాయకుడు మల్లాడి రాజేంద్రప్రసాద్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి లేఖ రాశారు. పర్యావరణ ప్రేమికులుగా, పరిరక్షకులుగా మీరు తీసుకుంటున్న చర్యలకు సమాజం నుండి భారీ స్పందన వస్తుందన్నారు. కాకినాడ తీర ప్రాంతంలో ఉన్న పరిశ్రమలు తమ వ్యర్థాలను సముద్రంలోకి వదులుతుండటంతో మత్స్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, వ్యర్థాలను శుభ్రం చేసి, కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం నిర్ణీత ప్రదేశంలో వదిలివేస్తే తద్వారా మత్స్య సంపదకు ఇబ్బంది కలగదన్నారు.
ఓఎన్ జీసీ, రిలయన్స్ కంపెనీల చమురు, గ్యాస్ నిక్షేపాల వెలికితీత వల్ల సముద్ర, నదీ జలాలు కలుషితమవుతున్నాయని లేఖ ద్వారా వివరించారు. తీరప్రాంతం, గోదావరి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారని, ఈ కలుషిత వ్యర్థాల కారణంగా మృత్యువాత పడుతున్న అరుదైన ఆలివ్ రిడ్లీ తాబేళ్లను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రజలు కోరుతున్నట్టు తెలిపారు. ఈ విషయంపై క్షుణ్ణంగా విచారణ జరిపి, తక్షణ చర్య తీసుకోవాలని పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు.



# జాతీయ క్రీడలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు స్టేడియం సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ సన్మోహన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 22 ( ప్రభాతవార్త ) :**
కాకినాడ జిల్లా స్పోర్ట్స్ ఆథారిటీ స్టేడియంలో ఫిబ్రవరి 15 నుండి 28వ తేదీ వరకూ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించుదుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రం గా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికా రులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలక్టరే ట్, కోర్టు హాలులో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణకు సన్నాహక ఏర్పాట్లపై జిల్లా కలక్టర్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్- 2024-25 ను కాకినాడ డిఎస్ఏ స్టేడియంలో నిర్వహిం చనున్నారని, ఈ క్రీడలలో వివిధ రాష్ట్రాల నుండి సుమారు వెయ్యి క్రీడాకారులతో 40 టీములు పాల్గొంటాయని తెలిపారు. ఈ జాతీయ స్థాయి క్రీడల ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు స్టేడియంను సిద్ధం చేయాలని, క్రీడాకారులకు అవసరమైన వసతి,



భోజన, రవాణా ఏర్పాట్లను ఎటువంటి లోపాలు లేకుండా కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన హాకి టర్ఫ్ చుట్టూ గ్యాలరీలు, క్రీడాకారులకు డ్రెస్ చేంజింగ్ రూంలు, లైటింగ్ , క్రీడాకారులు, ఎంపైర్లు, క్రీడల నిర్వహణ అధికారులు బస కొరకు గదులు తదితర సదుపాయాలను రాష్ట్ర బేవరేజస్ కార్పోరేషన్ ద్వారా రూ. 8.00 కోట్లు నిధులు స్పాన్సార్ చేసేందుకు ప్రతిపాదిస్తూ డిపిఆర్ సిద్ధం చేయాలని ఎస్ఈ ,ఆర్. & బి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిలను కోరారు. టోర్మమెంట్ నిర్వహణకు సంబంధించి ప్రధాన కమిటీ, వివిధ అంశాల సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తదుపరి ఫిబ్రవరి 2 నుండి 5 వరకు వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా ప్రాంగణములో టెన్నిస్ అసోసియేషన్ నిర్వహించ నున్న జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించి, పని చేయని లైట్స్ రిపైర్ చేయించమని మున్సిపల్ కార్పోరేషన్ అధికారులను ఆదేశించారు. అలాగే ఫిబ్రవరి 7 నుండి 10 వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియంలో రాష్ట్ర స్థాయి వ్యాయమ ఉ పాధ్యాయుల క్రీడలు నిర్వహణ ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జె.వెంకట్రావు, డిఎస్డిఓ బి.శ్రీనివాసకుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ జె.కాంతు, డిఈఓ పి.రమేష్, ఆర్టిఓ జి.శివ రెడ్డి, జిల్లా హాకీ అసోషియేషన్ డైరక్టర్ వి.రవిరాజ్, రాష్ట్ర పిఈటిల సంఘం అధ్యక్షులు ఎల్.జార్జి, రాష్ట్ర టెన్నీస్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీరామ్ కుమార్, స్పాన్సరింగ్ సంస్థలు అపోలో, మెడికవర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన జెసి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 22 ( ప్రభాతవార్త ) :**
76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే క్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణాన్ని ఏర్పాట్లు చెయ్యడం జరుగుతోందను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. బుధవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుక లు నిర్వహించేందుకు ఏర్పాట్లను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిం చేందుకు కలక్టర్ ఆదేశాల మేరకు ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్‌ను అధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. జిల్లా కలెక్టరు ముఖ్య అతిథిగా జాతీయ జెండా ఎగురవేయడం జరుగు తుందన్నారు. వేడుకలకు వచ్చే అతిథులు సభావేదిక, తదితర ఏర్పాట్లను పరిశీలించామన్నారు. స్టేజ్ ఏర్పాటు బారికేడింగ్, వేడుకలు తిలకించేందుకు వచ్చే విధ్యార్థులకు గ్యాలరీల ఏర్పాటుపై చేశామన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్నాహ్నం 12 గంటల వరకు వేడుకలు నిర్వహించే క్రమం లో, ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ అభివద్ధి కార్యక్రమాల సమాహారంగా శాఖలు శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా, స్టేజి నిర్మాణం పై అధికారులకి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కతిక కార్యాక్రమాల కోసం వివిధ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన విద్యార్థులు జాతీయ స్ఫూర్తిని నింపే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, ఇతర జిల్లా అధికారులు నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# సుందరి మార్గం స్ఫూర్తికి ద్వారం ..



పెళ్లి కారణంగా ఆమె చదువు మధ్యలో ఆపాల్సి వచ్చింది. కానీ అది తాత్కాలికమే! తల్లి అయ్యాక ఆమె మళ్లీ తన చదువును పట్టాలెక్కించారు. సీఏ చేశారు. ఆపైన వ్యాపారవేత్తగా మారారు. అక్కడా విజయ వంతమై ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు సుందరి పాటిబండ్ల,

ఆఫీస్‌లో అడుగు పెట్టగానే రంగురంగుల పూల మొక్కల ఆహ్వానం పలుకుతాయి. గోడల పైన భారతీయ సంస్కృతి, ఇతిహాస సన్నివేశాలను తెలిపేలా అలంకరణ వస్తువులు.. బాల్యాన్ని గుర్తుచేసేలా గోళీలు ఆడుతున్న, సెలయేళ్ల ఒడ్డున సందడిచేస్తున్న పిల్లల పెయింటింగ్‌లు దర్శనమిస్తున్నాయి. సామగ్రి ఎంతో ఆహ్లాదకరంగా, ఆధునికంగా ఉంటుంది. 'ఇంతకీ ఇది ఎవరి ఆఫీసు' అంటారా? అందరిదీనూ! అదే.. రెడీమేడ్ సౌకర్యా లున్న 'కో వర్కింగ్ స్పేస్' ఈ ఆఫీసుని నిర్వహిస్తోంది ఐస్ప్రౌట్ సంస్థ. ఈ ఆలోచన వెనక కీలకవ్యక్తి సంస్థ సీఈఓ, సహవ్యవస్థాపకురాలు సుందరి పాటిబండ్ల.

**చదువు ఆగి.. మళ్లీ కొనసాగి...**

సుందరి సొంతూరు ఒంగోలు. అక్కడే తెలుగు మీడియంలో చదువుకున్నారు. పదిహేడేళ్లకే పెళ్లి కావడంతో చదువుకి బ్రేక్ పడినా.. పాప పుట్టాక చదువు మళ్లీ కొనసాగుతోంది. డిగ్రీ పూర్తి చేశాక చెన్నై వెళ్లి చార్టర్డ్ అకౌంటెన్సీ చేశారు. భర్త శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్‌లో వెటర్నరీ వైద్యులు. కూతురు స్నేహ సీఏ చేస్తోంది. సీఏగా సుందరిది 15 ఏళ్ల అనుభవం. ప్రాక్టీసు చేయాలంటే తన దగ్గరకు వచ్చే ఖాతాల నిర్వహణ, మార్కెటింగ్ వంటి అంశాల్లో సలహాలివ్వడమేకాక కార్యాలయాలు ఎక్కడ, ఎలా ఏర్పాటు చేయాలి.. అలంకరణ, వసతులు ఎలా ఉండాలి.. తదితర అంశాల్లో సూచనలు ఇచ్చేవారు. ఆమె ఆసక్తిని గమనించిన కుటుంబ సభ్యులు, స్నేహి తులు 'కో వర్కింగ్ స్పేస్' రంగంలోకి అడుగుపెట్టమని సలహా ఇచ్చారు. ఈ రంగంపై మరింత పరిశోధన చేసిన సుందరి.. 2017లో హైదరాబాద్‌లోని కొండా పూర్‌లో ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో దాన్ని హంగులతో సిద్ధం చేసి కార్యాలయానికి అద్దెకు ఇచ్చారు. ఆపై రోజు రోజుకూ అభివృద్ధి చేసుకుంటూ వెళ్లారు. హైదరాబాద్ లోనే 10 లక్షల చదరపుటడుగుల స్థాయికి కార్యాలయా లను విస్తరించారు. వీటితోపాటు విజయవాడ, బెంగ ళూరు, చెన్నై, గురుగ్రామ్, పుణెల్లో మరో 10 లక్షల చ.అ.కు పెరిగింది. సంస్థద్వారా 400 మందికి ఉపాధి కల్పిస్తుండగా.. వీరిలో 50 మందికి పైగా మహిళలే.

**కోవిడ్ కష్టాలు ఎదురైనా..** ఐటీ పార్కులు ఉండే చోట భవనాలను పూర్తిగా లేదా కొన్ని అంతస్తుల వరకూ అద్దెకు తీసుకుంటారు సుందరి. వాటిలో ఐటీ సంస్థలకు అనుకూలంగా అన్ని వసతులతో కూడిన కార్యాలయాలను అభివృద్ధి చేసి స్టార్టప్‌లు మొదలు పెద్ద సంస్థలకూ అద్దెకు ఇస్తారు. ఐస్ప్రౌట్ పుంజుకుంటున్న దశలో కోవిడ్ రూపంలో క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యాయి. వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందడుగు వేశారు. ఉద్యోగులు మళ్లీ ఆఫీసులకు రావడం మొదలయ్యాక



వీటికి డిమాండ్ పెరిగింది. 'ఆర్థిక మాంద్యం కారణంగా అమెరికా, యూకే వంటి దేశాల్లోని సంస్థలు తక్కువ వేతనాలకే నిపుణులైన మానవ వనరులు దొరికే భారత్‌వైపు చూస్తున్నాయి. కాబట్టి ఇక్కడ కో వర్కింగ్ స్పేస్ వ్యాపారం మరింత వృద్ధి చెందుతుంది' అంటారు సుందరి. వచ్చే రెండేళ్లలో దేశవిదేశాల్లో మరిన్ని నగరాల్లో ప్రారంభించి కార్యాలయాలకు 30 లక్షల చ.అ.కు విస్తరించాలనే లక్ష్యంతో ఉన్నారామె. 'ఎన్ని ఆస్తులు ఉన్నా, అమ్మాయిలకు విద్య చాలా అవసరం. పెళ్లి, పిల్లల కారణంగా కొన్నేళ్లు విశ్రాంతి వచ్చినా, తర్వాత కెరియర్‌లో ముందుకు వెళ్లి లక్ష్యాలను సాధించాలి. కెరియర్ కుటుంబం మధ్య సమతూకాన్ని పాటిస్తే విజయం సాధించవచ్చు' అనేది యువతరానికి సుందరి ఇచ్చే సూచన. □

# ఎంతందంగా ఉన్నావే.. ఎవరే నువ్వు !

## మోనాలిసా.. ఓ..మోనాలిసా!



**ఒక మందాకిని... ఒక ఐశ్వర్యరాయ్....వంటి తేనె కళ్ల సుందరి , నీలి కళ్ల సుందరిలను ఆకాశం నుంచి ఊడి పడ్డారా!? అనే విస్మ యం కలిగించిన సొగసుకత్తెలను వెండితెర మీద పరికించాము.**

ఇప్పుడు వారి కన్నా దీటైన పల్లెటూరి సొగసులాడి కుంభమేళాలో చూపరులకు అందంగా.. ఆకర్షణీయంగా అమాయకంగా తేనెకళ్ళతో పలకరిస్తోంది. అదేనండి ఆకర్షణీయ మోము... చిరు నవ్వులతో....ఆమె పూసలు తీసుకోరూ!? ..అన్న చూపులతో ఆకట్టుకుంది. ఇటీవల మహా కుంభమేళా జాతరలో పూసలు, పూసల దండలు అమ్ముకుంటూ ఒక బ్లాగర్ కంటపడింది. అతను ..ఆమె అందాలను తన కెమెరాలో బంధించాడు. మెడలో పూసల దండ సొగసుల కైదండ చిరునవ్వుల గంగ ఆమె సౌందర్యానికే పూర్యాయపదమా అనిపిస్తోంది. అలా ఆమెను చూడకుండా ఎవరూ తమ కళ్లను పక్కకు తిప్పలేరంటే నమ్మండి. వివరాల్లోకి వెళ్తే.. ఆమె ఎవరో కాదు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో విశేషంగా జరుగుతున్న మహాకుంభ మేళాను సందర్శించి పుణ్యస్నానాలు చేసి తరించే సాధుసంతులకు ,అఖండాలకు రుద్రాక్షలు, పూసలు అమ్ముతున్న మోనాలిసా. మోనాలిసా ఇండోర్ నివాసి, మహిళ. ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కానీ ఎంతోమంది పురుషులు ఆమె సెల్ఫీల కోసం ఎగబడేసరికి మిగతా పూసలోళ్లు



మోనాలిసా సహజ సౌందర్యానికి జనం ముగ్ధులౌతున్నారు. ఆమె వ్యాపారానికి ఆటంకం కలిగి స్తున్నారు. కుంభమేళాకు ఎందుకు వచ్చామో మరిచిపోయి ఆమె సెల్ఫ్ లకోసం తహతహలాడడమే విడ్డూరంగా ఉంది. ఇండోర్‌కు చెందిన మోనాలిసా భోంస్లే అనే టీనేజ్ అమ్మాయి మహా కుంభమేళాలో దండలు అమ్ముతున్నప్పుడు ఆమె చిరునవ్వు మరియు నీలి కళ్ల వైరల్ వీడియో కారణంగా ఇంటర్నెట్ సంచలనంగా మారింది. ఇది 15 మిలి యన్లకు పైగా వీక్షణలను సంపాదించింది. దండలు కొనడం కంటే సెల్ఫీలు కోరెవారే ఎక్కువయ్యారు.దాంతో ఆమె జీవనోపాధికి ఆటంకం కలిగి స్తుంటే ఆమె తన ఇంటికితిరిగి వెళ్ళిపోవాల్సి వచ్చింది.సౌందర్యారాధకులు ఆమెను తేనె కళ్ల సుందరిని చూసామన్న ఆనందంతో మరలుతున్నారు. □

## ఫ్యాషన్ ఫ్యాషన్

# లక్క గాజుల గలగలలు..












అలనాటి మహారాణులైనా, ఈనాటి పెళ్లికూతుళ్లైనా.. మహిళలంతా ఆ గాజుల అందానికి ఫిదానే. పండుగైనా, వివాహ వేడుకలైనా అతివల చేతులు వీటి మెరుపులతో తళుక్కుమనాల్సిందే. అవే భాగ్యనగరానికి వన్నె తెచ్చిన అందాల లక్క గాజులు. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ఆ గాజులు తాజాగా భౌగోళిక గుర్తింపును సొంతం చేసుకొన్నాయి. హైదరాబాద్ పాత బస్తీ అంటేనే గాజులకు ప్రసిద్ధి. అందులోనూ చార్మినార్ లాడ్ బజారులో దొరికే లక్కగాజులు స్థానికంగానే కాదు. అంతర్జాతీయంగా ఎంతో పేరుపొందాయి. వీటిని లక్కరాళ్ల గాజులుగానూ పిలుస్తారు. వీటి తయారీ కూడా ప్రత్యేకమే. కొలిమిపై కరిగించగా వచ్చే లక్కను వృత్తాకారంలో మలిచి గాజులుగా తయారుచేస్తారు. రంగురంగుల రాళ్లు, పూసలు, అందాలు వంటివాటితో వీటికి హంగులు అద్దుతారు. ఈ లక్క గాజులపై చేసే అలంకరణకు ఎటువంటి మెషీన్లు ఉపయోగించకుండా కవేలం చేతులతోనే చేస్తరు.ఈ హస్తకళ కుతుబ్‌షాహీ, నిజాంల కాలంలో ప్రారంభమైందట. ఆనాటి రాజకుటుంబీకుల మహిళలంతా వీటిపై మనసు పారేసుకునేవారట. తరతరాలుగా వస్తోన్న ఈ గాజుల తయారీమీదే నేటికీ 4 వేలకుపైగా కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. అలా తయారవుతున్న ఈ లక్క గాజులు ఆధునిక మహిళల్నీ మురిపిస్తునే ఉన్నాయి. అంతెందుకు ఇప్పటికీ పెళ్లిళ్లంటే నవ వధువుల మనసు వీటివైపే మళ్లుతుంది. అందాన్ని, సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ గాజులకు భౌగోళిక గుర్తింపు దక్కింది. అంటే. ఈ లక్కగాజులు మరింత మంది మహిళల చేతులను మరిపించనున్నాయి అన్నమాట.







## చెలి చిట్కా

✦ అరటికాయ ముక్కలుగా కోసేటప్పుడు తోలు తీసిన అరటికాయలను మజ్జిక కలిపిన నీళ్లలో ముంచండి. ఆ తర్వాత కోస్తే ముక్కలు నల్లబడవు. □

## వ్యథ

# సమగ్ర మార్పుకు శ్రీకారం చుట్టండి !



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** నన్ను మరణ భయం వెంటాడుతోంది. గత రెండు సంవత్సరాలుగా భయం, ఆందోళన తో బాధపడేదానిని. లిఫ్ట్, రైలులో ఎసి కోచ్, ఫ్లైట్ ఎక్కాలంటే విపరీతమైన భయం అవహించేది అందులో ఊపిరి ఆడకుండా పోతుం దన్న ఆందోళన ఉండేది. ప్రక్కన ఎవరైనా తోడు ఉండి ధైర్యం చెప్పి తీసుకెళితే, శరీరం అంతా చవాటపట్టేది. గుండె వేగంగా కొట్టుకోవడంతో పాటు పెదాలు తడారిపోయేవి. దీంతో నేను లిఫ్ట్, ఎసి కోచ్, ఫ్లైట్ ఎక్కడం పూర్తిగా మానేశాను. అయితే గత మూడు నెలల నుంచి ఎవరైన బంధువులు సన్నిహితులు చని పోయిన వార్త వినగానే గుండె వేగంగా కొట్టుకోవడం, చెమట పట్టడం తదితర లక్షణాలు ఆవహించేవి. 10 రోజుల క్రితం మా నాన్నమ్మ చనిపోయారు. ఆమె మా అందరితో మాట్లాడుతు హఠాత్తుగా క్రిందపడి పోయారు. ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స చేయించినా ప్రయోజనం లేకపోయింది. రెండు రోజులు వెంటిలేటర్స్ సహాయంతో ఉండి చనిపోయారు. అప్పటినుంచి నాలో భయం, ఆందోళన అధికం అయ్యింది. నేను కూడ చనిపోతానేమో అన్నీ అనుమానం వెంటాడు తున్నది. రాత్రుల్లో నిద్ర పట్టడం లేదు. భోజనం సహిం చడం లేదు. డాక్టరు వద్దకు వెళ్ళి పరీక్షలు చేయించుకున్నాను.అన్నీ నార్మల్‌గానే ఉన్నాయని చెప్పారు. అధిక బరువు విటమిన్‌ల లోపం ఉందని చెప్పారు. బరువు తగ్గడానికి వ్యాయామాలు చేయమని చెప్పి, విటమిన్ లోపం తగ్గడానికి మందులు రాసిచ్చారు. మందులు వాడుతూ సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ తీసుకోమని డాక్టరు సలహా ఇచ్చారు. నా వయస్సు 35 ఏళ్ళు, ఎంబిఎ చదివి ఓ కంపెనీలో పనిచేస్తున్నాను. నా ఎత్తు 56 అడుగుల రెండు అంగుళాలు బరువు 83 కిలోలు ఉన్నాను. మూడేళ్ళ క్రరితం పెళ్లయింది. ఇంకా పిల్లలు కలుగలేదు. నా భర్త ముంబాయిలో పని చేసునఓతన్నారు. వారం తేదా రెండు వారాలకు ఒకసారి వచ్చి రెండు రోజులుండి వెళాతారు. ఈ పరిస్థితులలో నేను అందరిలా ఉండేందుకు తగిన సలహా ఇవ్వండి.

**- ఒక సోదరి, విజయవాడ**



**జవాబు :** అమ్మా మీరు అనవసర భయం, ఆందోళనకు గురవుతున్నారు. అలాగే ఫోబియాతో బాధపడుతున్నారు. ఇటీవల అవి పెరిగి మరణ భయానికి దారితీశాయి. దీనికి పలు అంశాలు కారణం కావచ్చు. తొలి నుంచి మీరు మెతక స్వభావికావచ్చు. నమ్మకాలు సెంటిమెంట్లు పెంచి పోషించుకుని ఉండవచ్చు. బాల్యంలో ఏదైనా చేదు అనుభవం ఎదురై ఉండవచ్చు. దీనికి తోడు చదువు, పెళ్ళి, ఉద్యోగం, ఇతర అంశాల వల్ల ఒత్తిడిని ఎదుర్కొని ఉండ వచ్చు. ఇవన్నీ మానిసిక పరమైన అంశాలు అలాగే అధిక బరువు, విటమిన్ల లోపం మీ శారీరక సామర్థ్యాలపై ప్రతి కూల ప్రభావం చూపుతున్నది. అలాగే భర్త దూరంగా ఉండటం, పిల్లలు లేకపోవడం వల్ల అసంతృప్తి, నిరాశ, నిస్పృహకు గురవుతున్నారు. అన్నీ వెరసి మీ మానసిక స్థితిని చాల బలహీన వరిచాయి. కాబట్టి తక్షణం సైకాలజిస్టును కలసి కౌన్సెలింగ్ తీసుకోండి. కాగ్నె టివ్ బిహేవియర్ థెరపి, రిలాక్సేషన్ పద్ధతుల ద్వారా మీలో ఆత్మవిశ్వాసం, తట్టుకునే శక్తిని పెంచుతారు. అవసరం అయితే హిప్నో థెరపి చేసి భయం, ఆందోళన ఫోబియా తగ్గిస్తారు. డాక్టరు సలహా పాటిస్తూ మందులు వాడుతూ, వ్యాయామాలు చేస్తూ శారీరక శక్తిని పెంచుకోండి. పిల్లలు పుట్టకపోవడానికి కారణం తెలుసుకోండి. మీ భర్తతో సాన్నిహిత్యం పెంచుకునే మార్గం అన్వేషించండి. మొత్తం మీద జీవనశైలిని మార్చుకుని సంబంధ బాంధ్యవ్యాలను పెంచుకోవడానికి కృషి చేయండి. మీ సమస్య తగ్గి పోతుంది. □

## 'రసబలీ' మిఠాయి

ఒడియా ప్రసిద్ధ పిండివంటల్లో 'రసబలీ' మిఠాయి ఒకటి. దీన్నెలా చేయాలంటే.. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో రెండు కప్పుల పాలు పోసి, కాస్త కుంకుమ పువ్వు వేయాలి. సన్న సెగ మీద పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. అందులో అర కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరో పాత్రలో కప్పు పంచదార వేసి.. అది కరిగాక, పావు చెంచా యాలకుల పొడి వేసి.. కలియ తిప్పి దించేయాలి. మరోపాత్రలో కప్పు తురిమిన పనీర్. చెంచా చొప్పున ఉప్మా రవ్వ, గోధుమ పిండి వేసి బాగా కలిపితే.. మెత్తటి పిండిలా తయారవుతుంది. దాన్ని నిమ్మకాయంత భాగాలుగా చేసి, టిక్కీలుగా ఒత్తుకవోఆలి. సైజు, మందం అన్నీ సమానంగా ఉండేట్లు చేసి, కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటిని టిష్యూ పేపర్ మీదికి తీస్తే.. అదనంగా ఉన్న నూనె పీల్చేసుకుంటాయి. ఈ టిక్కీస్‌ను మరిగించిన పాలలో వేయాలి. అరగంట నానితే సరి. తియ్యటి రసబలీ మిఠాయి సిద్ధమైపోతుంది. సులువైన ఈ స్వీటు సూపర్ టేస్టీగా ఉంటుంది. తిని ఆనందించడమే తరువాయి. □



## కర్పూరం ఎందుకంటే..

కర్పూరం సిన్నమోమం కర్పూర చెట్టు నుంచి తయారవుతుంది. ఇది లడ్డూ, ఖీర్, హల్వా, బర్ఫీ లాంటి స్వీట్ల రుచిని రెట్టింపు చేస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. కొన్ని ప్రాంతాల విందు భోజనం తర్వాత అరుగుదల సమస్య తలెత్తకుండా కాస్త కర్పూరం సేవిస్తారు. కుంకుమపువ్వుల కర్పూరాన్ని కూడా చాలా తక్కువ పరిమాణంలో వాడాలి. మోతాదు మించితే విషతుల్యమై వాంతులు, వికారం, తల తిరగటం వంటి సమస్యలొస్తాయి. పిల్లలకు మరీ ప్రమాదం. అలాగే సెంట్లు, కలరా ఉండలు వంటివాటిల్లో ఉపయో గించే కర్పూరం వంటకు నిషిద్ధం. రసాయనాలు, హానిచేసే పదార్థాలు లేకుండా ఆహారం కోసం తయారుచేసిన కర్పూరాన్ని మాత్రమే వాడాలి. దీన్ని మిఠాయిలోనే కాదు.. సౌందర్యసాధనలు, సుగంధద్రవ్యాలు, మందులు, అత్తర్లలోనూ వాడతారు. క్రిమినాశినిగానూ పని చేస్తుంది. ఆహ్లాదం గొల్పుతూ స్వచ్ఛతను. తాజాదనాన్ని తెచ్చే ఈ పరిమళం వ్యతిరేక శక్తులను పోగొట్టి ఆధ్యాత్మికతను పెంచుతుందని నమ్ముతారు. కర్పూరం డబ్బా మూత గట్టిగా బిగించుకుంటే ఆవిరైపోతుంది. □



# సాయి సన్నిధియే పెన్నిధి

ఆధ్యాత్మికం



మానవులు చేయలేని పనిని మహనీయులు చేస్తారు. చేస్తామని చాటింపు వేయించుకోరు. అంతా దైవలీల అంటారు సాయివంటి సద్గురువు. సాయి భక్తులకు సాయి సన్నిధియే పెన్నిది. రవి కాంచనిచోట, కవి గాంచును కదా! అని అంటారు. ఈ యాంత్రిక యుగంలో డాక్టర్లు కూడా నయం చేయలేక చేతులు ఎత్తివేస్తారు. ఆ సమయంలో సాయి తన కరుణ కిరణాన్ని ప్రసరింపచేయవచ్చును. ఒక డాక్టరుకు, అందునా పిల్లల ప్రత్యేక నిపుణుడైన అతనికి వివాహం అయింది. పిల్లవాడు జన్మించాడు. పుట్టిన రెండు నెలల నుండిరాత్రులందు ఏడ్చేవాడు. ఆ డాక్టరు కారణాన్నితెలుసుకోలేకపోయాడు. తోటి డాక్టర్లు కూడా కారణాన్ని తెలుసుకోలేకపోవటమే కాదు, ఆ పసిబాలుని రోదనను (రాత్రులందు) ఆపలేకపోయారు. డాక్టరుగారికి, ఆయన భార్యకు రాత్రులందు నిద్ర కరువైంది. భద్రావతిలో ఉండే ఆయన సోదరుడు షిరిడీ వెళ్లి ఊదిని తాయిత్తులో వేసి పట్టుకు వచ్చాడు. ఆ పసిబిడ్డకు ఆ తాయత్తును కట్టారు. అంతే, ఆబిడ్డడు ఏడుపుమానాడు, రాత్రు లందు సుఖంగా నిద్రించ సాగాడు. ఇది ఊదీ మహిమ. షిరిడీలోనే మురళీధర్ భికా ఉండేవాడు. ఆయనకు రెండున్నర సంవత్సరములున్న బిడ్డ ఉన్నది. ఒకసారి ఆ బిడ్డ అనారోగ్యం పాలైంది. సాయినాథుని ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షలన్నీ చేసారు. వ్యాధిని నిర్ధారించ లేకపోయారు. బిడ్డను ఇంటికి పంపివేసినారు. బిడ్డను ఇంటికి తెచ్చినా వైద్యుడేడి? వైద్యం ఏది? షిరిడీలో ఉన్న ప్రముఖ డాక్టర్ గోండ్కరుకు చూపించారు. సాయిబాబా ఇచ్ఛపైనే ఆ బిడ్డ బ్రతికి బట్ట కట్టేది అని చెప్పాడు ఆ డాక్దరు. అది మే నెల. ఇక వైద్యులకే వైద్యుడైన సాయి సన్నిధి ద్వారా మాయికి వెళ్ళారు. బాబా ఆసీనుడైన బండ వద్ద బిడ్డ నుంచి, ధునికి ఎదురుగా గల సాయిఫోటోను ప్రార్థించసాగారు. కన్నీటికి దైవం కరుగుతాడో లేదో తెలియదు గాని సాయి కరిగిపోయాడు. వారు సాయిని ప్రార్థించి బిడ్డ వద్దకు వెళ్ళారు. ఆ బిడ్డ అక్కడ లేదు. వారు గాబరాపడ్డారు. చుట్టూ చూడగా అక్కడికి దగ్గరలోనే ఇతర చిన్న పిల్లలతో ఆడుకుంటోంది వారి పసి బిడ్డ. ఆ తల్లిదండ్రుల కృతజ్ఞతా పూర్వక ఆనంద భాష్పాలు సాయినాథుని పాదయుగళిని కడిగివేస్తాయని అనిపించింది చూచు వారలకు !

**- యం.పి.సాయినాథ్**

# యూఫోరియా మ్యూజికల్ నైట్‌కి అందరూ ఆహ్వానితులే..

బ్లడ్ డొనేషన్ సొసైటీకి చాలా గొప్ప డొనేషన్. మీరు ఇచ్చే ప్రతిరక్తపు బిందువు చాలా జీవితాలని నిలబెడుతుంది. ఈ గొప్ప కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షోని నిర్వహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ కుటుంబసమేతంగా వచ్చి ఈ షోలో పాల్గొనాలని కోరుకుంటున్నాను. ఆడియన్స్ ఖర్చు చేసిన ప్రతి ఒక్క రూపాయి తిరిగి సమాజ సేవకే ఉపయోగపడుతుంది అన్నారు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షో జరగనుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్, ఎన్టీఆర్ ట్రస్ట్ సిఈవో రాజేంద్ర కుమార్, ఎన్టీఆర్ ట్రస్ట్ సివోవో గోపి పాల్గొన్నారు. ప్రెస్ మీట్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి మాట్లాడుతూ, మా ఆహ్వానం అంగీకరించి ఇక్కడికి విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు. నాన్న నందమూరి తారక రామారావు అలా పిలిస్తే మీకు ఇష్టం ఉండదు. మన అన్నగారు నందమూరి తారక రామారావు ఆయన చాలా కష్టపడి పైకి వచ్చిన మహోన్నత వ్యక్తి. ప్రజలే దేవుళ్ళు అని భావించి బడుగు బలహీన వర్గాల కోసం, రాష్ట్ర ప్రజల కోసం వాళ్ళ భవిష్యత్తు కోసం ఏమీ ఆశించకుండా రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ప్రజల కోసం



విప్లవాత్మకమైన పథకాలను ఎంతో ధైర్యంతో ముందుకు తీసుకువెళ్లారు. రెండు రూపాయలకి కిలో బియ్యం, ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు.. ఇలా ఎన్నో పథకాలు తెలుగు జాతిని, ప్రజల్ని మనసులో పెట్టుకొని ముందుకు తీసుకువెళ్లారు. మన ప్రజా నాయకుడు నారా చంద్రబాబునాయుడు, ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజలకు విద్య, వైద్య, ఆరోగ్యం అందుబాటులో వుండాలని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌ని స్థాపించారు. అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం సహాయం తీసుకోకుండా 28యేళ్లుగా ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఎన్టీఆర్ ఆశయాలని ట్రస్టు పాటిస్తోంది. ఆయన కలలని నెరవేర్చడానికి మేము ఎప్పుడూ ముందుంటాం. 2013లో వచ్చిన పైలన్ తుఫాన్, 2014లో వచ్చిన హుదూద్ తుఫాన్, 2018 కేరళ వచ్చిన తుఫాన్ సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ముందు అడుగేసి ప్రజల కావాల్సిన సహాయం అందించింది. ట్రస్ట్ ద్వారా ప్రజాసేవాలో అందరికంటే ముందుటాం. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా, జెనిటిక్ డిసార్డర్ తలసేమియాతో చాలా మంది పిల్లలు, పెద్దలు బాధపడుతున్నారు. ఈ వ్యాధి వున్న వారికి బ్లడ్‌లో హిమోగ్లోబిన్ చాలా తక్కువగా వుంటుంది. ఊపిరి పీల్చుకోవడానికి కూడా ఇబ్బంది పడుతుంటారు. ఇది తీవ్రంగా వచ్చినప్పుడు రక్త మార్పిడి వెంటనే జరగాలి. దీనికి చాలా రక్తం అవసరం. బ్లడ్ డొనేషన్‌పై ప్రజల్లో చాలా అపోహాలు వున్నాయి. బ్లడ్ డొనేషన్ చేయడానికి భయపడాల్సిన అవసరం లేదు. నిపుణులు అన్ని పరిశీలించిన తర్వాత బ్లడ్ తీసుకుంటారు.

బ్లడ్ డొనేషన్ సొసైటీకి చాలా గొప్ప డొనేషన్. మీరు ఇచ్చే ప్రతిరక్తపు బిందువు చాలా జీవితాలని నిలబెడుతుంది. అది ప్రజలు గుర్తించాలి. ఈ గొప్ప కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి మాకు ముందు గుర్తుకు వచ్చింది ఎస్ తమన్. సారీ నందమూరి తమన్ (నవ్వుతూ). మా టీం ఆయన్ని కలసిన వెంటనే ఆయన ఒప్పుకున్నారు. మా ట్రస్ట్ తరపున ఆయనకి హృదయ పూర్వక ధన్యవాదాలు. ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షోని నిర్వహిస్తున్నాం.

# 'బ్యాడ్‌బాయ్ కార్తీక్' ఫస్ట్ లుక్ రిలీజ్

హీరో నాగశౌర్య ప్రస్తుతం ఓ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఈ మూవీకి రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మిస్తున్నారు. నాగశౌర్య పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. ఈ చిత్రానికి బ్యాడ్ బాయ్ కార్తీక్ అనే పవర్ ఫుల్ టైటిల్‌ని ఖరారు చేశారు. టైటిల్ నాగ శౌర్య క్యారెక్టర్ ఇంటెన్స్ నేచర్‌ని సూచిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వ్యాన్ వెనుక కూర్చుని ఇంటెన్స్ లుక్‌తో ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. అతని నుదిటిపై రక్తంతో కూడిన మూడు గోవింద నామాలు, చేతులపై రక్తపు మరకలు కనిపిస్తున్నాయి. వ్యాన్‌పై వున్న స్టిక్కర్ హైదరాబాద్‌లో బాద్ అనే పదాన్ని తొలగించడం అతని పాత్ర దూకుడు స్వభావాన్ని, యాక్షన్‌ప్యాక్డ్ స్టయిల్‌ని సూచిస్తుంది. ఈ చిత్రంలో నాగశౌర్య జోడిగా విధి హీరోయిన్‌గా నటిస్తోంది. సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పని చేస్తున్నారు. సంగీత దర్శకుడు హారిస్ జయరాజ్ తెలుగు సినిమాకు కమ్ బ్యాక్ ఇస్తూ మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్ కాగ, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. షూటింగ్ కంప్లీట్ కావస్తున్న ఈ చిత్రం ఇంట్రస్టింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో ప్రమోషన్స్‌ని ప్రారంభించింది. రెగ్యులర్ అప్‌డేట్స్‌తో రాబోతున్నారు మేకర్స్. నటీనటులు: నాగ శౌర్య, విధి, సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, పృథ్వీ, అజయ్, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్ చంద్ర, శివన్నారాయణ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్) నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి బ్యానర్: శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ డీవోపీ: రసూల్ ఎల్లోర్ సంగీతం: హారిస్ జైరాజ్ ఆర్ట్: రామాంజనేయులు ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఫైట్స్: సుప్రీమ్ సుందర్, పృధ్వి, కొరియోగ్రాఫర్స్: రాజు సుందరం, శోబి మాస్టర్, విజయ్ పోలంకి, శిరీష్ లిరిక్స్: చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, కృష్ణకాంత్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శంకర్, పీఆర్వో: వంశీశేఖర్.



# 'బాబీ డియోల్'కు మరో ఆఫర్!

'బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌కి ప్రస్తుతం టైమ్ బాగా కలిసి వస్తోంది. యానిమల్ సినిమాతో ఫామ్‌లోకి వచ్చిన ఆయన రీసెంట్‌గా 'డాకు మహారాజ్'తో తెలుగు తెరకు నేరుగా పరిచయం అయ్యారు. పైగా 'డాకు మహారాజ్'కి విలన్‌గా బాబీ డియోల్ తన పాత్రలో ఒదిగిపోయారు. ఇప్పుడు బాబీ డియోల్‌కి మరో క్రేజీ ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రాబోతున్న సినిమా 'స్పిరిట్'. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. కాగా ఈ సినిమాలో బాబీ డియోల్ సీరియస్ పోలీస్ ఆఫీసర్ గా నటించనున్నాడని, పైగా సినిమాలో బాబీ డియోల్ పాత్ర బాగా పాజిటివ్‌గా సాగుతుందని తెలుస్తోంది. ఇక ఈ చిత్రాన్ని టిసిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అన్నట్టు 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమాగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తోంది. అన్నట్టు హార్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమా కోసం ఇప్పటికే సాంగ్స్‌ను కంపోజ్ చేయడం స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. 'స్పిరిట్' చిత్రానికి సంబంధించిన స్పెషల్ సాంగ్‌ను కూడా ఆల్ రెడీ కంపోజ్ చేశారట.



# చివరి దశలో 'త్రిబాణధారి బార్బరిక్' షూటింగ్

కంటెంట్ బేస్డ్, యూనిక్ కాన్సెప్ట్ చిత్రాలను ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. కొత్త పాయింట్‌ను సరికొత్తగా చెప్పే మేకర్ల కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే 'త్రిబాణధారి బార్బరిక్' అంటూ సరికొత్త పాయింట్‌తో రాబోతున్నారు. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న 'బార్బరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహా, సాంచి రాయ్, ఉదయ భాను,సత్యం రాజేష్, క్రాంతి కిరణ్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేశాయి. సత్య రాజ్, వశిష్ట, సత్యం రాజేష్ ఇలా ప్రతీ ఒక్కరి పాత్రలకు ఎంత ప్రాముఖ్యత ఉందో టీజర్ చూస్తే తెలుస్తోంది. మరీ ముఖ్యంగా సత్య రాజ్ కనిపించిన తీరు, డిఫరెంట్ లుక్స్, నటించిన విధానం ఈ సినిమాకు హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది. టీజర్‌లోని విజువల్స్, ఆర్ఆర్, మేకింగ్ స్టాండర్డ్స్ అన్నీ కూడా నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి. ఈ చిత్రానికి ఇంఫ్యూజన్ బ్యాండ్ ఇచ్చిన మ్యూజిక్ ఆర్ఆర్, కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా వర్క్, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ ప్రత్యేక ఆకర్షణకానుంది. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు మేకర్లు ప్లాన్ చేస్తున్నారు. తారాగణం: సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహా, సాంచి రాయ్, ఉదయ భాను, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, విటివి గణేష్, మొట్టా రాజేంద్ర. సాంకేతిక బృందం: బ్యానర్: వానర సెల్యూలాయిడ్, రచన, దర్శకత్వం: మోహన్ శ్రీవత్స, నిర్మాత: విజయపాల్ రెడ్డి అడిదల, సమర్పణ: మారుతీ టీమ్ ప్రోడక్ట్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: రాజేష్, లైన్ ప్రొడ్యూసర్: సురేష్ డీఓపీ: కుశేందర్ రమేష్ రెడ్డి సంగీతం: ఇంఫ్యూజన్ బ్యాండ్ ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్, ఆర్ట్ డైరెక్టర్: శ్రీనివాస్ పున్నాస్ ఫైట్స్: రామ్ సుంకర కాస్ట్యూమ్ డిజైనర్: మహి దేరంగుల పిఆర్ఒ: సాయి సతీష్.





ప్రియాంకా అరుళ్ మోహన్ నయా లుక్

# 'తండేల్' థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ లవ్ సాంగ్

యువ సామ్రాట్ నాగ చైతన్య మచ్ అవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తండేల్. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్లు బ్లాక్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి సెన్సేషనల్ హిట్ అయింది. రీసెంట్‌గా రిలీజైన సెకండ్ సింగిల్ నమో నమః శివాయ సెన్సేషన్ క్రియేట్ చేసింది. థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. తండేల్ థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ లవ్ సాంగ్ హైలెస్సో హైలెస్సా జనవరి 23న రిలీజ్ కానుంది. సముద్ర తీరంలో రగ్గడ్ లుక్‌లో లవ్లీ స్మైల్‌తో నిలుచున్న నాగచైతన్య, ఎదురుగా బ్యూటీఫుల్‌గా డ్యాన్స్ చేస్తూ సాయి పల్లవి కనిపించిన సాంగ్ అనౌన్స్మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు, షామ్‌దత్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. తండేల్ ఫిబ్రవరి 7న విడుదల కానుంది. నటీనటులు: నాగ చైతన్య, సాయి పల్లవి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: చందూ మొండేటి, సమర్పణ: అల్లు అరవింద్, నిర్మాత: బన్నీ వాసు, బ్యానర్: గీతా ఆర్ట్స్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్ డీవోపీ: షామ్‌దత్, ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల పీఆర్వో: వంశీ శేఖర్.



# 'రజాకార్' మీట్ ది ప్రెస్

బాబీ సింహా, వేదిక, అనిష్కత్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రజాకార్. ఈ చిత్రాన్ని సమర్‌వీర్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. యాటా సత్యనారాయణ దరకత్వం వహించారు. గతేడాది థియేటర్స్‌లో రిలీజై మంచి విజయాన్ని అందుకున్న రజాకార్ సినిమా ఈ నెల 24వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో వరల్డ్ డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ, సినిమాలను డబ్బు కోసం, ఎంటర్ టైన్ మెంట్ కోసం చేస్తుంటారు. కానీ మేము రజాకార్ సినిమాను ఒక బాధ్యతతో చేశాం. నిజాం పాలనలో రజాకార్లు సాగించిన అకృత్యాలను కళ్లకు కట్టినట్లు చూపించాలనే ప్రయత్నంచేశాం. రేపటి తరాలు రజాకార్ల అకృత్యాలను తెలుసుకోవాలి. మరోసారి అలాంటి వారు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. ఈ సినిమా నిర్మించే క్రమంలో నాకు ఎన్నో బెదిరింపులు వచ్చాయి. నన్ను నా కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారు. కానీ నేను భయపడలేదు. సినిమాను నిర్మించాను. ఐఎండీబీలో 9.5 రేటింగ్ వచ్చింది. గోవా ఫిలిం ఫెస్టివల్‌లో సన్మానం చేశారు. మా టీమ్, మా డైరెక్టర్ యాటా సత్యనారాయణ సపోర్ట్‌తో సినిమా సక్సెస్ ఫుల్‌గా ప్రేక్షకులకు రీచ్ చేయగలిగాం. సొసైటీకి ఇది నేను ఇచ్చిన కాంట్రిబ్యూషన్ అనుకుంటా. ప్రజల నుంచి వచ్చిన స్పందన నాకు ఎంతో సంతృప్తిని మిగిల్చింది. ఈ సినిమాను మరో ప్రొడ్యూసర్ చేయలేడని చెప్పగలను. ఇప్పుడు మన తెలుగు వారి ఓటీటీకే మూవీ ఇవ్వాలని ఆహాలోకి తీసుకొస్తున్నాం. ఈ నెల 24వ తేదీ నుంచి ఆహాలో మా సినిమా ప్రీమియర్‌కు వస్తోంది. మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం అన్నారు. నటి ఇంద్రజ మాట్లాడుతూ, రజాకార్ సినిమాను ప్రొడ్యూసర్ గూడూరు సత్యనారాయణ రెడ్డి ఎన్నో కష్టాలకు తట్టుకుని నిర్మించారు. దర్శకుడు యాటా సత్యనారాయణ పదేళ్లు ఈ మూవీ కోసం కష్టపడ్డారు. రజాకార్ల అకృత్యాలకు ఈ సినిమా గొప్ప డాక్యుమెంటరీ. మన నేల చరిత్ర గురించి తెలుసుకోవడం ఇక్కడ బతికే ప్రతి ఒక్కరి బాధ్యత. మతాలకు అతీతంగా ఈ సినిమాను ప్రతి ఒక్కరూ ఆహాలో చూడాలి. ఎందుకంటే ఇది హిందూ, ముస్లిం మతాల మధ్య విభేదాలు సృష్టించే మూవీ కాదు. చరిత్రలో జరిగింది జరిగినట్లు తెరకెక్కించారు. ముస్లిం జర్నలిస్ట్ క్యారెక్టర్ మా సినిమాలో గొప్పగా ఉంటుంది. అలాగే ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేసిన ఆరో నిజాం ఘనతను కూడా చెప్పాం. నేను ఈ సినిమాలో వీరనారి చాకలి ఐలమ్మ క్యారెక్టర్‌లో నటించాను. ఇలాంటి గొప్ప క్యారెక్టర్‌లో నటించే అవకాశం కల్పించిన మా డైరెక్టర్‌కి థ్యాంక్స్ చెబుతున్నా అన్నారు. నటుడు నాగమహేశ్ మాట్లాడుతూ, రజాకార్ చిత్రంలో నేను రాపాక రామచంద్రారెడ్డి అనే దేశ్ ముఖ్ క్యారెక్టర్‌లో నటించాను. చాలా క్రూరమైన పాత్ర ఇది. సినిమాలో కీలకమైన ఇలాంటి పాత్రలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడు యాటా సత్యనారాయణకి థ్యాంక్స్. ఆయన ఎంతో రీసెర్చ్ చేసి ఈ సినిమాను రూపొందించారు అన్నారు. డైరెక్టర్ యాటా సత్యనారాయణ మాట్లాడుతూ, మా రజాకార్ మూవీకి తెలుగుతో పాటు హిందీ, మరాఠీ, ఇతర భాషల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. 18 ఫిలిం ఫెస్టివల్స్‌కు అప్లై చేస్తే 15 ఫిలిం ఫెస్టివల్స్‌కు సెలెక్ట్ అయ్యింది. గోవాలో జరిగిన ఇఫ్ఫీలో బెస్ట్ ఇండియాడెబ్యూగా నమోదైంది, బెస్ట్ డైరెక్టర్‌గా నామినేట్ అయ్యాను. గోవాలో 75 దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు రాజాకార్ సినిమా చూసి అప్రిషియేట్ చేశారు. జైపూర్ ఫిలిం ఫెస్టివల్‌లో 72 దేశాల ప్రతినిధులు వచ్చి మా మూవీ చూశారు. ఇంత గొప్ప స్వాతంత్ర్యపోరాటం జరిగిందా అని వారంతా ఆశ్చర్యపోయారు. ఎన్నో అవార్డులు దక్కించుకుంది మా మూవీ అన్నారు. ఆర్ట్ డైరెక్టర్ తిరుమల తిరుపతి మాట్లాడుతూ, రజాకార్ సినిమాకు ఆర్ట్ వర్క్ చేసే అవకాశం ఇచ్చిన మా దర్శక నిర్మాతకు థ్యాంక్స్. చాలా పెద్ద స్పాన్ ఉన్న చిత్రమిది. ఇలాంటి హిస్టారికల్ మూవీకి ఆర్ట్ వర్క్ చేయడం ఎంతో హ్యాపీగా అనిపించింది. డైరెక్షన్ టీమ్, మా డైరెక్టర్ ఇచ్చిన ఇన్‌పుట్స్, మెటీరియల్ సపోర్ట్‌తో వర్క్‌చేశాను. ఈ సినిమా పూర్తయ్యాక నాకు సంతృప్తి కలిగింది అన్నారు.



# శరవేగంగా 'తమ్ముడు' షూటింగ్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ తమ్ముడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌లో నిర్మితమవుతున్న 56వ చిత్రమిది. ఈ చిత్రంలో లయ కీలక పాత్రను పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్‌లో తమ్ముడు సినిమా వస్తుండటం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. తమ్ముడు సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. సంక్రాంతి ఫెస్టివల్ బ్రేక్ లేకుండా శరవేగంగా చిత్రీకరణ జరుపుతున్నారు. ప్రస్తుతం సినిమా క్లైమాక్స్ సన్నివేశాలను రూపొందిస్తున్నారు. దర్శకుడు శ్రీరామ్ వేణు వీలైనంత త్వరగా హై క్వాలిటీతో మూవీ కంప్లీట్ చేసేందుకు శ్రమిస్తున్నారు. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను 'తమ్ముడు' సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు. త్వరలోనే తమ్ముడు సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు: నితిన్, లయ, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: కేవీ గుహన్, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి మ్యూజిక్: అజనీష్ లోకనాథ్, పీఆర్వో: వంశీ కాకా, జీఎస్ కే మీడియా బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: దిల్ రాజు, శిరీష్ రచన, దర్శకత్వం: శ్రీరామ్ వేణు.





బుధవారం ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను పరామర్శిస్తున్న కెటిఆర్, తలసాని, అజయ్ తదితరులు

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను పరామర్శించిన నేతలు

**సికింద్రాబాద్, జనవరి 22 ప్రభాతవార్త:** డెహ్రాడూన్ పర్యటనలో గుండె పోటుకు గురై, చికిత్స అనంతరం నగరానికి చేరుకున్న సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ టి. పద్మారావు గౌడ్‌ను బుధవారం మోండా మార్కెట్ టకారబస్తీలోని ఆయన స్వగృహంలో పెద్ద సంఖ్యలో నేతలు కలుసుకుని పరామర్శించారు. బీ.ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆయనను కలిసి పరామర్శించి కొన్ని రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని పద్మారావుకు సూచించారు. పద్మారావు గౌడ్‌ను పరామర్శించిన వారిలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పార్లమెంటు సభ్యులు రవిచంద్ర, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, నేతలు డాక్టర్ దాసోజు శ్రవణ్, బాల్క సుమన్ సలీం, పలు డివిజన్ల కార్పొరేటర్లు, నేతలు జైసింహ, రాజీవ్ సాగర్‌లతో పాటు సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్, ముషీరాబాద్, ఉప్పల్, అంబర్‌పేట, ఖైరతాబాద్ నియోజకవర్గాల నేతలు ఉన్నారు. యువనేత తీగుళ్ళ రామేశ్వరగౌడ్ ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ పద్మారావు గౌడ్ ఆరోగ్యం మెరుగు పడిందని, కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు కొన్ని రోజుల విశ్రాంతి తరువాత అన్నీ కార్యక్రమాల్లో తిరిగి చురుకుగా పాల్గొంటారని పేర్కొన్నారు. మాజీ స్పీకర్, శాసనమండలి విపక్ష నేత మధుసూదనాచారి, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ప్రభృతులు పద్మారావు గౌడ్‌ను పరామర్శించి త్వరగా కొలుకోవాలని అభిలషించారు.

## నేడు వ్యవసాయ వర్సిటీని సందర్శించనున్న జాతీయ ఎస్టీ కమిషన్

**అత్తాపూర్ జనవరి22,ప్రభాతవార్త:** జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్, ఇతర సభ్యులు, అధికారులు తదితరులు గురు వారం (నేడు) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయవిశ్వవిద్యాలయాన్ని సందర్శిం చనున్నారు. ఈ మేరకు ఢిల్లీలోని కమిషన్ కేంద్ర కార్యాలయం నుంచి విశ్వవిద్యాలయానికి సమా చారం అందినట్లు రిజిస్ట్రార్ డి.శివాజీ తెలిపారు. ఉదయం విశ్వవిద్యాలయానికి చేరుకోనున్న ఎస్.టి కమిషన్ సభ్యులు ముందుగా ఎస్టీ సామా జిక వర్గానికి చెందిన విద్యార్థులు, ఉద్యోగులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి సమ స్యలను తెలుసుకుంటారు.

అదేవిధంగా గత 10యేళ్లుగా విశ్వవిద్యాలయంలో చేపట్టిన ఉద్యోగ నియామకాలు, ప్రవేశాలలో ఎస్టీ రిజర్వేషన్ల అమలును వారు పరిశీలించనున్నారు. వారి పర్యటనలో భాగంగా కమిషన్ సభ్యులు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యతో పాటు విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు.



బుధవారం సిద్దిపేట వార్డు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తన్నీరు హారీష్‌రావు

## రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి: హారీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల ముందు అందరికీ పరమాన్న మన్నారు..అధికారంలోకి రాగానే అందరికి కాంగ్రెస్ సర్కారు పంగనామలు పెడుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హారీష్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని గాడిచర్లపల్లి 15వ వార్డు గ్రామ సభలో ఆయన బుధవారం పాల్గొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఎంత మంది రైతులకు రుణమాఫీ జరిగిందో తెలుపాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డికి నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే యాసంగి,వానకాలానికి కలిపి రైతుబంధు ఇవ్వాలన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. యేడాదికి 2లక్షల ఇండ్లు కడ తామని చెప్పిన సర్కారు యేడాది పాలన పూర్తి అయిన ఒక్క ఇల్లు కట్టలేదన్నారు. ప్రతి మహిళలకు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.30 వేలు బాకాయి ఉందన్నారు. సభలో అధికారులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దేవరాజ్‌ను సన్మానిస్తు కేశవరావు, జగన్మోహన్‌రావు తదితరులు

## దేవ్‌రాజ్‌కు కేకే అభినందనలు

### జగన్ మోహన్ రావు నేతృత్వంలోని హెచ్‌సిఏ కార్యవర్గానికి ప్రశంస

**హైదరాబాద్, జనవరి 22,ప్రభాతవార్త:** వచ్చేనెలలో జరగనున్న ప్రతిష్టాత్మక ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే టీంఇండియా కి మేనేజర్ గా నియమితులైన హెచ్‌సిఏ కార్యదర్శి ఆర్.దేవ్‌రాజ్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె కేశవరావు అభినందించారు. బుధవారం కేశవరావును ఆయన నివాసంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అరిశనపల్లి జగన్ మోహన్ రావు, కార్యదర్శి దేవ్ రాజ్, కోశాధికారి సీజే శ్రీనివాస్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిసిసిఐ దేవ్ రాజ్ ను టీమిండియాకు మేనేజర్‌గా నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రావు అధ్యక్షతన కొత్త కార్యవర్గం ఏర్పాటైన తర్వాత హెచ్ సి ఏ పనితీరు మెరుగుపడిందని ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులో తెలంగాణలో క్రికెట్ అభివృద్ధికి సభ్యులంతా ఒక తాటిపైన కలిసి పనిచేయాలని సూచించారు, ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## ఢిల్లీలో సంక్షేమ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటేయండి

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావ్

**హైదరాబాద్,జనవరి 22,ప్రభాతవార్త:** తెలంగాణ తరహాలో ఢిల్లీలో సంక్షేమం అభివృద్ధితో కూడిన పాలన అందుకోవడానికి కాంగ్రెస్‌కు ఓటేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావ్ అన్నారు. బుధవారం ఢిల్లీ ఎన్నికలలో భాగంగా కల్కాజి విధానసభ క్షేత్ర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేషనల్ ప్రెసిడెంట్ అల్కా లంబ విజయాన్ని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆల్కలాంబ పీడిత ప్రజల పక్షాన అనేక పోరాటలు చేశారని ఆమె అన్నారు. ముఖ్యంగా బిజెపి ప్రజావ్యతిరేక విధానాలు చట్టసభల్లో వినిపించే అవకాశం ఆమెకు ఇవ్వడానికి చేతి గుర్తుపైన ఓటు వేయాలని ఆమె కోరారు. నియోజకవర్గం గ్రేటర్ కమ్యూనిటీలో ప్రచారం నిర్వహించారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారుని సునీతారావ్ తెలిపారు. ప్రజల నుండి ఎక్కువ స్పందన అల్కలకు ఉన్నది. కర్ణాటక రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిన విధంగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కోఆర్డినేటర్ నీలం పద్మ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెసిడెంట్ రాజనోళ్ల లక్ష్మి స్టేట్ ఉపాధ్యక్షులు మంగన్నగారి సుగుణనిర్మల రెడ్డి అంజలి యాదవ్ నాయిని రజిత సంతోష దుబ్బ రూప క్వాలిటీరఫియా బేగంఎస్కే జాను పాల్గొన్నారు .

## అమెరికాలో దుండగుల కాల్పుల్లో మరణించిన హైదరాబాద్ వాసి మృతదేహం రప్పించేందుకు చర్యలు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** అమెరికాలో చదువుకునేందుకు వెళ్లి అక్కడ దుండగుల కాల్పుల్లో మరణించిన హైదరాబాద్ వాసి రవితేజ మృతదేహాన్ని భారత్‌కు రప్పించేందుకు సర్కారు చర్యలు తీసుకోసాగింది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి విదేశీ వ్యవహారాల శాఖకు లేఖ రాశారు. వీలైనంత త్వరలో రవితేజ మృతదేహాన్ని భారత్‌కు రప్పించి హైదరాబాద్‌లోని అతని కుటుంబ సభ్యులకు అప్పగించాలని చీఫ్ సెక్రటరీ తన లేఖలో కోరారు.

# యుజిసి సంస్కరణలపై భగ్గుమంటున్న విద్యార్థి సంఘాలు

### సంస్కరణల పేరుతో యూనివర్సిటీలను కేంద్రం గుప్పిట్లోకి తీసుకోవాలని చూస్తోంది



**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) విశ్వవిద్యాలయాల్లో సంస్కరణలను తీసుకురావడానికి సిద్ధపడింది. ఇందుకు సంబంధించిన సంస్కరణలపై విద్యార్థి సంఘాలు భగ్గు మంటున్నాయి. యూనివర్సిటీల్లో సంస్కరణలను వ్యతిరేకించుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు యూజీసీ దిష్టిబొమ్మ దహనం చేయగా.. యూజీసీ తమ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని మరి కొన్ని సంఘాలు డిమాండ్ చేశాయి. యూజీసీ రూపొందించిన ముసాయిదా అమల్లోకి వస్తే విశ్వవిద్యాలయాలు కేంద్ర ప్రభుత్వం గుప్పిట్లోకి వెళతాయని, రాష్ట్రాల హక్కులను హరించడానికి కేంద్రం ప్రభుత్వం ఈ ముసాయిదా తీసుకొచ్చిందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) విమర్శించింది. యూజీసీ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో యూజీసీ దిష్టిబొమ్మను దగ్ధం చేసింది. యూజీసీ మార్గదర్శకాలపై ఇప్పటికే కేరళ, తమిళనాడు రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయని సంపూర్ణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే యూజీసీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే వర్సిటీల్లో ధ్వంసం అవుతాయన్నారు. ప్రధానంగా ఉపకులపతుల(వీసీల) నియామకంలో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదన్నారు. ప్రస్తుత విధానం ప్రకారం, వీసీల నియామకాలకు తొలుత ప్రభుత్వం నుంచి ఒకరు, యూనివర్సిటీ నుంచి ఒకరు, యూజీసీ నుంచి మరొకరు సభ్యులుగా సెర్చ్ కమిటీలు ఏర్పాటు చేస్తారు. సెర్చ్ కమిటీ జాబితాను ప్రభుత్వానికి పంపిస్తుంది. వాటిని పరిశీలించిన తర్వాత ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంపిస్తుంది. గవర్నర్ ఆమోదం తర్వాత వీసీని నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తారు. అయితే ఇప్పుడు ప్రకటించిన ముసాయిదా ప్రకారం.. వీసీల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర ఉండదని.. గవర్నర్ వీసీని ఎంపిక చేస్తారని తెలిపారు. ఇకపై వీసీ పోస్టుకు అర్హత సాధించాలంటే కనీసం 10 ఏళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేసిన అనుభవం ఉండాలన్న నిబంధనను ముసాయిదాలో తొలగించారని గుర్తు చేశారు. వీసీల కోసం పారిశ్రామికవేత్తలతోపాటు వివిధ నైపుణ్య మేధావులు, పరిశోధనా ప్రతినిధులు, పాలనా అనుభవం ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. ఇకపై వర్సిటీల్లో పనిచేయనివారు, ప్రొఫెసర్లు కానివారు ఎవరైనా వీసీలుగా ఎంపికయ్యే అవకాశం ఉందని తెలిపారు. దాంతోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల నియామకాల్లోనూ మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే ఒకే సబ్జెక్టులో పీజీ, పీహెచ్‌డీ చేసి ఉండాలి.. కానీ తాజా ముసాయిదా ప్రకారం.. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, పీహెచ్‌డీ చేసిన సబ్జెక్టుతో సంబంధం లేకుండా ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశం ఉంది. ఇప్పటికే కేంద్రంలోని బీజేపీ వాళ్లకు అనుకూలమైన వ్యక్తులతో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తున్నారని విమర్శించారు. యూజీసీ ముసాయిదా ద్వారా వర్సిటీలను తమ ఆధీనంలోకి తీసుకొనే దిశగా కేంద్రప్రభుత్వం కుట్ర దాగి ఉందన్నారు.

యూనివర్సిటీ లల్లో వైస్ ఛాన్సలర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించి నిబంధనల మార్పుల కోసం యూజీసీ జారీ చేసిన ముసాయిదా మార్గదర్శకాలు ఉన్నత విద్యావ్యవస్థకు నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) విమర్శించింది. కొత్త ముసాయిదా మార్గదర్శకాలు ప్రకారం ఎవరైనా పరిశ్రమ నిపుణులు, అలాగే ప్రభుత్వ రంగాలకు చెందిన సీనియర్ నిపుణులను నేరుగా విశ్వవిద్యాలయాల వీసీలుగా నియమించవచ్చని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీల నాణ్యతను తగ్గించడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. వర్సిటీలను ఫ్యాక్టరీలుగా నడిపించే, విద్యార్థులను కార్మికులుగా మార్చే పరిస్థితి వస్తుందన్నారు. వీసీల నియామకాలు ఇప్పుడు ఛాన్సలర్ల అంటే గవర్నర్ చేతుల్లోకి రానున్నాయన్నారు. విద్య ఉమ్మడి జాబితా కిందకు వచ్చే అంశమని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర విశ్వవిద్యాలయాలపై నిబంధనలను బలవంతంగా యూజీసీ అమలు చేయకూడదన్నారు. విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును పూర్తిగా నాశనం చేయాలని బీజేపీ చూస్తోందన్నారు. ముసాయిదాను యూజీసీ తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# హైదరబాద్‌కు డ్రగ్ కల్చర్ తెచ్చిందే బిఆర్ఎస్

### కెటిఆర్ సిఎం రేవంత్‌రెడ్డిపై పిచ్చిమాటలు మానుకో

### ఈటల రాజేందర్ బిజెపిలో బిఆర్ఎస్ కోవర్టు

### కంటోన్మెట్ ఎమ్మెల్యే గణేష్

**హైదరాబాద్, జనవరి 22,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో డ్రగ్స్ కల్చర్ తెచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం మా ప్రభుత్వం డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతుంది అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ ఆరోపించారు. బుధవారం సిఎల్‌పి కార్యలయంలో విలేఖరులతో మాట్లడుతూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి కేటీఆర్ కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నావు అది నీకు సరికాదు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదన్న కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించడారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ ను ప్రజలు ప్రతిపక్షానికి పరిమితం చేశారని ఎద్దేవాచేశారు.గ్రేటర్ హైదరాబాద్‌లో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గుండు సున్నా చేస్తూ ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి బీఆర్ఎస్‌ను మూడో స్థానానికి పరిమితం చేశారని గుర్తుచేశారు.కంటోన్మెంట్‌లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని కితాబు ఇచ్చారు.హైదరాబాద్ కు మెట్రో రైలు తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని స్వోత్కర్షలు చెప్పుకున్నారు.మా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మెట్రో ను నగరం నలువైపులా విస్తరిస్తున్నాంమని వివరించారు. జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కేసీఆర్ కుటుంబం విమర్శలు చేస్తోందని ఆవేదన చెందారు. కేసీఆర్ కుటుంబం క్రిమినల్స్ తరహాలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది అని విమర్శించారు. ప్రజలు మరిచిపోతారన్న భయంతోనే బీఆర్ఎస్ మీడియాలో హడావిడి చేస్తోందని అన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఫేక్ ధర్నాలు, దీక్షలు చేస్తున్నారని విమర్శించారు.ఫార్ములా ఈ రేస్ కేసులో విచారణతో కేటీఆర్‌కు మతిభ్రమించినట్లుంది అని అన్నారు. కేటీఆర్ ఎర్రగడ్డ పిచ్చాసుపత్రి లో చికిత్స చేయించుకోవాలని సలహా ఇచ్చారు.సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధి కోసం రోజులో 18 గంటలు కష్టపడుతున్నారుని గణేష్ ధృవీకరణ పత్రం జారీచేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి ఉపాధి కల్పించడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు అని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ నడిరోడ్డుపై హత్యలు జరిగాయని అన్నారు. పాతబస్తీలో నెల రోజుల పాటు కర్ఫ్యూ పెట్టిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిది మాత్రమే అని అన్నారు. ఈ కుట్ర లపై పోలీసులు నిఘా పెట్టాలని కోరుతున్న ప్రతిపక్ష పాత్ర పోషించలేక కెసిఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమయ్యాడు అని అన్నారు.బీజేపీ ఎంపీ ఈటలరాజేందర్ బీఆర్ఎస్ కోవర్ట్ అని భాష్యం చెప్పారు. గతంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ కు కమిషన్లు ఎలా తీసుకోవాలో తెలుసు అని విమర్శించారు అవినీతి చేస్తున్నాడని దళితుడైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పైన బట్ట కాల్చి మీదేస్తున్నారు.ఈటె లరాజేందర్ అసహనంగా ఉన్నారు.. రియల్టర్ల పై న వీధి రౌడీలా ఈటల రాజేందర్ వ్యవహరించారు. సమస్య ఉంటే ఈటెల రాజేందర్ చట్టపరంగా ఫిర్యాదు చేయాలి కానీ ఆయనే దాడులు చేస్తే ఎలా అనినిలదీశారు.జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయంఅని జోస్యంచెప్పారు. ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కోసమే కేటీఆర్ హడావిడి చేస్తున్నాడు అని అన్నారు.ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారనే భయం బీఆర్ఎస్ కు పట్టుకుంది.ఎవరి ఇంట్లో కేటీఆర్ సమావేశం పెట్టాడో ఆ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్‌లో చేరడానికిసిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ లో ఒక్క ఎమ్మెల్యే కూడా ఉండదని ఆయన అన్నారు. పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇస్తే కాంగ్రెస్ లో చేరడానికి అంతా సిద్ధంగా ఉన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇంకా ఆట మొదలు పెట్టలేదు. జీహెచ్ఎంసీ మేయర్ పైన బీఆర్ఎస్ అవిశ్వాసం పెడితే ఏం జరుగుతుందో మీరే చూస్తారుని ఆయన వివరించారు.

## ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

### ఎస్‌జీటీయూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మధుసూదనరావు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని కరీంనగర్- మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన రావు డిమాండ్ చేశారు. సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్(ఎస్‌జీటీయు) తెలంగాణ తరఫున కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ నియోజకవర్గ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా సంకినేని మధుసూదన్ రావుని బరిలో ఉంచుతున్నట్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం తెలియజేశారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన్ రావుతో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ)గా ఉపాధ్యాయ వృత్తిని 30 సంవత్సరాలుగా నిర్వహించిన మధుసూదన్ రావు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పరిరక్షణ కోసం ఎస్‌జీటీ యూనియన్‌ను ఏర్పాటుచేసి గత ప్రభుత్వాల ద్వారా నోషనల్ ఇంక్రిమెంట్స్ సాధించారని తెలిపారు. పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ నియమించుటలో తన కృషి మరు వలేనిదని అలాంటి వ్యక్తిని ఎస్‌జీటీ ఉపా ధ్యాయులమందరం సంఘాలకు అతీతంగా ఎస్జీటీల గొంతును శాసనమండలిలో విడిపిం చుటకు.. ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలను సాధించుటకు, ప్రైవేటు కాంట్రాక్టు, ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరుద్యోగుల సమస్యలను వాటితోపాటు పీఆర్‌సీలో వేతన వ్యత్యాసం తొలగిపోవడానికి ఎమ్మెల్సీగా గెలిపిం చుకోవాలన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి.. అలాగే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు ఉండాలి. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కావడానికి మనందరి తరుపున కృషి చేస్తానని మండలిలో ప్రశ్నించే గొంతుకగా పనిచేసే మధుసూదన్ రావుని ఎమ్మెల్సీగా గెలిపించుకుందామని వారు తెలిపారు.

## తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు

### తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి.రాధారాణి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 22 ప్రభాతవార్త:** తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి.రాధారాణి అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్, శంకరం వేదిక, సంయక్త ఆధ్వర్యంలో 'గిడుగు జాతీయ పురస్కారాలు' ప్రదానోత్సవ సభ కళారత్న, ప్రముఖ కవి డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జస్టిస్ రాధారాణి హాజరై పురస్కారాలను అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ పి.విజయలక్ష్మి పండిట్, విమలసాహితీ సమితి అధినేత జల్ది విద్యాధరరావు, తెలుగువన్ వ్యవస్థాపకులు రవిశంకర్, ఫౌండేషన్ చైర్మన్ కాంతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిడుగు జాతీయ జీవన పురస్కారాలను ప్రముఖ సినీరచయిత దివాకర్ బాబు, ప్రముఖ నవలాకారులు భగీరథ, సీనియర్ పాత్రికేయులు కస్తూరి శ్రీనివాస్, రాజకీయ విశ్లేషకులు విక్రమ్ పూల, ఆధ్యాత్మిక సేవకురాలు డాక్టర్ పి.సునందబాబు, సాహితీవేత్త డాక్టర్ ముక్తేవి భారతి, సినీ పరిశోధకులు వినయాకరావు, సంఘసేవకులు హనుమంతరావు,రామచంద్రనాయక్‌లకు సాహిత్య పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కవయిత్రి మామిడాల శైలజ రాసిన అంతర్లీనం కవిత్వం, నామాని సృజనాదేవి రాఇన ఆకాశమంత కథల సంపుటి పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధాకుసుమ నిర్వహణలో కవిసమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి వ్యాఖ్యాత్రిగా పద్మశ్రీలత వ్యహరించారు.

## విశ్వ సంగీత గురువు కె.రామాచారి

### తెలంగాణ ప్రభుత్వం పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

### ప్రముఖ సంగీత గురువు, గాయకుడు కె.రామాచారికి ఘనంగా గురువందనం



కె.రామాచారిని విశ్వసంగీత గురువు బిరుదుతో ఘనంగా సత్కరిస్తున్న కె.వి.రమణాచారి, పి.వి.సాయిబాబా, మామిడిహరికృష్ణ, గరికపాటివెంకట్, ఓలేటి, జనార్ధనమూర్తి, గొర్తిచంద్రశేఖర్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, జనవరి 22 ప్రభాతవార్త :** వేలాది మంది శిష్యులకు సంగీతాన్ని నేర్పిస్తూ గొప్ప గాయనీ గాయకులుగా అత్యున్నతస్థాయికి పయనించే మార్గం సుగమం చేస్తున్న ప్రఖ్యాత సంగీత గురువు కొమాండూరి రామాచారికి గురువందనంతో విశ్వ సంగీత గురువు బిరుదును ప్రదానం చేయడం ఎంతో సబబు హర్షదా యకమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. ఏ కార్యక్రమమైన శుభప్రదం, దిగ్విజయంగా జరగాలంటే ముందుగా తల్లి ఆశీస్సులే ముఖ్యమని, తల్లి నిండైన చల్లనిదీవెనలతోనే జన్మకు, జీవితానికి సార్ధకత ఏర్పడుతుందన్న విషయాన్ని నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న కె.రామాచారి ముందుగా తల్లికి తీపితినిపించి ఆశీస్సులు పొందడమే ఈ వేడుక ద్వారా అందరం గమనించి తెలుసుకోవాల్సిన, స్ఫూర్తిని పొందాల్సిన అవసరముందని నిరూపించారని ఆయన అన్నారు. ఒక గొప్ప గురువుగా వేలాదిమందిని ప్రముఖ గాయకులుగా తీర్చిదిద్దుతూ షష్టిపూర్తి చేసుకొంటున్న రామాచారి మరో 4 దశాబ్దాలపాటు ఆయుఃఆరోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందోత్సాహాలతో జీవించి మరింత మంది శిష్యులు దేశం గర్వించదగ్గ మహోన్నత గాయకులుగా తయారుచేయాలని ఆకాంక్షిస్తూ కె.రామాచారి, సుజాత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, శ్రీరామ సాంస్కృతిక సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో బుధవారం జరిగిన ప్రముఖ సంగీత దర్శకుడు, నేపథ్య గాయకుడు, సంగీత గురువు, లిటిల్ మ్యూజీషి యన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు కొమాండూరి రామాచారి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ గొర్తి నిర్వహణలో వేలాదిమంది శిష్యులు, ప్రముఖ గాయకులు, సంగీత దర్శకులు, సాహితీమూర్తులు, ప్రముఖులు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, గరికపాటి వెంకట్, ఓలేటి పార్వతీశం, కళా వి.ఎస్.జనార్ధన్‌మూర్తి, పి.వి. సాయిబాబా, దైవజ్ఞశర్మ, సాంస్కృతిక సంస్థల అధ్యక్షులు డా. ఎం.కె.రాము, వంశీరామరాజు, పొత్తూరి రంగారావు, గొర్తి చంద్రశేఖర్, ఎం. రఘురామ్, జి.సత్యనారాయణ, సుబ్బారావుల తోపాటు వివిధరంగాలకు చెందిన ఆర్.పి. పట్నాయక్, డా. బంటి తదితర శ్రేయోభిలాషులు,రామాచారి సుజాత దంపతులను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు: వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుత యాసంగి సీజనుకు గాను ఎక్కడా ఎరువుల కొరత లేదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. హైదరాబాద్ సచివాలయంలో బుధవారంజరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్రంలో వచ్చే నెల వరకు సరిపడ ఎరువులు నిల్వలు అందుబాటులో వున్నా యన్నారు. ఎరువుల సరఫరా కూడా నిరంతరాయం జరిగేటట్లు చర్యలు తీసుకున్నామని వివరించారు. ఎరువుల పంపిణీలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు, జాప్యం తలెత్తకుండా చూడాలని చెప్పారు. యూరియా తదితర ఎరువులను ముందుగానే ప్రాథమిక వ్యవ సాయ సహాకార సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు ద్వారా రైతులకు అందుబాటులో వుంచాలన్నారు. రాష్ట్రంలో ఈ యాసంగి సీజనులో 9.80 లక్ష టన్నుల యూరియా, 1.50 లక్ష టన్నుల డిఎపి, 7.00 లక్ష టన్నుల కాంప్లెక్స్, 70 వేల టన్నుల మ్యూరో ఆఫ్ పొటాష్ (ఎంఒపి), 60 వేల టన్నుల సింగిల్ సూపర్ ఫాస్పేట్ (ఎస్ఎస్‌పి) ఎరువులు అవసరమవుతాయని అంచనా వేసినట్లు చెప్పారు.ఈ సీజన్ మొదలు నుంచి ఈ రోజు వరకు 4.98 లక్ష టన్నుల యూరియా, 1.26 లక్ష టన్నుల డిఎపి, 4.66 లక్ష టన్నుల కాంప్లెక్స్, 28 వేల టన్నుల ఎంఒపి, 22 వేల టన్నుల ఎస్ఎస్‌పి ఎరువులను రైతులు ఇప్పటికే కొనుగోలు చేశారని వివరించారు. ఇప్పటికి ఇంకా 3.03 లక్ష టన్నుల యూరియా, 22 వేల టన్నుల డిఎపి, 1.93 లక్ష టన్నుల కాంప్లెక్స్, 38 వేల టన్నుల ఎంఒపి, 16వేల టన్నుల ఎస్ఎస్‌పి ఎరువులు రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు.

**ఆధునిక పరిజ్ఞానంతోగోదాములు**

రాష్ట్రంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గోదాముల నిర్మాణాన్ని చేపట్టాలని మంత్రి సూచించారు.ఆహార ధాన్యాల నిల్వలో సాంకేతిక పద్ధతులు పాటించినట్లయితే వాటి నాణ్యత దెబ్బతినదన్నారు.

# వరల్డ్ నం.1కు చేరువైన స్మృతి

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో 2వ ర్యాంక్‌లోకి దూసుకొచ్చిన స్టార్




**ఢిల్లీ:** భారతస్టార్ బ్యాటర్ స్మృతి మంధాన నంబర్‌వన్ ర్యాంక్‌కు మరింత చేరువైంది. ఫార్మాట్‌తో సంబంధం లేకుండా సూపర్‌ఫామ్ కొనసాగిస్తున్న స్మృతి తాజా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వన్డే ర్యాంకింగ్స్‌లో రెండో ర్యాంక్‌కు దూసుకొచ్చింది. ఇటీవల ఐర్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో ఓ సెంచరీ సహా అర్ధ సెంచరీతో రాణించిన స్మృతి 738 పాయింట్లతో ఒక ర్యాంక్ మెరుగుపర్చుకుని టాప్-10లో కొనసాగుతున్న ఏకైక భారత బ్యాటర్‌గా నిలిచింది. దక్షిణాఫ్రికా బ్యాటర్ లారా వోల్వార్డ్ 773 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. తొలి సెంచరీతో ఆకట్టుకున్న జెమీమా రోడ్రిగ్స్ రెండు ర్యాంక్‌లు మెరుగుపర్చుకుని 17వ ర్యాంక్‌కు చేరుకోగా, హర్మన్ ప్రీత్ కౌర్ 15లో ఉంది. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో దీప్తిశర్మ 680 పాయింట్లతో ఒక ర్యాంక్ ఎగబాకి నాలుగులో నిలిచింది. సోఫీ ఎకల్‌స్టోన్ 770 పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తిశర్మ 344 పాయింట్లతో ఆరో ర్యాంక్‌లో ఉంది.

# ఐసిసి టాప్ ర్యాంకుల్లో బుమ్రా, జడేజా

## దిగజారిన రోహిత్ శర్మ



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా హవా కొనసాగుతున్నాడు. ఐసీసీ బుధవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో బుమ్రా 904 పాయింట్లతో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25 సిరీస్‌లో బుమ్రా అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. మొత్తం 5 టెస్టుల్లో 13.06 సగటుతో 32 వికెట్లు సాధించి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా బుమ్రా నిలిచాడు. ఈ క్రమంలోనే తన టెస్టు రేటింగ్ పాయింట్స్‌ను బుమ్రా మెరుగుపరుచుకున్నాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో బుమ్రా తర్వాత స్థానాల్లో వరుసగా ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ (841), సౌతాఫ్రికా స్టార్ పేసర్ కగిసోరబాడ (837) కొనసాగుతున్నారు. మరోవైపు ఆల్రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకున్నా డు. జడేజా ఖాతాలో ప్రస్తుతం 400 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో జడేజా పర్వా లేదన్పించాడు. మిగితా ప్లేయర్లతో పోలిస్తే కాస్త మెరుగ్గానే కన్పించాడు. ఈ సిరీస్‌లో మొత్తం ఐదు మ్యాచ్‌లు ఆడిన జడ్డూ 27 సగటుతో 135 పరుగులు చేశాడు. జడేజా తర్వాత స్థానాల్లో ప్రోటీస్ ఆల్రౌండర్ మార్కో జాన్సెన్ (294), బంగ్లా ప్లేయర్ మెహిదీహాసన్ (294) నిలిచారు. ఇక బ్యాటర్ల ర్యాకింగ్స్ విషయానికి వస్తే టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ర్యాంక్ మరింత దిగజారింది. రోహిత్ ఒక స్థానం దిగజారి 43వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. కాగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌లో రోహిత్ శర్మ తీవ్ర నిరాశపరిచాడు. అటు కెప్టెన్సీ, ఇటు బ్యాటింగ్ పరంగా రోహిత్ శర్మ పూర్తిగా తేలిపోయాడు. ఐదు ఇన్నింగ్స్‌లో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ తన ఫామ్‌ను తిరిగి పొందేందుకు 10 ఏళ్ల తర్వాత రంజీల్లో ఆడనున్నాడు.

# వెస్టిండీస్‌కు బంగ్లాదేశ్ షాక్

## 60 పరుగుల తేడాతో ఘన విజయం

**ఢిల్లీ:** బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ జట్టు వెస్టిండీస్‌కు షాకిచ్చింది. ఐసీసీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగిన వన్డే మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఏ ఫార్మాట్లో అయినా బంగ్లాదేశ్‌కు వెస్టిండీస్‌పై ఇదే తొలి గెలుపు. ఈ గెలుపుతో బంగ్లాదేశ్ వన్డే ప్రపంచ కప్‌కు నేరుగా అర్హత సాధించే అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఈ ప్రపంచ కప్ ఫైనల్‌కు అర్హత సాధించేందుకు బంగ్లాదేశ్ ఒకే ఒక మ్యాచ్ దూరంలో ఉంది. మ్యాచ్ విషయానికి వస్తే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్, బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండో వన్డే జరిగింది. ఈ మ్యాచ్‌లో విండీస్‌కు ఊహించని పరాభవం ఎదురైంది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 48.5 ఓవర్లలో 184 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ నిగార్ సుల్తానా (68) బాధ్యతాయుతంగా ఆడి తమ జట్టుకు గౌరవప్రదప్రమైన స్కోర్ అందించింది. శోభన మోస్తరి (23), షో ర్నా అక్తెర్ (21) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. వీరు మినహా బంగ్లా



ఇన్నింగ్స్‌లో ఒక్కరు కూడా కనీసం 20 పరుగుల మార్కును దాటలేదు. ఫర్జానా హాక్ 18, ముర్షిదా ఖాతూన్ 12, షిర్మన్ అక్తెర్ 11, ఫహిమా ఖాతూన్ 4, రబేయా ఖాన్ 1, నహీదా అక్తెర్ పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో కరిష్మా రామ్హారాక్ 4 వికెట్లు తీయగా, ఆలియా అలెన్ 3, డియాండ్రా డొట్టిన్, ఫ్రేసర్, అఫీఫ్లెచర్ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం బరిలోకి దిగిన వెస్టిండీస్ 35 ఓవర్లలో 124 పరుగులకే చాప చుట్టేసింది. బంగ్లా బౌలర్లు మరుఫా అక్తెర్ (8-0-35-2), నహీదా అక్తెర్ (10-0-31-3), రబేయా ఖాన్ (8-0-19-2), ఫహీమా ఖాతూన్ (5-0-17-2) రెచ్చిపోయి బౌలింగ్ చేశారు. వీరి ధాటికి పటిష్టమైన విండీస్ బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలింది. విండీస్ ఇన్నింగ్స్‌లో షెర్మైన్ క్యాంప్‌బెల్ (28) టాప్ స్కోరర్‌గా నిలువగా, కెప్టెన్ హేలీ మాథ్యూస్ (16), ఆలియా అలెన్ (15), చెర్రీ ఫ్రేసర్ (18 నాటౌట్), కరిష్మ రామ్హారాక్ (13) రెండంకెల స్కోర్లు చేశారు. ఈ గెలుపుతో బంగ్లాదేశ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో విండీస్ ఆధిక్యాన్ని తగ్గించింది. ప్రస్తుతం ఇరు జట్లు చెరో విజయంతో సమంగా నిలిచాయి. తొలి వన్డేలో వెస్టిండీస్ 9 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను మట్టి కరిపించింది. చివరి వన్డే 24న జరుగనుంది.



# ఛాంపియన్స్ ట్రోఫీలో.. ఇద్దరు కెప్టెన్లే సక్సెస్

## టీమిండియాకు 9మంది సారథ్యం

## గంగూలీ, ధోనీ నాయకత్వంలో గెలుపు

## రెండు సార్లు మాత్రమే ఛాంపియన్‌గా భారత్

**ఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా అన్ని జట్లు పూర్తి సన్నద్ధం అవుతున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ జట్టు తప్ప మిగతా అన్ని జట్లు తమస్క్వాడ్‌లను ప్రకటించాయి. అయితే ఇప్పటి వరకూ జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు పలువురు నాయకత్వం వహించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొన్న భారత్ జట్టుకు మొత్తం 9 మంది కెప్టెన్లుగా వ్యవహరించారు. వీరిలో సౌరభ్ గంగూలీ మూడు సార్లు, ఎంఎస్ ధోనీ రెండు సార్లు ఛాంపియన్ ట్రోఫీకి టీమిండియాకు కెప్టెన్సీ బాధ్యతలు నిర్వర్తించారు. అయితే 9 మంది భారత్ కెప్టెన్ల హయంలో కేవలం ఇద్దరు కెప్టెన్లు మాత్రమే ట్రోఫీని గెలిచి టీమిండియాను విజేతగా నిలిపారు. ఛాంపియన్స్ ట్రోఫీ తొలి ఎడిషన్‌లో టీమిండియాకు మహ్మద్ అజారుద్దీన్ నాయకత్వం వహించాడు. 1998లో భారత జట్టు సెమీ ఫైనల్ వరకూ చేరుకుంది. ఈ టోర్నీలో వెస్టిండీస్ చేతిలో భారత్ 6వికెట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుకు సౌరవ్ గంగూలీ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ ఎడిషన్‌లో, జట్టు ఫైనల్‌కు చేరుకుంది. అక్కడ న్యూజిలాండ్ నాలుగు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఇక 2002లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్‌లో సౌరవ్ గంగూలీ టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ఎడిషన్‌లో, భారత్ ఫైనల్స్‌కు చేరుకుంది. అక్కడ శ్రీలంకతో టైటిల్ పోరు జరిగింది. కానీ, ఫైనల్ ఫలితం ప్రకటించలేదు. దీని కారణంగా రెండు జట్లు ఉమ్మడి విజేతలుగా నిలిచాయి. 2004 ఎడిషన్‌లో సౌరవ్ గంగూలీ కూడా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇక్కడ భారత ప్రదర్శన చాలా నిరాశపరిచింది. జట్టు ఏడో స్థానంలో నిలిచింది. అలాగే 2006 ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు రాహుల్ ద్రవిడ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతని నాయకత్వంలో జట్టు 5వ స్థానంలో నిలిచింది. 2009 ఎడిషన్‌లో ఎంఎస్ ధోని భారత్ జట్టుకు నాయకత్వం వహించాడు. కానీ, అతని కెప్టెన్సీలో కూడా జట్టు 5వ స్థానంలో కొనసాగింది. తదుపరి 2013లో ఎంఎస్ ధోనీ సారథ్యంలో భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది. ఫైనల్లో భారత్ ఐదు వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. 2017 ఎడిషన్‌లో, విరాట్ కోహ్లి జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి జట్టును ఫైనల్స్‌కు తీసుకెళ్లాడు. అక్కడ, పాకిస్తాన్ టైటిల్ గెలవాలనే భారత్ కలను విచ్ఛిన్నం చేసింది. దీంతో భారత్ 180 పరుగుల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. 2017 తర్వాత, ఇప్పుడు అంటే 2025లో, 8 ఏళ్ల నిరీక్షణ తర్వాత, ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించబోతున్నారు. ఇందులో రోహిత్ శర్మ టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ సారి ఎలాగైనా ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో టీమిండియా సన్నద్ధమవుతోంది.

# సాత్విక్, చిరాగ్ జోడీ శుభారంభం

## మహిళల డబుల్స్‌లో అశ్విని, తనీషా గెలుపు

**ఢిల్లీ:** ఇండోనేసియా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురవుతున్నాయి. పురుషుల, మహిళలడబుల్స్ విభాగంలో భారత్ ఆటగాళ్లు దూసుకుపోతున్నారు. పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయి రాజ్-చిరాగ్ శెట్టి జోడీ శుభారంభం చేసింది. జకార్తాలో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ ద్వయం 21-16, 21-15తో చైనీస్ తైపీకి చెందిన చెన్ జి రే-లిన్ యు చియె జంటను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 30 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో భారత



జోడీకి ప్రతిఘటన ఎదురైనా కీలక దశల్లో పాయింట్లు నెగ్గి విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక మహిళల డబుల్స్‌లో భారత్‌కు చెందిన తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప జంట కూడా ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. తొలి రౌండ్లో తనీషా-అశ్విని ద్వయం 21-6, 21-14తో థాయాలాండ్‌కు చెందిన ఒర్నిచా జోంగ్సతాపోర్న్-సుకిత్త సువాచాయ్ జంటపై గెలిచింది. కాగా సింగిల్స్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లో భారత క్రీడాకారులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్‌లో హైదరాబాద్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్‌కు చుక్కెదురైంది. భారత్‌కే చెందిన ఆయుశ్ శెట్టితో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో శ్రీకాంత్ 7-21, 15-21తో ఓడిపోవడం గమనార్హం. కాగా మహిళల క్వాలిఫయింగ్ తొలి రౌండ్లో తాన్యా హేమంత్ 16-21, 21-17, 21-15తో చైనీస్ తైపీకి చెందిన టుంగ్ సియోటాంగ్‌పై నెగ్గి మెయిన్ డ్రాకు అర్హత పొందింది. మరోమ్యాచ్‌లో ఇషారాణి బారువా 18-21, 20-22తో ఇండోనేసియాకు చెందిన చియారామార్వెలా హాండాయో చేతిలో ఓడిపోయి మెయిన్ డ్రాకు చేరుకోవడంలో విఫలమైంది.

# వాణిజ్యం

# ఇన్ఫీలో మూర్తి ఫ్యామిలీ కంటే ఎల్ఐసికే రెట్టింపు వాటా

**ముంబై, జనవరి 22:** ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కుటుంబానికి ఉన్న సమష్టి హోల్డింగ్స్ వారి శాశ్వత వారసత్వాన్ని, కంపెనీ పథంలో గణనీయమైన ప్రభావాన్ని కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు. కేవలం రిటైలర్లే కాకుండా ఇన్వెస్టింగ్ సంస్థలు చాలాకాలం నుంచే ఈ రంగంలో వాటా కొనుగోలు చేస్తున్నాయి. ఇన్ఫోసిస్‌లో మూర్తి కుటుంబానికి ఉన్న వాటాకంటే కూడా రెట్టింపు వాటాను హోల్డ్ చేస్తున్న సంస్థలున్నాయి. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి కుటుంబానికి కంపెనీలో గణనీయమైన వాటా ఉంది. తాజా నివేదికల ప్రకారం తన కుటుంబం మొత్తం హోల్డింగ్స్ సుమారు 4.02శాతం ఉన్నాయి. నారాయణమూర్తికి 0.36శాతం, ఆయన భార్య సుధామూర్తికి 0.93 శాతం, వారి పిల్లలు అక్షతమూర్తికి 1.05 శాతం, రోహన్ మూర్తికి 1.46శాతం వాటా ఉంది. నారాయణ మూర్తి మనవడు నాలుగేళ్ల ఏకగ్రహ మూర్తికి కూడా తన తాత ఇటీవల షేర్లను బహుమతిగా ఇవ్వడంతో 0.04శాతం వాటా ఉంది. వ్యూహాత్మక పెట్టుబడుల్లో భాగంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఇన్ఫోసిస్‌లో భారీగా పెట్టుబడి పెట్టింది. ఇన్ఫోసిస్‌లో ఏకంగా 9.531శాతం వాటాను ఎల్ఐసి హోల్డ్ చేస్తోంది. దీని విలువసుమారు రూ.8,694 కోట్లు. ఈ పెట్టుబడి ద్వారా ఎల్ఐసి భవిష్యత్తులో ఇన్ఫోసిస్ సామర్థ్యం పట్ల నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎల్ఐసి ఇన్వెస్ట్‌మెంట్ వల్ల ప్రపంచ ఐటి రంగంలో కంపెనీ పాత్ర ఎలా ఉండబోతుందో తెలుస్తోంది. ఇన్ఫోసిస్‌తో ఎల్ఐసి భాగస్వామ్యం కేవలం ఆర్థిక పెట్టుబడులకు పరిమితం కాలేదు. సంస్థ అందించే సేవల్లోనూ ఇరు కంపెనీల సహకారం ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ సర్వీసుల్లో ఇన్ఫోసిస్ నైపుణ్యం ద్వారా ఎల్ఐసి నిర్వహణ సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో డైవ్ అనే డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఇనిషియేటివ్‌పై ఈ రెండు కంపెనీలు కలిసి పని చేశాయి.




# అమెరికా చమురు ఎగుమతులు పెంపు

**వాషింగ్టన్, జనవరి 22:** అమెరికా అధ్యకుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత యుఎస్ కీలక ప్రకటనలుచేస్తోంది. యునైటెడ్ స్టేట్స్ తన ఇంధన ఎగుమతులను పెంచబోతున్నట్లు తెలిపింది. దాంతో ప్రపంచ చమురు, గ్యాస్ మార్కెట్ గణనీయంగా ప్రభావితం చెందుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అమెరికా తీసుకున్న ఈ చర్య ధరలను తగ్గిస్తుందని, సరఫరాను పెంచుతుందని, ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందని అంచనా వేస్తున్నాయి. అమెరికా చమురు, గ్యాస్ ఉత్పత్తిని పెంచేందుకు సిద్ధమవుతోంది. చమురు డ్రిల్లింగ్‌ను ప్రోత్సహించడం, గతంలో ఉన్న అంక్షలను ఎత్తివేయడం, ఇంధన ఎగుమతులను పెంచడం వంటి ప్రణాళికలను డొనాల్డ్ ట్రంప్ వివరించారు. ఈ వ్యూహం ప్రపంచ చమురు మార్కెట్లో అమెరికాను టాప్ నిలిపేందుకు దేహదం చేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. యూఎస్ ఇంధన ఎగుమతుల పెరుగుదల మార్కెట్లో ఒపెక్ ప్లస్ నియంత్రణను కట్టడి చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లోకి మరిన్ని చమురు, గ్యాస్ సరఫరాదారులు ప్రవేశించడంతో ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. ముడిచమురు ధరలు తగ్గడం వల్ల దిగుమతి



ఖర్చులు తగ్గుతాయని, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించవచ్చని భారత్ వంటి దేశాలకు ఇది ప్రయోజనం చేకూరుస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. దీర్ఘకాలంలో యూఎస్ చమురు ఉత్పత్తి ఒపెక్ ప్లస్, ఇతర ఉత్పత్తిదారుల వ్యూహాల పునఃసమీక్షకు దారితీస్తుంది. పెరిగే యుఎస్ చమురు ఎగుమతులు ఇతర ప్రాంతాలకు సరఫరాదారులను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. ఇది ధరల స్థిరత్వానికి మరింత సహాయం చేస్తుంది.

# హైదరాబాద్‌లో హెచ్‌సిఎల్ టెక్ విస్తరణ

**హైదరాబాద్, జనవరి 22:** దావోస్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం అనేక పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో అనేక భారతీయ కంపెనీలతో పాటు ఇతర దేశాలకు చెందిన కంపెనీల నుంచి కూడా పెట్టుబడులను రాబట్టే పనిలో సీఎంఓ టీమ్ గట్టిగా కృషి చేస్తోంది. దీంతో వరుసగా ఎంవోయూలు కుదుర్చుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. దేశంలోని టాప్5 ఐటీ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ప్రముఖ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సిఎల్ ఈ క్రమంలో తన వ్యాపారాన్ని హైదరాబాదులో మరింతగా విస్తరించాలని చూస్తోంది. ఇందులో భాగంగానే కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించడం ద్వారా హైదరాబాద్‌లో తన గ్లోబల్ డెలివరీని పెంచాలని నిర్ణయించింది. దావోస్ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన హెచ్‌సిఎల్ సీఈవో, ఎండీ విజయకుమార్ ఈ మేరకు కొత్త పెట్టుబడి నిర్ణయాన్ని ప్రకటించారు. హైదరాబాదులో కొత్తగా ఏర్పాటు చేయనున్న సెంటర్, హైటెక్, లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి పరిశ్రమల్లోని గ్లోబల్ క్లయింట్‌లకు అత్యాధునిక క్లౌడ్, ఏఐ అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ పరిష్కారాలను అందిస్తుందని కంపెనీ వెల్లడించింది. టెక్ కంపెనీకి హైటెక్ సిటీలో ఉన్న క్యాంపస్ కొత్తగా 5,000 మంది ఐటీ ఉద్యోగులకు అవకాశాన్ని కల్పిస్తుందని తెలుస్తోంది. ఇది ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి గోల్డ్ సర్టిఫికేషన్‌తో రావటం స్థిరమైన వ్యాపార పద్ధతులపై కంపెనీకి ఉన్న నిబద్ధతను నొక్కి చెబుతోందని తెలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాదునగరం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు అత్యధిక టాలెంట్ కలిగిన టాలెంట్ అందుబాటులో ఉందని సీఈవో విజయకుమార్ పేర్కొన్నారు. ఇది కంపెనీకి వ్యూహాత్మకంగా కీలకమైన స్థానంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్త కేంద్రం తమ ప్రపంచ క్లయింట్ స్థావరానికి అత్యాధునిక సామర్థ్యాలను తీసుకువస్తుందని, స్థానిక సాంకేతిక పర్యావరణ వ్యవస్థకు దోహదపడుతుందని పేర్కొన్నారు. వచ్చే నెలలో ఈ కేంద్రాన్ని ముఖ్యమంత్రి, ఐటీ మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించబడుతుందన్నారు. టెక్ దిగ్గజం హెచ్సీఎల్ టెక్ తీసుకున్న పెట్టుబడి నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో ఐటీ రంగంలో హైదరాబాదును మరింతగా ముందుకు తీసుకెళ్లటానికి ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉద్యోగాలను ప్రోత్సహించడానికి హైదరాబాద్‌లోని టెక్, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసి టైర్ 2, 3 నగరాలకు విస్తరించటంపై తాము దృష్టిసారించినట్లు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఐటి, ప్రైవేట్ బ్యాంకు షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో నాటి షాక్ నుంచి తేరుకున్నాయి. ఉదయం 76,114.42 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా స్వల్ప లాభాలకే పరిమితమైన సూచి, ఓ దశలో స్వల్పంగా నష్టపోయింది. చివరి గంటన్నరలో కొనుగోళ్ల ఉత్సాహంతో సెన్సెక్స్ 566.63 పాయింట్ల లాభంతో 76,404.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 130.70 పాయింట్లు లాభపడి 23,155.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.25 పైసలు లాభపడి రూ.86.33 వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 79.64 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2771 డాలర్ల స్థాయికి చేరింది.



# రూపాయి పడినా ఇంకా విలువైనదే.. రాజన్

**న్యూఢిల్లీ, జనవరి 22:** అమెరికా డాలర్స్‌తో రూపాయి మారకం విలువ ఇటీవల భారీగా క్షీణిస్తోంది. అయినా అంతర్జాతీయ మార్కెట్లో ఇతర పోటీ కరెన్సీలతో రూపాయి ఇంకా అధిక విలువ ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ (రాజన్) పేర్కొన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఇఎఫ్)లో రూపాయి భవిష్యత్తు గమనంపై తన అభిప్రాయాలు పంచుకున్నారు. అమెరికా డాలరుతో ప్రస్తుత రూపాయి మారకం క్షీణించడాన్ని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని రాజన్ అన్నారు. అనేక ఇతర కరెన్సీలు కూడా ఇదే ధోరణిని కలిగి ఉన్నాయి. ఇతర కరెన్సీలతో ప్రస్తుత రూపాయి ఎఫెక్టివ్ ఎక్స్ఛేంజ్ రేట్ (ఆర్ఈఈఆర్) ఇప్పటికీ అధిక విలువను సూచిస్తోంది. ఈ ఓవర్ వాల్యుయేషన్ రూపాయి మరింత పతనం అయ్యేందుకు అవకాశం ఉందని సూచిస్తున్నట్లు అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇతర కరెన్సీలతో ప్రస్తుత రూపాయి అధిక విలువ కలిగి ఉండటం వల్ల భవిష్యత్తులో భారతీయ ఎగుమతులకు ప్రయోజనం చేకూరుతుంది. రూపాయి విలువను కాపాడేందుకు కరెన్సీ మార్కెట్లో ఆర్బీఐ జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని రాజన్ అన్నారు. ప్రాథమిక ఆర్థిక సర్దుబాట్లకు ప్రతిస్పందనగా, కరెన్సీ విలువను పెంచేలా కేంద్ర బ్యాంకులు నిర్వహించడం మానుకోవాలని, స్వల్పకాలిక అస్థిరతను అరికట్టడానికి మాత్రమే చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రూపాయిక్షీణత, అమెరికా డాలర్ బలపడటం, ఇతర ప్రపంచ ఆర్థిక అంశాలు సహజ మార్కెట్ ప్రతిస్పందనగా భావించాలని రాజన్ అన్నారు. ప్రపంచ కరెన్సీలను అమెరికా ఆయుధంగా మార్చుకునే అవకాశం ఉందని రాజన్ హెచ్చరిక.



ఇతర దేశాలపై ఆర్థిక సుంకాలు విధించడానికి అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని ఒక సాధనంగా ఉపయోగించుకోవద్దని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కరెన్సీలపై పెరుగుతున్న ఈఆర్థిక యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకర్లకు ఆందోళన కలిగిస్తోంది.

# డెంటా వాటర్ సక్సస్‌ఫుల్ ఐపిఒ

**ముంబై, జనవరి 22:** వాటర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ కంపెనీ డెంటా వాటర్ పబ్లిక్‌ఇష్యూ బిడ్డింగ్ మొదలైన క్షణాల్లో పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. బుధవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ మొదలైంది. ఎన్ఎస్ఇ డేటా ప్రకారం, ఇష్యూలో భాగంగా 52.50 లక్షల షేర్లను ఆఫర్ చేయగా, 91.64,450 షేర్లకు బిడ్లు నమోదయ్యాయి. ఈ కంపెనీ ఐపిఒ ద్వారా రూ.220.50 కోట్ల నిధుల్ని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా 75,00,000 తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయనుంది. రూ.279-294ను ధరల శ్రేణిగా నిర్ణయించింది. బుధవారం ఉదయం ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగానే ఎన్ఐఐ కోటా నుంచి మంచి డిమాండ్ అందుకుంది. 10.46 గంటల సమయానికి ఎన్ఐఐ కోటా 2.6 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, రిటైల్ పోర్షన్ 2.38 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. తన పబ్లిక్ ఇష్యూకు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.66 కోట్లు సమీకరించింది. జనవరి 24 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉండనుంది. దీంతో మరిన్ని బిడ్లు దాఖలయ్యే అవకాశం ఉంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక్క లాట్ కోసం రూ.14,700 వెచ్చించాలి. జనవరి 29న కంపెనీ షేర్లు లిస్టింగ్ కానున్నాయి. పబ్లిక్ ఇష్యూ ద్వారా వచ్చిన నిధుల్ని రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించనుంది. 2016లో స్థాపించిన డెంటా వాటర్ ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ లిమిటెడ్ ఇంజినీరింగ్, ప్రొడ్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ సేవల రంగంలో వ్యాపారాలు చేస్తోంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.